హాయిల్ గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 56 పేజీలు: 16 వెల: 6.50

పాక్‌లో ఆత్మాహుతి దాడి: ఐదుగురు చైనీయుల మృతి 5లో

ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండోసారి ఆదేశం

# ఇంటింటి ప్రచారానికి అనుమతి తప్పనిసరి



## ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టీకరణ

అన్ని పార్టీలు నిబంధనలు పాటించాలి

స్టార్ క్యాంపెయినర్లు కూడా అనుమతి తీసుకోవాలి

సభలు, సమావేశాలకు 48 గంటలు ముందుగా దరఖాస్తు చేయాలి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో ఇంటింటి ప్రచారానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారుల అనుమతి తప్పనిసరని రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. సభలు, సమావేశాలతో పాటు ఇంటింటికి కరపత్రాలు పంపిణీచేయాలన్నా సువిధ యాప్ ద్వారా/నేరుగా రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలని వెల్లడించారు. ఇది కచ్చితంగా తప్పనిసరి పాటించాల్సిన నిబంధనన్నారు. ఈ విషయాన్ని సీఈవో ముఖేష్‌కుమార్ మెయిల్ సమాచారంలోను ఆయా పార్టీలకు రాసినలేఖల్లోను స్పష్టీకరించారు. ప్రతి రాజకీయ పార్టీ నిబంధనవళిని గుర్తించి అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించే స్టార్ క్యాంపెయినర్లు, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వీడియో కవరేజ్ వాహనాల అనుమతులను ప్రధాన ఎన్నికల అధికారి వద్ద తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి అనుమతులు కుడా సీఈవో వద్దనే పొందాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకటి అంతకంటే ఎక్కువ జిల్లాల్లో ఊరేగింపులు, యాత్రలు, ర్యాలీలు నిర్వహించినట్లయితే ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరి అన్నారు. ప్రతి రిటర్నింగ్ అధికారి వద్ద ప్రచార అనుమతులు దరఖాస్తులు, పర్యవేక్షణ అనుమతులు లభిస్తాయన్నారు. సభలు, సమావేశాలకు 48గంటల ముందు అంటే రెండురోజుల ముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 48గంటలు ముందు ఎటువంటి ప్రచారాలకు అనుమతులు ఉండవు, పోలింగ్ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించడానికి ఒక్కో అభ్యర్థి ఒక వాహనంతో పాటు ఆయన తరపున ఎన్నికల ఏజెంట్‌కు మరో వాహనానికి అనుమతినిస్తామన్నారు. లోక్‌సభ అభ్యర్థులకైతే వీరితోపాటు ఆయన పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆ పార్టీ కార్యకర్తలు/ఏజెంట్ వాహనానికి అనుమతి ఉంటుంది. ఇందులో డ్రైవర్‌తో పాటు ఐదుగురు వ్యక్తుల కంటే ఎక్కువమంది వెళ్ళడానికి వీలులేదు, ఏస్థాంఅధికారుల వద్ద ఎటవంటిఅనుమతులకు దరఖాస్తులుచేసుకోవచ్చనేది ఎన్ని >>2

# 21 జిల్లాల్లో విస్తృతంగా 'బస్సు యాత్ర'



నేడు ఇడుపులపాయలో ఆరంభం

21 రోజుల తర్వాత ఇచ్ఛాపురంలో ముగింపు

'మేము సిద్ధం' యాత్రకు కదలివస్తున్న జనం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ప్రజల్లో ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వసనీయత ఉందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. గత ఎన్నికలల్లో దాదాపు చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసామన్నారు. ప్రజల మధ్యకు వెళ్ళి వారి అవసరతలు, అభిప్రాయాలను తీసుకున్న తరువాతనే నూతన మేనిఫోస్టో పూర్తిస్థాయిలో రూపకల్పన చేస్తామన్నారు. ఎన్నికలు రాగానే విపక్షాలు జనం మధ్యకు వచ్చి అయిదేళ్ళ మన ప్రజాప్రభుత్వ విధానాలపై విషం చిమ్ముతున్నాయన్నారు. వారు చేసే బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏ హామీలను ప్రజలకు ఇచ్చిందో కుడా గుర్తించలేని స్థితిలో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో తప్ప ఆపార్టీ మేనిఫెస్టో మళ్ళీ కన్పించదన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు. అధికార వైకాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి సిద్ధమగుతుంది. ఇప్పటికే పలు పర్యాయాలు ఇంటింటికి ప్రచారం నిర్వహించిన అధికారపార్టీప్రాంతీయంగా "సిద్ధం'భారీబహిరంగ సభలను >>2



మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాకు వినతిపత్రం అందజేస్తున్న వర్ల రామయ్య

# గీత దాటుతున్న ప్రభుత్వ అధికారులు

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వర్ల రామయ్య ఫిర్యాదు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అధ్యక్షతన అన్ని రాజకీయపార్టీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి టిడిపి తరపున పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, విశ్రాంత ఐఎఎస్ అధికారి కృష్ణయ్య, రాష్ట్ర టిడిపి ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘానికి ఎన్నో ఫిర్యాదులు చేశామని కానీ నేటికీ వాటిపై చర్యలు లేవని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన, బేఖాతరు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ప్రభుత్వ అధికారిగా ఉన్న సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి బహిరంగంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. >>2

## మా జెండాలు మూడయినా

# అజెండా ఒక్కటే

అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో డ్రగ్స్, గంజాయి వ్యవస్థల్ని ప్రక్షాళన చేస్తా

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, రెండు నెలల్లోనే డిఎస్సీ నిర్వహణ

మేం బిజెపితో కలిస్తే తప్పేంటి?: కుప్పం 'తెలుగుయువత' సమావేశంలో చంద్రబాబు



మంగళవారం కుప్పంలో తెలుగుయువత కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త:** తాము భారతీయ జనతా పార్టీతో జతకలిశామని తమను కొందరు ప్రశ్నిస్తున్నారని అయిదేళ్ల వైఎస్సార్సీ చేసింది ఏంటని ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు ప్రశ్నించారు. మంగళవారం కుప్పం టిడిపి కార్యాలయ ఆవరణలో జరిగిన తెలుగుయువత కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్సీ భాజపాకు పార్లమెంటులో మద్దతు పలకలేదా? అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలరాదని ముందుకు వచ్చారని అలాగే బిజెపి సైతం ముందుకు రావడంతో మూడుపార్టీల కలయిక జరిగిందన్నారు. తమ జెండాలు మూడుఅయినా అజెండా మాత్రం ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలన్నారు. కేంద్రం సహకారం లేకుంటే అభివృద్ధి జరగదని చంద్రబాబు పేర్కొన్నారు. గాడి తప్పిన పాలన గాట్లో పెట్టేందుకు తాను ఏ త్యాగానికి అయినా సిద్ధమన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యంకాదన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు రాలేదన్నారు. అమరా >>2



అనకాపల్లి వైఎస్సార్సీ అభ్యర్థిగా

# ముత్యాలనాయుడు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి పార్లమెంటు స్థానానికి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. ఇక్కడ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పోటీచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంల 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాలు వైఎస్సార్సీపీ ప్రకటించింది. అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిని ప్రకటించలేదు. లోక్‌సభ నియోజకవర్గంలోని సామాజిక వర్గాల సమీకరణ ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని బూడి ముత్యాల నాయుడిని ఇక్కడ నుంచి వైఎస్సార్సీపీ పోటీకి నిలబెట్టింది. సీఎం జగన్ అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గంలోని కీలక నేతలు, పార్టీ శ్రేణులతో సంప్రదింపుల తరువాత బూడిని ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసారంటున్నారు. నియోజకవర్గంలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకుని కొప్పుల వెలమ వర్గానికి చెందిన >>2

# తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత

## లిక్కర్ స్కాంలో రెండు వారాల రిమాండ్ విధించిన ఢిల్లీ కోర్టు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల జుడిషియల్ రిమాండు విధించింది. ఈ నెల 15వ తేదీన కవితను



హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి మొదటి దఫాగా వారం రోజులు, రెండవ దఫాగా మూడు రోజుల పాటు ఈడీ కస్టడీలో కవిత వుండడం తెలిసిందే. ఈడీ కస్టడీ మంగళవారం ముగియడంతో ఈడీ అధికారులు నేరుగా రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి ఈడీ అధికారులు కోర్టుకు నివేదిక రూపంలో వివరించారు. ఈ కేసు లో కవిత కుట్రదారు అని, లబ్దిదారు కూడా అని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో కలిసి ఈ స్కాంను నడిపారని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో కవితకు 15 రోజుల పాటు రిమాండు విధించాలని, ఆమెకు ఎట్టిపరిస్థితుల్లోనూ బెయిల్ >>2



# 3 పార్టీల పొత్తు చరిత్రాత్మకం

ఇక జగన్ పార్టీ ఓటమి ఖాయం, అన్నిరంగాల్లో పెరిగిపోయిన అవినీతి

బిజెపి పదాధికారుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బిజెపి, టీడీపీ, జెఎస్పీల పొత్తు చారిత్రాత్మక అవసరమని మాజీ కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఈ మూడు పార్టీల పొత్తు దెబ్బకు సీఎం జగన్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూస్తుందన్నారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్యకర్తల(పదాదికారుల) సమావేశం జరిగింది. పార్టీ జాతీయ నేతలు సిద్దార్‌నాథ్‌సింగ్, అరుణ్‌సింగ్‌లు హాజరైన ఈ కార్యక్రమంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వివిధ రంగాలు, వర్గాలకు చెందిన వారిని పురందేశ్వరి కషాయి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పార్టీల కలయిన త్రివేణి సంగమంగా అభివర్ణించారు. ఏపీలో అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నదే బీజేపీ అధిష్టానం నిర్ణయం అన్నారు. ఈ పొత్తుల వలన ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. పొత్తులవల్ల పార్టీలో చాలామంది ఆశావహుకులకు నిరాశ ఎదురైంది. రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల రీత్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పార్టీని నమ్ముకున్నవారికి ఎటువంటి ఇబ్బంది ఎదురు కాదని, వారికి తగిన న్యాయం లభిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవస్థలను తమ చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు. భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారు. అప్పులు భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. సచివాలయాలె తాకట్టు పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా రాసారా? అని ఓ వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతే అని ఆరోపించారు. మహిళల పుస్తెలు తెగినా నాసిరకం మద్యం తాగిస్తామనే రీతిలో జగన్ వ్యవహరిస్తున్నారన్నారు. నా, నా అంటూ సీఎం జగన్ చెప్పే వర్గాలకు ఏం న్యాయం చేసారన్నారు. వారికి చెందిన అభివృద్ధి నిధులను దారి మళ్ళించారన్నారు. ఇదేనా జగన్ వారికి చేసిన న్యాయం అన్నారు. ఏపీ అభివృద్ధికి బిజెపి అంకితమై పనిచేస్తోందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన చూస్తున్నాం, సీఎం జగన్‌ను అధికారంలోంచి దించాలన్నదే రాష్ట్రంలో పొత్తు పార్టీల లక్ష్యమన్నారు. ప్రతి కార్యకర్త బిజెపి అభ్యర్థులనే కాదు, జనసేన, టీడీపీ అభ్యర్థులు గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఏపీలో అధికారంలోకి కూటమి వస్తే రామరాజ్యం వస్తుందన్నారు. జాతీయ నేతలు సిద్దార్‌నాథ్‌సింగ్, అరుణ్‌సింగ్‌లు మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ కూటమి ఈసారి ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధిస్తుందన్నారు. భారతీయ జనతాపార్టీ బలం ఏపీలోను బలీయంగా ఉందన్నారు. పోటీ చేస్తున్న అన్ని స్థానాల్లోను విజయం సాధించే విధంగా నాయకులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణంగా మూడు >>2

# బిజెపిలో చేరనున్న అసోం పిసిసి చీఫ్ 5లో



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణలోని సూర్యాపేట జిల్లా పోలీస్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారుల సమీక్ష

# అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టంగా నిఘా


ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల మధ్య సమన్వయంతో ఏర్పాట్లు

మద్యం, నగదు, విలువైన వస్తువుల అక్రమ రవాణాలకు చెక్

**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణాలోని సూర్యాపేట జిల్లాల పోలీస్, రెవిన్యూ శాఖల ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోగల రాంకో సిమెంట్స్ లెర్నింగ్ కేంద్రంలో మంగళవారం ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. సార్వత్రిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు గల అవకాశాలపై క్షుణ్ణంగా సమీక్షించిన ఉన్నతాధికారులు ఈమేరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగేందుకు రెండు జిల్లాల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నిర్ణయించారు. వివరాల్లోకి వెళితే ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు ఎస్ డిల్లీరావు, ఎస్ వెంకట్రావు, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటా, సూర్యాపేట ఎస్‌పి బికె రాహూల్‌హెగ్డే, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి సంపత్‌కుమార్‌తోపాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌ఓలు, రెవిన్యూ-పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటి, వాణిజ్యపన్నుల శాఖ, జిఎస్‌టి, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రా-తెలంగాణా రాష్ట్రాల సరిహద్దు వెంబడి నగదు, మద్యం, విలువైన వస్తువులు తదితర అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారం తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించారు. సభలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించే క్రమంలో ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు జిల్లాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు (ఎస్ఎస్‌టి), స్టాటిక్ సర్వేలైన్స్ >>2

27-3pg2exHMNWJQE.qxd:27-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1





మంగళవారం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల్లో నీరు లేదని చూపుతున్న చంద్రబాబునాయుడు

# వైఎస్సార్సీ డ్రామా కంపెనీ మూసివేసే స్థితి: చంద్రబాబు

## రాష్ట్రం బ్రాండ్‌ను దెబ్బతీశారు.. బ్రెజిల్ అధ్యక్షుడికి ట్వీట్ చేసిన విజయసాయిరెడ్డి జవాబు ఇవ్వాలి

## వలంటీర్ల ఫోన్లను సరెండర్ చేసుకోవాలి.. కుప్పంలో సెట్టింగ్‌లు వేసి జగన్ అడ్డంగా దొరికారు

**కుప్పం/రామకుప్పం, మార్చి 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ఐదేళ్ల డ్రామా ముగిసిందని, డ్రామా కంపెనీ మూసేసే స్థితి వచ్చేసిందని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పం మండలం రాజుపేట వద్ద గత నెల 26న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన హంద్రీ-నీవా కాలువలను చంద్రబాబు పరిశీలించారు. స్వయంగా నీళ్లులేని కాలువల్లో కొంతదూరం నడిచారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ ఇచ్చిన జిఓలు, నొక్కిన బటన్లు అన్నీ డమ్మీలేనని విమర్శించారు.కుప్పంలో సిఎంజగన్ సెట్టింగ్‌లు వేసి అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్ ప్రారంభించిన నీళ్ల మరుసటిరోజుకే లేకుండాపోయాయన్నారు. అక్కడ బిగించిన గేట్లు కూడా అద్దెకు తెచ్చినవేనన్నారు. ట్యా ంకర్లలో నీళ్లు తెచ్చి కాలువల్లో నింపారన్నారు. ప్రాజెక్టుల విషయంలో సిఎం జగన్ లాంటి యాక్టర్ వస్తాడని డైరెక్టర్లు కూడా ఊహించి ఉండరని విమర్శించారు. కుప్పం భూమిపై నడిస్తే అరిగిపోతారని రెండుచోట్ల హెలిప్యాడ్లు ఏర్పాటుచేయించుకుని హెలికాప్టర్‌లో వచ్చి వెళ్లి తననే కుప్పంలో ఓడిస్తానని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. ప్రజలు ఛీత్కరించుకుంటారనే ఇంగితజ్ఞానం లేదా అని ప్రశ్నించారు.సిఎం జగన్ హెలికాప్టర్‌లో తిరిగితే రోడ్లపై చెట్లు కొట్టేస్తారని కొన్ని రోజులు పోతే భవనాలు కూడా కొట్టేస్తారని వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఓట్లేసిన పాపానికి ఇలా చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో భూరికార్డులు మార్చేస్తున్నారని లేకుంటే 22ఎలో పెడుతున్నారని పేర్కొన్నారు. డికెటి, ప్రభుత్వ,ఆలయభూములు కొట్టేస్తున్నారన్నారు. బ్రిటీష్ హయాం నుంచే ఎపిలో పకడ్బందీగా భూముల జమాబందీ లెక్కలు ఉన్నాయన్నారు. ప్రజల భూముల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు అని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసిన సిఎం జగన్‌ను ప్రజాకోర్టులో శిక్షించాలన్నారు.రాష్ట్రంలో ఉన్న వలంటీర్ల ఫోన్లను ఎన్నికల కమీషన్ సరెండర్ చేసుకోవాలని పేర్కొన్నారు. బ్రెజిల్ దేశాధ్యక్షుడికి ఎ2 విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్‌చేశారో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సంధ్య ఆక్వాకు 25వేల కోట్ల డ్రగ్స్ వస్తే అధికారులు ఎందుకు అడ్డుపడ్డారని ప్రశ్నించారు. తప్పులు చేసిన వైఎస్సార్సీనేతలు తమపై ఎదురుదాడి చేయడం దారుణమన్నారు. కుప్పానికి తానేం చేశానో చిన్నపిల్లాడు కూడా చెబుతాడన్నారు. వైఎస్సార్సీ పాలనలో కుప్పం అభివృద్ధి ఆపేశారన్నారు. జగన్‌కు ఓట్లేస్తే తల్లికి ద్రోహంచేసినట్లేనని పేర్కొన్నారు. అధికారంలో వచ్చాక కుప్పం రెస్కోను కొనసాగిస్తామన్నారు.సమావేశంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, మాజీఎమ్మెల్సీ గౌనివారిశ్రీనివాసులు,ఆనందరెడ్డి, మునస్వామి,చిన్నికృష్ణ, చలపతి పాల్గొన్నారు.

# అనుమతి తప్పనిసరి

>> కల అధికారి స్పష్టంగా వివరించారు..జిల్లా స్థాయి ప్రచారాల్లో పాల్గొనే నాయకుల వాహనాలకు, హెలికాప్టర్, హెలీప్యాడ్ లకు తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారుల అనుమతి అవసరమన్నారు.జిల్లా స్థాయి ప్రచారాలను కవర్ చేసే వీడియో వాహనాలకు, సభలు, సమావేశాలు జరిగే ప్రాంగణాల్లో ఏర్పాటు చేసే భారీ బెలూన్స్ కు.జిల్లా వ్యాప్తంగా పర్యటించే వాహనాలకు జిల్లా ఎలక్షన్ ఆఫీస్ అనుమతిని తప్పని సరిగా తీసుకోవాలి. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుంచి కొన్ని అనుమతులు పొందవచ్చు. సమావేశాలు, ఊరేగింపులు,ర్యాలీలు,వీధి సమావేశాలలో పాటు అక్కడ వాడే లౌడ్ స్పీకర్లకు,తాత్కాలిక పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాలకు, ప్రచార వాహనాలకు,ఇంటింటి ప్రచారానికి సమావేశ ప్రాంతాల్లోని బారికేడ్ల ఏర్పాటుకు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా పోటీ చేసే అభ్యర్థి పర్యటించే ఒక వాహనానికి అనుమతి కోసం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుమతి ఉంటే సరిపోతుంది.

లోక్‌సభ/ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఏజెంట్ పర్యటించడ దానికి ఒక వాహనానికి, లౌడ్ స్పీకర్లు,స్పీకర్లతో కూడిన వాహనాలకు, కరపత్రాల పంపకం, జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్ ప్రదర్శనకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పార్టీకి ఒకే వాహనం పరిమితులు ఉన్నారు.

# మా జెండాలు మూడయినా అజెండా ఒక్కటే

>> పతిని సర్వనాశనం చేశారని, పోలవరాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యలు, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు.రాష్ట్రంలో ప్రజలు బయట తిరిగే స్థితిలో లేరన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ దోపిడీ పాలనకు శ్రీకారం చుట్టాడన్నారు. గ్రానైట్, ఇసుక, బెరైటీస్, అల్యూమినియం ఖనిజాలుదోచారన్నారు. మద్యంతో వచ్చిన ఆదాయం చాలక గంజాయి, డ్రగ్స్‌తో డబ్బుసంపాదించాలని చూస్తున్నారని విమర్శించారు. అధికారంలో వచ్చిన వందరోజుల్లోనే డ్రగ్స్,గంజాయి వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**యువత జీవితాన్ని జగన్ చీకటిమయం చేశారు :** రాష్ట్రంలో ఉన్న యువత జీవితాలను సీఎం జగన్ చీకటి మయం చేశారని చంద్రబాబు విమర్శించారు. మోసాల్లో దిట్ట జలగన్న జగన్ అని పేర్కొన్నారు. ఏటా జనవరిలో జాబ్ కేలండర్ ఏమైందని, డిఎస్సీ ఏమైందని ప్రశ్నించారు. యువతకు ఇచ్చిన వాలంటీర్లు, ఫిష్ మార్కెట్ల ఉద్యోగాలా అనిప్రశ్నించారు. గ్రూప్ 1 పోస్టులు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చా యన్నారు. రాష్ట్రంలో పుట్టిన వ్యక్తి పెట్టుబడులు పెట్టాలని చూస్తే వాటాలు అడిగి అమరరాజాను తరిమేశారన్నారు. ఐదేళ్ల పాలనలో రూపాయి పెట్టుబడి లేదు, ఉద్యోగాలు లేవని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో 12 లక్షల కోట్లు అప్పులు చేసిన అప్పుల అప్పారావు జగన్ అని వ్యాఖ్యానించారు.

**అధికారంలోకి రాగానే రెండు నెలల్లో డీఎస్సీ:** అధికారంలో వచ్చిన రెండు నెలల్లోనే డీఎస్సీ నిర్వహిస్తామని చంద్రబాబు ప్రకటించారు.అలాగే ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఐదైన లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ప్రతినెలా మూడువేల వంతున నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు.యువతకు మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు ఏర్పాటుచేస్తామన్నారు.వర్క్ ఫ్రంహోం విధానం తెస్తామన్నారు.సమావేశంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, జిల్లా తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుయువత కోఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రతాప్, మహిళా నాయకురాలు భారతి, తెలుగుయువత, ఐటిడిపి నేతలు మణి, వెంకీ, పార్థసారథి, శరవణ, బాలు, మునెప్ప,బాలాజీ, నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గీత దాటుతున్న ప్రభుత్వ అధికారులు

>> విద్యార్థులకు చదువు చెప్పటం మానేసి వారితో ఎన్నికల సర్వే చేయిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ విసి ప్రసాద్‌రెడ్డిపై ఈసికి ఫిర్యాదు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న లోకేష్ కారును 3రోజుల్లో 4 సార్లు ఎన్నికల కోడ్ సాకుతో తనిఖీలుచేపట్టారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో లోకేష్ గెలవబోతున్నారని, తెలిసేసరికి కావాలని లోకేష్‌ను టార్గెట్ చేశారని దుయ్యబట్టారు. లోకేష్ కారులో రూ.8 కోట్లు దొరికినట్టు సజ్జల భార్గవరెడ్డి ఫేక్ ప్రచారాలుచేయిస్తున్నారని వర్ల రామయ్య దుయ్యబట్టారు. దీనిపై పోలీసులకు, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసి 3 రోజులు అవుతోందని తెలిపారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎన్నికల కమిషనర్‌కు మరోసారి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ముకేష్‌కుమార్ మీనా సానుకూలంగా స్పందించారని అచ్చెన్నాయుడు తెలిపారు. తప్పకుండా వివరణ తీసుకుంటామని హామీనిచ్చారని అన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 641663
2nd Prize Rs.7000/- 70821
3rd Prize Rs.3500/-
14054 21731 23457 29692 35075
41622 57932 68201 78117 84274
4th Prize Rs.200/-
0114 0225 1411 1818 4184 4311 5122
6463 7397 8616
5th Prize Rs.100/-
0060 1995 3270 4758 7074 8043 8086
8635 8820 9618
6th Prize Rs.50/-
0011 1373 3380 4509 6220 7711 9312
0121 1570 3422 4730 6239 7961 9500
0389 1749 3493 4851 6421 8093 9506
0585 1785 3578 5226 6444 8097 9545
0640 1880 3716 5304 6476 8235 9611
0703 1898 3769 5488 6484 8323 9662
0798 2105 3975 5549 6503 8363 9684
0830 2111 4066 5553 6693 8434 9698
0915 2172 4221 5597 6800 8499 9810
1105 2381 4265 5696 6968 8711 9966
1142 2598 4343 5739 6976 8713
1159 2723 4375 5740 7204 8817
1263 2879 4400 5748 7222 8827
1340 3118 4404 5962 7476 9027
1357 3363 4497 6131 7531 9034

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 396967
2nd Prize Rs.7000/- 61139
3rd Prize Rs.3500/-
08809 28723 39239 52635 59887
60971 62579 69437 81140 93791
4th Prize Rs.200/-
2536 3635 4391 6425 7843 7917 8055
8692 9371 9818
5th Prize Rs.100/-
0165 1019 1277 3268 3563 5923 6049
6624 8053 9173
6th Prize Rs.50/-
0225 1749 3028 4753 6065 7015 8805
0545 1825 3659 4757 6340 7052 9022
0643 2041 3667 4790 6468 7113 9055
0673 2354 3676 5277 6553 7270 9091
0735 2420 3865 5347 6611 7482 9121
0912 2500 3979 5386 6717 7538 9321
0983 2560 3999 5460 6730 7671 9658
0991 2634 4081 5462 6735 7818 9823
1024 2659 4135 5650 6780 8010 9863
1047 2740 4215 5690 6844 8013 9965
1063 2742 4301 5703 6907 8111
1073 2814 4324 5722 6919 8220
1095 2816 4558 5762 6956 8288
1377 2840 4595 5769 6985 8423
1594 2931 4655 5896 6987 8677

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 842450
2nd Prize Rs.7000/- 77877
3rd Prize Rs.3500/-
14646 22431 34485 40382 43984
55729 80033 84339 94339 99443
4th Prize Rs.200/-
1073 1667 1744 2101 5464 5634 7823
9538 9667 9793
5th Prize Rs.100/-
0413 2067 2810 4298 4494 4901 6732
8023 9058 9124
6th Prize Rs.50/-
0118 1237 2165 3591 5295 6811 8602
0164 1269 2228 3678 5306 7096 8899
0176 1439 2257 3682 5498 7105 8974
0250 1573 2287 3700 5515 7124 9013
0372 1645 2424 3981 5676 7184 9259
0379 1687 2482 4122 5725 7409 9679
0545 1833 2484 4258 5801 7544 9705
0571 1881 2707 4353 5887 7586 9724
0602 1888 2710 4641 6137 7637 9779
0707 1922 2953 4742 6155 7801 9827
0855 1975 2997 4820 6303 8004
0879 2008 3179 4908 6351 8430
0916 2037 3317 4925 6428 8503
1099 2066 3435 5131 6503 8540
1213 2144 3484 5184 6517 8583

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 754571
2nd Prize Rs.7000/- 35134
3rd Prize Rs.3500/-
01819 13099 23818 47931 51158
54190 64441 65471 70721 90428
4th Prize Rs.200/-
0478 0517 0739 1703 2379 3417 4863
5827 7910 8137
5th Prize Rs.100/-
1122 1682 2273 2783 5212 5354 6063
6465 7127 9278
6th Prize Rs.50/-
0065 1170 3075 4526 5507 7246 9015
0070 1231 3169 4618 5541 7332 9102
0230 1311 3254 4694 5600 7600 9213
0265 1339 3400 4755 5628 7785 9308
0397 1365 3584 4781 5718 7968 9594
0529 1504 3602 4813 5773 8014 9728
0563 1711 3826 4832 6049 8120 9793
0568 2020 4128 4973 6476 8307 9819
0652 2035 4217 5012 6512 8386 9820
0657 2263 4228 5062 6589 8550 9883
0700 2459 4300 5066 6601 8558
0715 2490 4341 5103 6629 8567
0851 2589 4418 5119 6760 8608
0876 2593 4484 5366 6779 8836
0889 2617 4514 5426 6857 8964

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 513876
2nd Prize Rs.7000/- 38360
3rd Prize Rs.3500/-
10636 23867 25803 27702 29077
29859 43411 74972 84664 90029
4th Prize Rs.200/-
0469 2188 2364 3016 3449 3627 4146
5208 5380 7731
5th Prize Rs.100/-
0209 1943 4165 4721 5706 6618 8653
9189 9746 9786
6th Prize Rs.50/-
0020 1545 2922 4458 5906 7780 8848
0042 1718 2950 4549 5996 7863 8891
0351 1859 3054 4723 6039 7963 8956
0364 2145 3202 4911 6079 8076 9079
0531 2321 3221 4955 6085 8084 9090
0623 2339 3478 5106 6102 8168 9185
0708 2480 3704 5288 6332 8204 9246
0813 2656 3814 5669 6334 8271 9666
0965 2685 4255 5693 6634 8358 9832
1051 2732 4292 5754 6752 8396 9861
1116 2759 4301 5791 7153 8486
1212 2784 4321 5801 7155 8572
1233 2835 4379 5824 7203 8654
1265 2862 4431 5846 7304 8658
1416 2913 4446 5856 7675 8660

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 564402
2nd Prize Rs.7000/- 34323
3rd Prize Rs.3500/-
00433 14681 24759 26771 29153
49533 53570 75871 83635 97874
4th Prize Rs.200/-
0183 1926 3293 3523 5259 5332 6749
7052 7352 7722
5th Prize Rs.100/-
0891 1614 2279 2905 3550 6975 7751
8891 8930 9995
6th Prize Rs.50/-
0007 1764 2924 4692 6240 7612 9037
0056 1795 2947 4746 6325 7656 9202
0117 2002 3002 4922 6332 7821 9298
0148 2021 3274 5167 6365 7897 9369
0206 2111 3434 5186 6387 7971 9383
0283 2126 3742 5233 6489 7974 9477
0404 2198 3745 5267 6607 8223 9574
0431 2238 3941 5320 6764 8621 9792
0587 2307 4086 5373 7028 8803 9796
0595 2603 4143 5478 7107 8835 9937
0631 2694 4310 5837 7238 8879
1052 2719 4421 5966 7293 8898
1409 2731 4477 6013 7295 8933
1516 2847 4487 6095 7469 8935
1641 2876 4495 6172 7565 8984

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 877645
2nd Prize Rs.7000/- 35402
3rd Prize Rs.3500/-
07499 10987 14717 20995 28776
61391 64773 74215 81319 96754
4th Prize Rs.200/-
0440 1839 2357 2736 2792 4259 6324
7030 7333 8261
5th Prize Rs.100/-
1037 2083 2713 2823 3049 3175 4143
6300 7704 7780
6th Prize Rs.50/-
0126 0967 2572 4467 6175 7975 9378
0132 1065 2699 4581 6241 8039 9438
0167 1069 2764 4677 6322 8131 9490
0209 1106 2765 4912 6443 8219 9558
0322 1217 2774 4915 6481 8236 9572
0385 1470 2862 4981 6485 8377 9619
0399 1514 2966 5269 6698 8396 9646
0417 1536 3125 5373 6744 8439 9886
0608 1554 3568 5409 6848 8464 9913
0667 1602 3640 5653 6907 8599 9997
0683 1731 3650 5753 7121 8648
0753 2206 3790 5785 7453 8920
0767 2249 3911 6042 7471 8975
0782 2353 4041 6060 7523 9038
0948 2456 4265 6097 7867 9349

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 218724
2nd Prize Rs.7000/- 26069
3rd Prize Rs.3500/-
03784 07526 13614 22422 24646
31908 49013 63128 77452 93275
4th Prize Rs.200/-
0332 2327 2359 3434 3647 5761 5863
7420 7695 9018
5th Prize Rs.100/-
2932 3164 3219 3262 4299 4676 4730
5142 8731 9101
6th Prize Rs.50/-
0013 1336 2293 3773 5722 7670 9088
0059 1388 2507 3854 5885 7860 9102
0082 1592 2551 3858 5892 7884 9197
0157 1645 2638 3897 6223 7899 9394
0314 1680 2664 4016 6235 8081 9413
0354 1687 2750 4236 6311 8145 9442
0416 1795 2835 4277 6318 8278 9480
0439 1924 2860 4343 6424 8391 9737
0587 1962 2947 4436 6435 8462 9847
0660 1986 2949 5109 6828 8539 9971
0724 2067 3105 5389 7005 8777
0771 2098 3197 5467 7167 8809
0948 2142 3266 5565 7240 8839
1143 2170 3349 5576 7423 8921
1161 2247 3477 5694 7531 9011

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 939337
2nd Prize Rs.7000/- 27188
3rd Prize Rs.3500/-
02961 16427 19691 23388 35184
46260 46276 60820 65485 91055
4th Prize Rs.200/-
0822 4967 5155 6366 6741 7077 7228
7889 8166 9500
5th Prize Rs.100/-
1934 2503 3281 3450 7349 7739 8119
8452 8764 9940
6th Prize Rs.50/-
0006 1493 3771 4960 6561 7918 9408
0297 1930 3865 4979 6608 8088 9444
0316 1940 3905 4986 6623 8128 9558
0346 2104 3963 5103 6858 8200 9635
0375 2280 4097 5171 6980 8390 9649
0391 2337 4278 5343 7048 8533 9749
0404 2480 4324 5345 7087 8647 9772
0547 2545 4488 5366 7186 8750 9787
0733 2644 4498 5508 7211 8935 9816
0976 2972 4578 5619 7259 9151 9878
1096 3230 4692 5749 7372 9197
1211 3330 4705 6131 7443 9224
1235 3482 4763 6308 7473 9275
1317 3551 4863 6446 7558 9328
1333 3692 4891 6472 7884 9340

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 742433
2nd Prize Rs.7000/- 63876
3rd Prize Rs.3500/-
09377 16741 23617 25034 26302
26528 27410 36234 42945 67916
4th Prize Rs.200/-
2271 3433 5285 5330 5996 6107 6307
6882 6952 7902
5th Prize Rs.100/-
1665 2034 2699 4671 5726 6814 8014
8691 8724 9437
6th Prize Rs.50/-
0120 1737 3124 4123 5400 6257 8653
0242 1760 3169 4127 5444 6672 8743
0279 1821 3201 4210 5449 6775 8788
0329 1827 3206 4374 5497 7056 9004
0609 1865 3260 4589 5522 7430 9309
0829 1968 3292 4607 5577 7438 9504
0897 1976 3322 4822 5583 7458 9687
1041 2047 3331 4914 5595 7554 9822
1104 2197 3537 4927 5660 7689 9856
1209 2320 3643 5043 5747 7783 9862
1245 2668 3724 5049 5754 7922
1301 2670 3812 5133 5864 8217
1313 2767 3832 5153 5954 8417
1355 2833 3852 5223 6088 8487
1688 3072 4077 5350 6201 8613

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 454189
2nd Prize Rs.7000/- 87215
3rd Prize Rs.3500/-
19641 21671 32611 43524 54667
65522 76268 87730 98228 98637
4th Prize Rs.200/-
0700 1635 1818 1838 1976 2331 7678
8028 8376 9987
5th Prize Rs.100/-
0518 1736 3692 5518 5848 6342 8326
8847 9232 9245
6th Prize Rs.50/-
0045 1451 3424 4927 6700 7541 9290
0318 1597 3585 5052 6751 7558 9461
0341 1604 3798 5227 6796 7606 9578
0833 1707 3810 5388 6880 7972 9716
0836 2002 3836 5454 6932 8020 9746
0863 2151 3890 5455 6981 8061 9758
0864 2366 4188 5697 7052 8165 9786
0865 2459 4230 6042 7054 8204 9809
0883 2670 4476 6180 7060 8367 9938
0892 2697 4546 6192 7061 8552 9969
1096 2873 4579 6231 7089 8900
1228 2958 4692 6467 7262 8909
1248 3114 4761 6649 7368 8946
1267 3208 4768 6656 7450 9209
1272 3310 4893 6658 7465 9222

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 929198
2nd Prize Rs.7000/- 97203
3rd Prize Rs.3500/-
18249 18636 29783 31908 42878
53835 64612 75372 86365 97711
4th Prize Rs.200/-
0012 1268 3037 4906 5208 6967 7466
8169 8956 9980
5th Prize Rs.100/-
0901 1402 1993 2433 4499 5357 8194
9079 9356 9464
6th Prize Rs.50/-
0119 1624 3459 5211 6952 8118 9134
0122 1626 3528 5436 7110 8316 9170
0149 1867 3568 5489 7155 8380 9233
0203 1994 3737 5675 7185 8401 9417
0423 2048 3761 5780 7201 8406 9422
0460 2107 3804 5820 7235 8517 9437
0499 2300 3862 5895 7493 8536 9730
0594 2343 3911 6035 7608 8590 9769
0595 2472 4045 6266 7712 8618 9859
0598 2484 4458 6337 7761 8640 9955
0600 2687 4495 6356 7776 8671
0621 2705 4535 6545 7821 8786
0642 2795 4767 6680 7931 8890
0681 2855 5010 6894 7987 9094
1121 3129 5080 6912 8113 9120

# తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత

>>ఇవ్వరాదని వారు కోరారు. కవిత పలుకుబడి కలిగిన వ్యక్తి అని, ఆమె తండ్రి మాజీ ముఖ్యమంత్రి అని, ఈ తరుణంలో ఆమెకు బెయిల్ ఇస్తే కేసు విచారణపై ప్రభావం పడుతుందని, సాక్షులను ప్రభావితం చేసే వీలుందని వారు వివరించారు. ఈ కేసు లో ఇంకా కొందరు నిందితులను ప్రశ్నిస్తున్నామని, అవసరం అయితే వారితో కలిసి కవితను విచారించాల్సి వుంటుందని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. మరో వైపు కవిత తరపు న్యాయవాది ఆమెకు మధ్యంతరబెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. కవిత కుమారుడికి పరీక్షల షెడ్యూల్ వెలువడినందున మధ్యంతర బె యిల్ ఇవ్వాలని కో రారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి కవితకు రెండు వారాల రిమాండు విధించారు. కాగా కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పి టిషన్‌పై ఏప్రిల్ ఒక టవ తేదీన విచారణ చేస్తామని ఆయన ప్రకటించారు. కాగా జైల్లో కవితకు ఇంటి భోజనానికి కోర్టు అనుమతించింది. దీని తరువాత కవితను ఈడీ అధికారులు తీహార్ జైలుకు తరలించారు.

**కోర్టులో తేల్చుకుంటా, అప్రూవర్‌గా మారబోను కోర్టులో కవిత వెల్లడి:** కాగా తనకు రిమాండు విధించిన తరువాత కవిత రౌస్ అవెన్యూ కోర్టులో మీడియాతో మాట్లాడారు. తనపై మనీలాండరింగ్ కింద కేసు నమోదైనట్లుగా చెబుతున్నా వాస్తవానికి ఇది పొలిటికల్ లాండరింగ్ కింద నమోదయ్యిందని ఆమె తెలిపారు. తనపై నమోదైన అక్రమ కేసులను తాను కోర్టులో తేల్చుకుంటానని, ఎట్టిపరిస్థితుల్లోనూ అప్రూవర్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో ఒక నేరగాడు బిజెపిలో చేరగా మరో నేరగాడికి ఆ పార్టీ ఎంపి టికెట్ ఇచ్చిందని, మరో నేరగాడయితే ఏకంగా 50 కోట్ల రూపాయల ఎలక్ట్రోరల్ బాండ్లను ఆ పార్టీకి ఇచ్చాడని కవిత ఆరోపించారు. నన్ను జైల్లో పెట్టినంత మాత్రాన బిజెపి గెలిచినట్లు కాదని ఆమె చెబుతూ జై కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు.

# ముత్యాలనాయుడు

>> నాయుడిని రంగంలోకి దింపింది అధికార పార్టీ.ప్రస్తుతం ఎంఎల్ఏగామాడుగుల నియోజకవర్గంనుంచి బూడి ముత్యాల నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మాడుగుల నుంచి ఎంఎల్ఏ అధికార పార్టీ అభ్యర్థిగా ఆయన కుమార్తె ఈర్లీ అనురాధను ఎన్నికల బరిలోకి దింపింది వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఇక ముత్యాల నాయుడికి ప్రత్యర్థిగా భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీలో ఉంటారు. ఆయన ఆది వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు.

# 3 పార్టీల పొత్తు చరిత్రాత్మకం

>> పార్టీల మధ్య అవగాహన,ఎన్నికల వ్యూహరచనకు సంబంధించిన నీర్వహించిన సమావేశంలోను పురందేశ్వరి పాల్గొని ప్రసంగించారు.బిజెపి అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను ఈ సాయంత్రానికి విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు.భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఆరు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.ఇందులో వలస రాయళ్ళకే అయిదు కేటాయించారని బిజెపి రాష్ట్ర పార్టీలోని మరో వర్గం ఆరోపిస్తుంది.రాష్ట్ర పార్టీలో చోటు చేసుకుంటున్న తాజా పరిస్థితులపై ఎంపీ జీవీఎల్ నరసిం హరావు, సోము వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి,సత్యకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వీరెవ్వరు నేటి సమావేశానికి హాజరు కాలేదు. మరో పక్క టీడీపీని బిజెపి తమకు కేటాయించిన అనపర్తి సీటుకు బదులుగా రాజమండ్రినగర పరిధిలో మరో సీటును కోరుతున్నట్లు సమాచారం.



మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్ గంటా నరహరి

# వైఎస్సార్సీలోకి భారీగా వలసలు

## పలు జిల్లాలకు చెందిన టిడిపి,జనసేన నేతలు చేరిక

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీలోకి టీడీపీ, జనసేన నుంచి భారీ వలసలు కొనసాగుతున్నాయి.మంగళవారం సీఎం జగన్ సమక్షంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన టీడీపీ.జనసేన నేతలు అధికార వైఎస్సార్సీపీలో చేరారు.సూళ్ళూరుపేట,వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన వేనాటి రామచంద్రారెడ్డి, మస్తాన్ యాదవ్, మాజీ ఎంఎల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి,గొరకపూడి చిన్నయ్యదొర, విశాఖపట్టణానికి చెందిన పలువురు సీనియర్‌నాయకులు వైకాంగ్రెస్‌లో చేరారు.జీవి రవిరాజు,బొగ్గు శ్రీనివాస్,బొడ్డేటి అనురాధ(జనసేన)లకు సీఎం జగన్ వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గాజువాక ఎంఎల్ఏ అభ్యర్థి,మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖనార్త్ ఎంఎల్ఏ అభ్యర్థి కేకే రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విజయవాడకు చెందిన పలువురు టీడీపీ కార్పోరేటర్లు,జనసేన నాయకులు సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిపోయారు.జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తినరాము, మాజీకార్పోరేటర్లు గండూరి మహేష్, నందెపు జగదీష్, కొక్కిలిగడ్డ దేవమణి, టీడీపీ నాయకులు కోసూరు సుబ్రహ్మణ్యం(మణి), గోరంట్ల శ్రీనివాసరావు తదిత రులు వైకాంగ్రెస్‌లో చేరారు.ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ వేస్ట్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థిదేవినేని అవినాష్,పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేట టీడీపీఇన్‌చార్జి గంటా నరహరి సీఎం సమక్షంలో వైఎస్సార్సీలో చేరిపో యారు. వైఎస్సార్సీ రీజనల్ కో-ఆర్డినేటర్ పీవి మిధున్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్సీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపాల్గొన్నారు.నూజీవీడు మాజీఎంఎల్ఏ చిన్నం రామకోటయ్య వైకాంగ్రెస్‌లో చేరారు.

# 21 జిల్లాల్లో విస్తృతంగా 'బస్సుయాత్ర'

>> నిర్వహించింది. సిద్ధం సభలు పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో తీసుకుని వచ్చిన జోష్ తగ్గకుండా ఎక్కడిక్కడ ప్రచారం సాగిస్తోంది.ఈ క్రమంలో పార్టీ ప్రచారానికి మరింత ఊపును తీసుకుని వచ్చే దిశలో సీఎం జగన్ "మేము సిద్ధం" బస్సు యాత్రతో 21 జిల్లాల్లో పర్యటిస్తారు.21 బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. ప్రజల మధ్యకు వెళ్ళి వారి అభిప్రాయాలను,సూచనలను,అవసరతలను స్వయంగా అడిగి తెలుసుకుంటారు.ఈ బస్సు యాత్ర ఈ నెల 27న కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమవుతుంది.అక్కడ దివంగత వైఎస్సా ఆర్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద ఆయన నివాళులర్పించిన తరువాత బస్సుయాత్ర జరుగుతుంది.ఇది 21 రోజుల పాటు జరిగి ఉత్తరాంధ్రలోని ఇచ్ఛాపురంలో ముగుస్తోంది.మేమంతా సిద్ధం కార్యక్రమం బస్సు యాత్ర బుధవారం తొలిరోజున ఇడుపులపాయలో సీఎం జగన్ ప్రారంభిస్తారు.వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా సీఎం జగన్ ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ఎర్రగుంట రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద సీఎం జగన్ విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకన్యకాపరమేశ్వర సర్కిల్, సినీ హబ్,ఆర్టీసీ బస్టాండ్., శివాలయం వీధి, రాజీవ్ సర్కిల్, కొర్రపాడు రోడ్డు మీదుగా బస్సు యాత్ర జరుగనుంది.ఐదు గంటలకు పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించనున్నారు.జనంలోకి జగన్ కార్యక్రమానికి అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధం చేసింది.ఆయన బస్‌లో అవసరతలను బట్టి బస చేసేందుకు అన్ని సదుపాయాలు సమకూర్చింది. జనయాత్రలో విరామం లభిస్తే విశ్రాంతి తీసుకోవడానికి బస్సులో అన్ని ఏర్పాట్లు చేసింది.మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా జనంలోకి వెళ్తున్న దశలో రాష్ట్రమంతటా పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆదేశించారు.అంతే కాకుండా ఆయన మంగళవారం పార్టీ వర్గాలకు కీలకంగా పలు మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ అయిదేళ్ళలో సంక్షేమం,అభివృద్ధి కీలకంగా అడుగులు ముందుకు వేసామన్నారు.అనుకున్న లక్ష్యాలను సాధించామన్నారు.

# కట్టుదిట్టంగా నిఘా

>>బృందాలు (ఎస్ఎస్‌టి) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. జగ్గయ్యపేట మండల పరిధిలోని ముక్త్యాల, గరికపాడు, వత్సవాయి తదితర సరిహద్దు చెక్‌పోస్టులు ముఖ్యమైనవన్నారు. చాలా కీలకమైన గరికపాడు చెక్‌పోస్టును ఇప్పటికే బలోపేతం చేశామన్నారు. అవసరం మేరకు మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈచెక్‌పోస్టులు గం.24ల పాటు పనిచేస్తున్నాయని, సరిహద్దు ప్రాంత గ్రామాల్లో గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సర్దిహద్దు సమన్వయ సమావేశంతో సత్ఫలి తాలు వస్తాయని, గొప్పమేలు జరుగుతుందని విజయవాడ సిపి క్రాంతిరాణా టాటా అభిప్రాయ పడ్డారు. నాలుగైదు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఐదు ఉమ్మడి చెక్‌పోస్టులు ఉన్నాయని, 9 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతోపాటు మరో ఆరు చెక్‌పోస్టులను జిల్లాలోపల పనిచేస్తున్నాయని, అవసరమైన పక్షంలో వీటి సంఖ్య పెంచు తామని అన్నారు. గత పదిరోజుల్లో ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.1.5కోట్ల మేర నగదుతోపాటు మొత్తం రూ.3.60కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు తెలిపారు. గరికపాడు చెక్‌పోస్టు వద్ద రూ.50 లక్షల నుండి రూ.60లక్షల వరకు నగదు సీజ్‌చేశామన్నారు. సూర్యాపేటజిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా ఇన్ఫర్మేషన్ షేరింగ్ తదితర విషయాల ద్వారా మంచి సహకారం లభించిందన్నారు. తమ కూడా ఎన్‌టిఆర్ జిల్లా అధికార యంత్రాంగంతో భాగస్వాములమై శాంతియుతంగా ఎన్నికలు జరిపేందుకు కర్తవ్యోముఖులమవుతామని అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్‌పి బికె రాహుల్ మాట్లాడుతూ సరిహద్దులోని చెక్‌పోస్టులను పోలీస్ కంట్రోల్‌రూం, ఎన్నికల కంట్రోల్‌రూమ్‌లకు అనుసంధా నించినట్లు వెల్లడించారు. సమావేశంలో సూర్యాపేట జిల్లా ఉన్నతాధికారులను ఎన్‌టిఆర్ జిల్లా అధికారులు స్నేహపూర్వకంగా శాలువాల తో సత్కరించారు. సమావేశంలో నందిగామ ఆర్‌డిఓ ఏ రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌డిఓ జి వెంకటేశ్వర్లు,కోదాడ ఆర్‌డిఓ సిహెచ్ సూర్యనారాయణ, ఎల్‌డిఎం కె ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్, రవాణా తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 27-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
విదియ ఉ 5:07 , చిత్త సా 4:15
వ,రా 10:24 -12:10,
దు:ఉ 11:57 - 12:46,
శుభ సమయం ఉ.9:15-10:05,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**వృషభ:** తాత్కాలిక వ్యాపారాలు ప్రారంభిస్తారు . ఫుడ్ వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం:** కొత్త స్నేహాలు కొంచెం చేదు అనుభవాలకు కారణం. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం:** కారణాలు లేకుండా గొడవలు పడేవారు ఎక్కువ అవుతారు.

**సింహం:** కొత్త వ్యాపారాలపై దృష్టి సాధిస్తారు . కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**కన్య:** పాత వ్యాపారాలు కలుసు బాటు కావడం లేదని అవి పక్కన పెట్టాలని ఆలోచిస్తారు.

**తుల :** కొత్త స్నేహాలు, ఇంట్లో కలహాలకి కారణం . ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:** అనారోగ్య సమస్యలులో చిక్కుకుంటారు. విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సాంకేతిక విద్య పై ఆసక్తి చూపుతారు.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన కలహాలు తొలగుతాయి. పాత బాకీలు తీరుస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అపోహల బారిన పడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-3Pg3exHMNWJQE.qxd:27-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:05 AM Page 1



# విజయవాడ కానూరులో భారీ అగ్ని ప్రమాదం

## - భారీగా ఆస్తినష్టం, తప్పిన పెనుముప్పు



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లో కానూరులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. న్యూ ఆటోనగర్‌లోని ఆయిల్ శుద్ధి చేసే కేంద్రంలో మంగళవారం ఉదయం 8గంటల ప్రాంతం ఉవ్వెత్తున మంటలు చెలరేగాయి. దాంతో ఆ ప్రాంతమంతా పొగదట్టంగా అలముకుంది. దీంతో ఆ ప్రాంత వాసులు భయంతో పరుగులు తీసారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలార్పే వాహనంతో అక్కడికి చేరుకున్నాయి. అత్యంత చాకచక్యంతో అగ్ని మాపక సిబ్బంది ఎగసిపడుతున్న మంటలను అదుపు చేసి, పక్కకు వ్యాపించకుండా నియంత్రించారు. న్యూ ఆటోనగర్ తగిన అనుమతి లేకుండా నిర్వహిస్తు ఆయిల్ శుద్ధి కేంద్రంలో ఈ ఘటన విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ ద్వారా చోటుకుందని ప్రాథమిక అగ్నిమాపక సిబ్బంది అంచనా వేస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకున్న సమయంలో కర్మాగారంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్తి నష్టం మాత్రం భారీ గానే జరిగిందంటున్నారు. నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాద ఘటనపై ఫైర్ సిబ్బంది ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి, ప్రమాదం చోటు చేసుకున్న ఆయిల్ శుద్ధి చేసే కేంద్రం యాజమానులను నుంచి వాంగ్మూల నమోదు చేసారు. ఈ ఘటనకు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటన స్థలంలో పూర్తి స్థాయిలో మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. సకాలంలో స్పందించి ఈ మంటలను అదుపు చేయడం వలన భారీ ప్రమాదాన్నే నియంత్రించామని తెలిపారు. లేకపోతే మంటలు సమీప ప్రాంతానికి విస్తరించి, పెనునష్టం జరిగి ఉండేదని వ్యాఖ్యానించారు.

వేసవి కాలం రీత్యా అగ్ని ప్రమాదాలు తలెత్త కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విజయవాడ నగరంలో ఎండలు మండుతున్న దృష్ట్యా ఆయా సందర్భాల్లో అగ్ని వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్తుకు సంబంధించి జాగ్రత్తలు పాటించాలన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఫ్యాప్సీ ఆన్‌లైన్ శిక్షణ

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని సూక్ష,చిన్న,మధ్య,.తరహా రంగాలకు చెందినఔత్సాహిక ప్రోత్సహాక పారిశ్రామిక వేత్తలకు ఫ్యాప్సీ ఆన్‌లైన్ శిక్షణను అందిస్తోంది. దీని వలన వారు నాణ్యమమైన పదార్దాల ఉత్పాదన, తయారీ, మార్కెటింగ్ రంగాల్లో నిపుణతను సాధించాడని వీలవు తుంది. రాష్ట్ర స్ధాయిలో ఎంటర్ ప్రెన్యూనర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగాం కింద ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అవకాశాలపై ఆన్‌లైన్ విధానం ద్వారా సర్టిఫికేట్ కోర్సు ఔత్సాహిక ప్రోత్సహాక పారిశ్రామిక వేత్తలకు నిర్వహిస్తుంది. రాష్ట్ర వాణిజ్యమండళ్ళ, పరిశ్రమల సమాఖ్య (ఫ్యాప్సీ) ఈ శిక్షణను ఈ నెల 27 నుంచి వారం రోజుల పాటు ఇస్తోంది. ఆహార పదార్దాల తయారీ, సేవారంగాల్లో యూనిట్లు ఏర్పాట్లు చేసుకున్న వారి మరింత మెరుగైన అవకాశాల కల్పన ఆయా రంగాల్లో నిపుణులు ఈ కోర్సు ద్వారా అవగాహన కల్పిస్తారు. ఎంఎస్ఎంఈ రంగంలో నిపుణులు, సీఎలు, లీగల్ ఇంప్లి మెంటర్లు, మార్కెటింగ్ నిపుణులు, వివిధ శాఖల ద్వారా ఈ శిక్షణను అందిస్తారు. ఈ కోర్సు వివరాలకు ఫోన్‌నెంబరు 939142281, 87122 31969ల్లోను, ఈ మెయిల్‌ఐడీ అన్ని చిన్న ఇంగ్లీషు అక్షరాల్లో దుర్గాప్రసాద్ ఎట్‌రేట్ ఎఫ్ఎపీసీఇఐ.ఇన్‌లలో సంప్రదించాలని ఫ్యాప్సీ తెలిపింది. రాష్ట్రంలోని సూక్ష, చిన్న, మధ్య,. తరహా రంగాలకు చెందినఔత్సాహిక ప్రోత్సహాక పారిశ్రామిక వేత్తలకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఫ్యాప్సీ తన ప్రకటనలో వివరించింది. సూక్ష, చిన్న,మధ్య,. తరహా రంగాలకు చెందిన పరిశ్రమలనుంచి నాణ్యమైన వస్తువులను వినియోగదారుడు కోరుకుంటాడు. ఆ దిశలో ఉత్పత్తయిన పదార్దాలకు మార్కెట్ అత్యవసరం. ఇందుకు సంబంధించిన శిక్షణ వారం రోజుల పాటు సూక్ష,చిన్న,మధ్య,.తరహా రంగాలకు చెందిన వారి ఫ్యాప్సీ అందజేస్తోంది.

# తిరుమల సమాచారం

## టిటిడి క్రోధి నామసంవత్సరం పంచాంగం రెడీ




**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం తెలుగునూతన సంవత్సరం ఉగాది రోజునుండి అందుబాటులో ఉండే శుభముహూర్తాలు, తిధులు, నక్షత్ర యోగాలు తదితర వివరాలతో ఉన్న పంచాంగం ముద్రించింది. ఈ పంచాంగం మంగళవారం సాయంత్రం నుండి తిరుమలలో భక్తులకు అందుబాటులో ఉంచింది. 75 రూపాయలు ధరతో ఈ ఏడాది రంగుల పేజీలతో పంచాంగం విడుదల చేసింది. త్వరలోనే మిగిలిన అన్ని ప్రాంతాల్లో భక్తులకు టిటిడి పంచాంగాలు అందుబాటులోకి వస్తాయి,

## శ్రీవారి సుప్రభాత సేవలో సుప్రీం న్యాయమూర్తి హృషికేశ్‌రాయ్

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం వేకువజామున సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హృషికేశ్‌రాయ్ సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన న్యాయ మూర్తికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజలందరికీ శుభాలు కలగాలి - మాజీ సిజె జస్టిస్ రమణ



**తిరుమల,మార్చి 26ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కరుణా కటాక్షాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. కలియుగప్రత్యక్షదైవవ్ం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడం శుభంగా భావిస్తున్నానన్నారు. మంగళవారం ఉదయం జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లుచేసి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో రామ్‌చరణ్ సందడి

### -నేడు శ్రీవారి దర్శనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు రామ్‌చరణ్ ,ఉపాసన దంపతులు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. బుధవారం (నేడు) రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శిం చుకుని ఆశీస్సులందుకు నేందుకు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి అతిధి గృహాల ప్రాంతంలో బస చేశారు. వీరిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బసచేసిన అతిధి గృహం ప్రాంతంలో ప్రైవేటు భద్రత సిబ్బంది ఇబ్బందులు కలగకుండా చూశారు. అభిమానులను నియంత్రించారు.ఎన్నికల కోడ్ అమలుతో అధికారులు కూడా కొంత దూరంగా ఉండాల్సి వుంది.



# పార్టీ నిర్వహణకు రూ.10కోట్లు విరాళంగా అందించిన పవన్



పార్టీ కోశాధికారి ఎవి రత్నంకు విరాళం చెక్కులను అందజేసిన పవన్‌కళ్యాణ్. చిత్రంలో నాగబాబు తదితరులు


**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన పార్టీ నిర్వహణ అవసరాల నిమిత్తం రూ.10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. జనసేన పార్టీ ఉన్నతి కోసం మొదటి నుంచి తనస్వార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తూ వస్తున్నారాయన. తన పారితోషికం నుంచి ఎప్పటికపుడు పార్టీకే కాకుండా సామాజిక సేవలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు విరాళం ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే తాజాగా జనసేన పార్టీ నిర్వహణ అవసరాల నిమ్తితం రూ.10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు సమక్షంలో పార్టీ కోశాధికారి ఎవి రత్నంకు విరాళం చెక్కులను అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించటానికి మోతిలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్యమానికి విరాళంగా ఇచ్చేవారని, ఆ రోజుల్లో తమ సొంత డబ్బును వెచ్చించిన తీరు గొప్పది అని అన్నారు. ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్‌ను సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా జనసేన సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నావంతుగా ఇపుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమితనతం రూ.10 కోట్లను అందిజేస్తున్నానని అన్నారు. ఇది పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తు న్నానని అన్నారు. జనసేన పార్టీ ప్రయాణానికి సగటుకూలి తన చిన్నపాటి సంపా దనలో రూ. వందల పక్కన పెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతున్నారని అన్నారు. ఓ బెల్దారీ మేస్త్రీ రూ.లక్ష విరాళం అందించారని పవన్ చెప్పారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని , ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా దగ్గర ఉన్న డబ్బును పార్టీ కోసం అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, పంచకర్ల సందీప్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తదితరులున్నారు.

# సిఎం కార్యాలయం అధీనంలోకి ఆర్థిక శాఖ సిఎఫ్ఎంఎస్ వ్యవస్థ

### -'కోడ్' అమల్లో ఉన్నా.. ముఖ్యమంత్రి ట్విట్టర్ హ్యాండిల్‌లో జగన్ ఫొటో, పథకాల సమాచారం

### - రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ, ఓఎస్డీలపై ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థిక శాఖలో పారదర్శకత కోసం తెచ్చిన సిఎఫ్ఎంఎస్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని, ఆర్థికశాఖ ఆధీనంలోఉండాల్సిన సిఎఫ్ఎంఎస్‌ను సిఎం కార్యాలయం ఆధీనంలోకి తీసుకుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఈ మేరకు రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ సత్య నారాయణ, ఓఎస్డీ ధనుంజయ్‌రెడ్డిలపై ఎన్నికల కమిషన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.. సత్య నారాయణ, ధనుంజయ్‌రెడ్డి ఇద్దరూ కలిసి నిధులను దారి మళ్లిస్తున్నారని పేర్కొన్నారు.. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వైసిపికి మద్దతుగా నిలిచే కాంట్రాక్టర్లకు సిఎఫ్ఎంఎస్ ద్వారా డబ్బులుచెల్లిస్తున్నారని లేఖలో తెలిపారు.. ఎన్నికల ప్రచార సమయంలో సిఎం కార్యాలయంల నుంచే అనేక చెల్లింపులు జరుగు తున్నాయని తెలిపారు. వెంటనే ప్రత్యేక స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు.. ఫైనాన్స్ సెక్రటరీ సత్య నారాయణ, ఓఎస్డీ ధనుంజయ్ రెడ్డిలను తక్షణమే విధులనుంచి తప్పించాలని అచ్చె న్నాయుడు తన లేఖలో విజ్ఞప్తిచేశారు. ఎన్ని కల కోడ్ అమలులోకి వచ్చినా ఇంకా ముఖ్య మంత్రి ట్విట్టర్ హ్యాండిల్లో జగన్ ఫొటో ఉండటంపై అచ్చెన్నాయుడు అభ్యంతరం తెలిపారు. ఎన్నికల కోడ్ తరుణంలో సిఎం ట్విట్టర్ హ్యాండ ల్‌లో సంక్షేమ పథకాలపై చారిత్ర సమాచారం ఉందని తెలిపారు. సిఎంకు సంబంధించి అన్ని ఫొటోలు, సంక్షేమ పథకాల సమాచారం ప్రభుత్వ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి తొలగించాలని, ఎన్నికల కోడ్‌ను విస్మరిం చినందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు.



# అర్చకునిపై వైఎస్సార్సీ నేత దాడిని ఖండిస్తున్నాం

### -కాలితో తన్నడం, కొట్టడం హేయమైన చర్య: చంద్రబాబు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్చకుడు అంటే దేవుడికీ, భక్తుడికీ మధ్య అనసంధానకర్తగా భావించి కాళ్లకు మొక్కే సంప్రదాయం మనది అని..అటువంటి పూజారులను భక్తుల సమక్షంలోనే కాలితో తన్నడం, కొట్టడం హేయమైన రాక్షసచర్య అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడ నగరం దేవాలయం వీధిలోని శివాలయంలో అర్చకులపై వైసిపి నేత చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వైసిపి నేతల అధికార మదానికి, మన సంస్కృతి, సంప్ర దాయాల పట్ల ప్రభుత్వానికి ఉన్నచిన్న చూపు నకు ఇది నిదర్శనమని బాబు పేర్కొన్నారు.. ఈ ప్రభుత్వం వచ్చాక కొన్నాళ్లు వరుసగా దేవాలయాల్లోని దేవతా విగ్రహాలపై దాడులు జరిగాయని, ఒక్క కేసులోనూ నిందితులపై చర్యలు లేవని చంద్రబాబు తెలిపారు. ఇపుడే ఏకంగా గుడిలోని అర్చకులపైనే దాడిచేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నిందితుడిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు మంగళవారం నాడు ట్వీట్ చేశారు.

# చేనేత కుటుంబం మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలి

### - ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కుటుంబ సభ్యులు పాలసుబ్బారావు, ఆయన భార్య,కుమార్తె మరణాలకు కారకులైన అధికార, అనధికార వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు.. ఈ సంఘటన మొత్తంపైన సమగ్రమైన న్యాయవిచారణ జరిపించాలని బిసి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తన కుటుంబానికి చెందిన భూమిని తమకు కాకుండా ప్రభుత్వ రికార్డులను తారుమారు చేయటంలో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ పాత్రధారులైన వాందరిపైనా ఆత్మహత్య ప్రోద్భలం నేరం కింద కేసు నమోదు ఏసి, చట్టపరంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.. ఆ భూమి పెద్ద కుమారెన లక్ష్మీప్రసన్నకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరారు.

# తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ 'ఎల్లో కార్ట్' ఆవిష్కరణ



వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన హీరో నారా రోహిత్

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఒక వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది..టిడిపి ఇపుడు లైఫ్ స్టైల్‌లోనూ భాగం అవ్వబోతోందని తెలిపింది. ఇందులో భాగంగా 'యెల్లో కార్ట్' (ఎల్లోకార్ట్.ఇన్) అనే వెబ్‌సైట్‌ను అందులో బాటులోకి తెచ్చినట్లు పేర్కొంది..తాజాగా ఈ సైట్‌ను ప్రముఖ సినీహీరో నారా రోహిత్ ఆవిష్కరించారు. టిడిపి థీమ్‌తో రూపొందించిన టీషర్టులు, క్యాప్‌లు, బ్యాడ్జీలు, కాఫీమగ్‌లు అందుబాటులో ఉంటాయని తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి, ప్రతినిధులు వెల్లడించారు.

# టిడిపి రాష్ట్ర కమిటీలో నూతన నియామకాలు

### - పొలిట్‌బ్యూరో లోకి రెడ్డి సుబ్రహ్మణ్యం, జాతీయ ప్రధాన కార్యదర్శిగా కెఎస్ జవహార్

### - విశాఖ, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా గండి బాబ్జి, బివి వెంకటరాముడు

### వెల్లడించిన అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈ క్రింది నాయకులను పార్టీ పదవుల్లో నియమించినట్టు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. వివరాలిలా ఉన్నాయి. పొలిట్ బ్యూరో సభ్యునిగా రెడ్డి సుబ్రహ్మణ్యం, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కెఎస్ జవహార్, విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షునిగా గండి బాబ్జి, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షునిగా బివి వెంకటరాముడు,

రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్య కార్యదర్శులుగా సిఎం సురేష్, మన్నే సుబ్బారెడ్డి, కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులుగా ముదునూరి మురళికృష్ణంరాజు, వాసురెడ్డి ఏసుదానులను నియమించినట్టు అచ్చెన్నాయుడు తెలిపారు.

**సస్పెన్షన్ ఎత్తివేత:** ప్రొద్దూటూరు నియోజకవర్గానికి చెందిన ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, చింతకుంట కుత్బుద్దీన్‌లపై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించటమైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# అధికారంలోకి రాగానే వలంటీర్లకు మెరుగైన జీతభత్యాలు, సదుపాయాలు

### - చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని కేసులతో భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు:అచ్చెన్నాయుడు స్పష్టీకరణ



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న కొందరు వలంటీర్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డితో కుమ్మక్కై అరాచకాలు, ఆగడాలు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. ప్రభుత్వ నియమ, నిబంధనలు, ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించిన వలంటీర్లపై శ్రీకాళహస్తి టిడిపి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి వాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు కేవలం ఆయన వ్యక్తిగతం మాత్రమే అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లను కొనసాగించటంతోపాటు వారికి మెరుగైన సదుపాయలు, జీతభత్యాలు కల్పిస్తామని గతంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించినట్టు తెలిపారు.. ఇదే తెలుగుదేశం పార్టీ వైఖరి అని అన్నారు. ప్రజా ప్రయోజనకార్యక్రమాలను గాలికి వదిలేసి వైకాపా చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరాచకం చేస్తున్న వలంటీర్లను తెలుగుదేశం పార్టీ సమర్థించదు అని పేర్కొన్నారు.. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి వైకాపా చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న 200 మందికిపైగా వలంటీర్లు సస్పెండ్ అయ్యారని తెలిపారు. వారిపై క్రిమినల్‌కేసులు పెట్టారని అన్నారు. వారి భవిష్యత్‌ను వారే పాడు చేసుకుంటున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి అవినీతికి వత్తాసు పలికిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులే జైలుకు వెళ్లినా పట్టించుకోలేదన్నారు అలాంటిది వలంటీర్లపై కేసులు పెడితే పట్టించుకుంటారా? అని వ్యాఖ్యానించారు.. ఒక్కసారి కేసుపెడితే వారి భవిష్యత్ అంధకారమే అని వలంటీర్లు గ్రహించాలని కోరారు.. అందుకే వలంటీర్లు చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనవద్దని కోరుతున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# శివరాత్రి వెళ్లినా పూర్తికాని వాహనాల మండప నిర్మాణం

**శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు మహాశివరాత్రి ముందు పోలోమని అభివృద్ధి పనులంటూ జనాలను ఇబ్బంది పెట్టేసారు. తీరా శివరాత్రి పూర్తి అయిన తరువాత అభివృద్ధి పనుల ఊసే లేదు. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులో రాజగోపురం, బిక్షాల గాలిగోపురం మధ్య వాహనాల మండపం ఉండేది. దానిని రాజగోపురం నిర్మాణం సమయంలో కూలగొట్టారు. పునర్నిర్మాణాన్ని తెలుగుదేశం హయాంలో చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ చొరవ చూపక పోవటంతో పనులు మందగించాయి. గతంలో కాంట్రాక్టర్‌ను తొలగించి అధికార పార్టీ కి చెందిన ఓ అనుయాయునికి అప్పగించారు. ఆయన శిలాఫలాకాన్ని వేసేంత వరకు ఊపులో ఉన్న అధికారులు కానీ కాంట్రాక్టర్‌లో కనిపించలేదు. దాంతో మళ్ళీ పాత కాంట్రాక్టర్‌కే పనులు అప్పగించారు. సుమారు పదిసంవత్సరాలుగా శిలాఫలకాలకు పరిమితమైన వాహనాల మండపం పనులు మరో సారి శ్లాబ్ లెవల్‌కు వచ్చి ఆగాయి. శివరాత్రికి వాహనాల మండపంలో స్వామి అమ్మవార్లను దించి వాహనాలపై ఎక్కించాలన్న ప్రయత్నం ఫలించలేదు. శాస్త్రానికి విరుద్ధంగా ప్రయత్నాలు ఆదిలోని విమర్శలను ఎదుర్కొంది. దాంతో పందిళ్ళలోనే కార్యక్రమాలు సాగాయి. శివరాత్రి ముగిసి 15రోజులు అవుతున్నా ఎక్కడ వేసిన రాయి అక్కడే అన్నట్లు మారింది. శివరాత్రి ముగిసింది. పనుల నిర్వహణ ఆగిందన్నట్లు మారింది. జనం ఇంకా మళ్ళీ పనులు మొదలు కావాలంటే మరో శివరాత్రి రావాలేమో అని చర్చించుకుంటున్నారు. వాహనాల మండపం నిర్మాణానికి ఇక్కడ దశాబ్దాలుగా ఉన్న పూజ్యబాపూజి విగ్రహం మండపం ఉండేది. అయితే ధర్మకర్తల మండలి చైర్మెన్ ఆఘమేఘాల మీద రాత్రికి రాత్రి ఆ విగ్రహాన్ని మండపాన్ని తొలగించారు. వెంటనే దానిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కానీ గాంధీ బొమ్మను ఎక్కడో మూల పడేసారు. తమ అవసరం తీరిన తరువాత పట్టించుకోలేదు. రాయి సిద్ధం కానీ అధికారులు కాంట్రాక్టర్ల వెంట పడి పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది.



అర్ధాంతరంగా ఆగిన వాహనాల మండపం

# తిరుపతి చెక్‌పోస్టులో నగదు పట్టివేత



**నెల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త** చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై నెల్లూరు, తిరుపతి జిల్లా చెక్‌పోస్టు సరిహద్దుల్లో మంగళవారం తెల్లవారుజామున పోలీసులు నగదును పట్టుకున్నారు. తిరుపతి జిల్లా కాళహస్తీకి చెందిన కరతం వినోద్‌కుమార్‌రెడ్డి శ్రీ కాళహస్తి నుంచి రూ.7.58లక్షల నగదును ఎటువంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తుండగా ఆ నగదును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. నెల్లూరు రూరల్ డిప్యూటీ సూపరింటెండెంట్ వీరాంజనేయరెడ్డి, పొదలకూరు సర్కిల్ సీఐ రాంబాబు సమక్షంలో వివరాలను మంగళవారం ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున భారత్ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు చెక్‌పోస్టులో ఏఎస్సై షేక్ ముజీర్, హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, కానిస్టేబుల్ మాల్యాద్రి, హోంగార్డు అరుణలతో కలిసి తనిఖీలు చేస్తుండగా తనిఖీలు చేస్తుండగా ఈ నగదును పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వలన రూ.50వేలకు మించి నగదును తగిన రసీదు, పత్రాలు లేకుండా తీసుకొని వెళ్ళకూడదని, ఎంసీసీ మోడల్ కోడ్ ఆఫ్ యాక్ట్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

వార్త

మీకు వీలైనంత వరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

-బైరన్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం


ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనేకాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికల పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. ఈ విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో వ్యాపారాలు చేసిన వారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్నా ఆ చట్టాల అమలు త్రికరణశుద్ధిగా చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారులు లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోయారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు నడిచేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతో ఇంతో పటిష్టంగా నడిచేది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు అవినీతి వీటన్నింటిని మించి నేతలు ఎన్ని నీతులు వల్లిస్తున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం ప్రైవేట్ విద్య కోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేక, మరో దారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వబాట పడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం గత రెండు, మూడు దశాబ్దాల క్రితం వరకు అంతగా సోకకపోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి ప్రజలు సైతం తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు, చివరకు గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. వాహనాలు పెట్టి శివారు పల్లెల నుండి సైతం పిల్లలను తెప్పించుకుంటున్నారు. కూలీనాలి చేసు కొని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు సైతం ప్రైవేట్ బడుల బాటపడుతున్నారు. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేవి అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఒకపక్క మధ్యాహ్న భోజన పథకంలాంటి ఎన్నో ఆశలు చూపుతూ ఉచితంగా పుస్తకాలిచ్చి బోధన చేస్తు న్నా ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి ఇష్టపడక డబ్బులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల వైపు ఎందుకు మక్కువ చూపుతున్నారో పరిశీలించాల్సిన తరుణమిది. ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారం భమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికి పైగా చేరుతున్నారు. వారిలో యాభైశాతం కూడా ఉన్నత విద్య వరకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారు. లక్షలాది మంది బాల బాలికలెందరో ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్నా అవి ఆశించిన ఫలితాలు ఇవ్వడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అంచనాల ప్రకారం దాదాపు పదివేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా. ఇక అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలబాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పాలకులు మాటల్లో చెప్పున్నట్లుగా చేతల్లో చూపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికే కాదు. మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదం. ఆరేళ్ల నుంచి పద్నాలుగు యేళ్లవరకు బాలబాలికలందరికి ఉచిత విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇక డిపెప్,ఎపెప్, సర్వశిక్షణ అభియాన్ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

మనుషులందరూ వృద్ధులుగా మారుతారు. కానీ మంచివారుగా మారడం మాత్రం అరుదు.



స్వీడెన్ బర్గ్

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.



లియో టాల్‌స్టాయ్

# ఇప్పుడు వస్తున్న విప్లవం 'ఇవి'లదే!

***త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చేబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమమేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానంకొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా!***



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ వాహనాల ఎలక్ట్రిక్ వెహికిల్స్-ఈవీ విప్లవం కొనసాగుతోంది. భారత్‌లోనూ ఆ ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త పాలసీని ప్రకటించింది. దాంతో ఈవీల తయారీ రంగంలో 'విద్యుత్' ప్రవహించినట్టు వేగంగా కదలికలొచ్చాయి. రూ. 4,150 కోట్లు (500 మిలియన్ డాలర్లు) ఆపై పెట్టుబడులతో భారత్‌కు వచ్చే సంస్థలకు కేంద్రం పెద్ద ఎత్తున రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధమైంది. విదేశాల్లో తయారైన ఈవీలపై సుంకం గణనీయంగా తగ్గించింది. దాంతో 'టెస్లా' లాంటి ప్రపంచ స్థాయి సంస్థలు భారత్‌కు త్వరలో రాబోతున్నాయి. ఒక్క టెస్లా ప్లాంట్ భారత్‌లో ప్రారంభమైతే నిజంగానే ఈవీ విప్లవం భారత్‌లో విజయవంతమైనట్టు భావించవచ్చు. చాలాకాలంగా ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వంతో రాయితీల కోసం, సుంకాల తగ్గింపు కోసం సంప్రదింపులు జరుపుతోంది. చివరకు ఆశాజనకంగా పాలసీని కేంద్రం ప్రకటించడంతో టెస్లా సంతోషానికి అవధులు లేవని తెలుస్తోంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, విలువలతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా బలంగా ఉండడంతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత సంతృప్తికరంగా ఉంటుందనే ఆకాంక్షతో ఆ సంస్థ చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే చైనాలో ఉన్న టెస్లా ఈవీ ప్లాంట్‌ను భారత్‌కు తరలించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గొప్ప ప్రేరణాదాయకంగా కనిపిస్తోంది. అదే జరిగితే ఓ అద్భుతం ఆవిష్కృతమైనట్టే భావించక తప్పదు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత్ అనుకూల ఆలోచనలతో ఉన్నాడు. ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్ (సమితి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడాన్ని ఆయన తప్పుపట్టిన విషయం తెలిసిందే. మోడీ దూరదృష్టిని భారత్ పరపతిని ఎన్నో సందర్భాల్లో ఆయన కొనియాడిన శ్లాఘించిన సంగతి కూడా అందరికి తెలిసిందే. ఇప్పుడు ఆత్మనిర్భర్‌భారత్ నినాదానికి సానుకూల వాతావరణం చిక్కబడుతోంది. ముఖ్యంగా విద్యుత్ వాహనాలకు గుండెకాయ లాంటి సెమీకండక్టర్ (చిప్స్) డిజైన్, తయారీ, ప్యాకింగ్ కోసం కేంద్రం ఇటీవలనే ఆకర్షణీయమైన కొత్త పాలసీని ప్రకటించిన సంగతి గమనార్హం. అంటే ఈవీ విప్లవానికి మరింత ఇంధనం లభించినట్టయింది. చిప్‌ల తయారీ ప్లాంట్‌లు అటు గుజరాత్, ఇటు అసోంలో రాబోతున్నాయి. ప్రధాని మోడీ పక్షం రోజుల క్రితమే వీటికి శంకుస్థాపన చేసిన విషయం విస్మరించరాదు. ఈవీ రంగం సెమీకండక్టర్ల రంగం పరస్పర ఆధారితాలు. దాదాపు ఒక సమయంలో ఈ రెండూ భారత్‌లో సంచలనం సృష్టించనున్నాయి. ఇదంతా మెరుపు వేగంతో జరగడం ఓ అద్భుతమనే చెప్పాలి. ఈ విద్యుత్ వాహనాలకు కీలకమైన 'చిప్'తో పాటు ప్రత్యేక బ్యాటరీ కూడా అవసరం. వాటిని కూడా తయారు చేసేందుకు టెస్లాతో పాటు మరికొన్ని సంస్థలు ముందుకొస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమర రాజా కంపెనీ సైతం ఆ రకమైన బ్యాటరీల తయారీ పోటీలో ఉంది. హైదరాబాద్ సమీపాన ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు వినికిడి. విదేశీ, స్వదేశీ సంస్థలెన్నో ఎంతో ఆసక్తితో అటు చిప్‌లను, బ్యాటరీలను భారత్‌లో తయారు చేసేందుకు పోటీ పడుతున్నాయి. ఈ 'ఎకోసిస్టమ్' సమాంతరంగా ముందుకు సాగనున్నది. ఈ ప్రత్యేక బ్యాటరీ తయారీకి అవసరమైన లిథియం గనులు జమ్మూకాశ్మీర్‌లో బయటపడ్డాయి. దాంతో ముడిసరుకు కోసం మునుపటిలా విదేశాలపై ఆధారపడవలసిన అవసరం లేదు.ఆవిధంగావ్యయం తగ్గడం, సమయం ఆదా కావడంతో ఈవీ కార్ల బ్యాటరీ తయారీకి ఎన్నో సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ రకంగా దేశంలో విదేశీ పెట్టుబడుల రాకపెరిగింది. ఇంకా పెరుగుతోంది. మరో విప్లవాత్మక విషయమేమిటంటే ప్రపంచవ్యాప్త వాణిజ్యానికి డాలర్ బదులు 'రూపీ'ని వాడేందుకు సిద్ధమైన దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మన పొరుగు దేశాలే గాక మధ్యప్రాశ్చ్య ఆఫ్రికా దేశాలు ఇప్పటికే ఈ మేరకు వాణిజ్యం కొనసాగిస్తున్నాయి. భారత రిజర్వుబ్యాంకు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురవకుండా సాఫీగా వాణిజ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 'నోస్ట్రో' ఖాతాల ద్వారా అందరూ సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. దాంతో ఖరీదైన డాలర్లజోలికి వెళ్లకుండా భారత్ రూపాయల్లో వాణిజ్య చెల్లింపులు చేస్తున్నారు. ఒక రకంగా డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపీ కాబోతుందన్నా ఆశ్చర్యపడనవసరం లేదు. ఆ విధంగా దేశ సంపద మరింత పెరగనున్నది. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల సందడి ఆరంభమైంది. ఆ సేతుహిమాచలం ఎన్నికల వేడి పెరిగింది. ఇదో ఉత్సవం- పండుగగా అశేష ప్రజలు భావిస్తుండగా నిషేధిత మావోయిస్టులు మాత్రం ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తూ విధ్వంసానికి, హింసకు తెగబడటం రివాజుగా మారింది. అలా తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది అందరికితెలిసిందే. తాజాగా అటు ఛత్తీస్‌గఢ్‌లో, ఇటు తెలంగాణ సరిహద్దుల్లోని మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. మరణించిన మావోలు ఎన్నికల ఏర్పాట్లను భగ్నం చేసేందుకు ప్రణాళికలు రచించారని తెలుస్తోంది. ఒకే రోజు మొత్తం ఆరుగురు మావోలు మరణించారు.ఉత్తర తెలంగాణకు చెందిన నలుగురు సీనియర్ గెరిల్లాలు మరణించవారిలో ఉన్నారు. అలాగే ఎ.కె.47 తుపాకితోపాటు ఇతర ఆయుధాలు సాహిత్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఇలాంటి వార్తలు ఇక ముందు మరిన్ని వినబడతాయేమో. ఎన్నికల జోరు పెరగగానే మావోల దూకుడు పెరగడం షరామామూలే.వాస్తవానికి మావోలు చెప్పే మాటలకు పాటలకు, సిద్ధాంతాలకు వాస్తవిక పరిస్థితులకు జరుగుతున్న విప్లవాత్మక మార్పులకు ఎక్కడా 'పొంతన' కనిపించడం లేదు. 'సింక్' కావడం లేదు. ఓపక్క దేశంలో సెమీకండక్టర్ల, ఈవీల విప్లవం వెల్లువెత్తుతుంటే మావోయిస్టులు ఇలా సాయుధ విప్లవం పేర దండకారణ్యంలో భద్రతా బలగాలతో, తుపాకులతో తలపడటంతో విప్లవాన్ని ముందుకు తీసుకుపోతామని చెప్పడం నమ్మశక్యంగా ఉందా? అది సాధ్యమయ్యే విషయంగా కనిపిస్తోందా? త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చేబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానం కొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా! ●



# మూడు పార్టీల పొత్తులో కీలకపాత్ర



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రస్తుతం దేశంలో బిజెపి హవా నడుస్తున్నట్లుగా ఉంటే ఆంధ్రప్రదేశ్ బిజెపిలో మాత్రం పవన్ హవా నడుస్తున్నట్లుగా ఉంది. గత అనుభవాల దృష్ట్యా బిజెపి తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు సాధ్యం కాదని చాలా మంది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కుదర్చడంలో కీలక పాత్ర వహించారు. సహజంగా మధ్యవర్తిత్వం తలపండిన సీనియర్ నేతలు చేస్తుంటారు. కానీ అందుకు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ బిజెపి- తెలుగుదేశం పార్టీల పొత్తులో కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా పవన్ గురించి జాతీయ మీడియాలో అనేక కథనాలు ప్రసారమయ్యాయి. రాజకీయం ఎటువంటి పదవులు నిర్వహించకపోయినా, జాతీయస్థాయి నాయకునిగా గుర్తింపు పొందిన ఘనత పవన్‌కు దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. 'ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే గొప్పవాడు ' అనే సినిమా డైలాగ్ చాలా మందికి గుర్తుండే ఉంటుంది. ప్రస్తుత ఎన్నికలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహారశైలి చూస్తుంటే ఆ డైలాగ్‌కు నిదర్శనమనిపిస్తోంది. సీట్ల సర్దుబాటు సందర్భంగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీల మధ్య విబేధాలు వస్తాయని ఫలితంగా చాలా అధికార పార్టీకి చెందిన నాయకులు, అభిమానులు భావించారు. కాని అందుకు విరుద్ధంగా సృహ్బావ వాతావరణంలో సీట్ల సర్దుబాటు జరిగింది. ఈ విషయంలో జనసేన నేత పవన్ కళ్యాన్ కీలకంగా వ్యవహరించారనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేకాకుండా సర్దుబాటులో కీలకపాత్ర వహించడం ద్వారా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. బేతళ కథలలో వెనక్కి తిరిగి చూస్తే నీ తల వెయ్యి ముక్కలవుతుందనే చెబుతుంటారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు చెడకొట్టాలనే ఆలోచనతో 'కులాన్ని అడ్డుపెట్టుకొని' 50ః60 స్థానాలు డిమాండ్ చేయాలి. మొదటి రెండున్నర యేళ్ల ముఖ్యమంత్రి పదవి అడగండి, 24 సీట్ల కోసం కులాన్ని తాకట్టు పెడతారా? అంటూ వృద్ధ నాయకులు, అడుగుజారిన నేతలు ఎన్నో వ్యాఖ్యానాలను లెక్క



చేయకుండా, ఎవరి మాటల ప్రభావానికి గురికాకుండా పరిణితితో వ్యవహరించారు. తన బలం ఏమిటో తన బలహీనత ఏమిటో తెలిసిన నాయకుడు. వపన్ కులనేతల ఎవరి సలహా అడగలేదు. అయినా పిలవని పేరంటానికి వెళ్లినట్టుగా ఇప్పుడు అన్ని సీట్లు కావాలి. ఇన్ని సీట్లు కావాలని సలహా చెప్పిన ఈ వృద్ధ నేతలు గత ఎన్నికలలో జనసేన పార్టీ వ్యక్తిగతంగా పోటీ చేసినప్పుడు ఈ నేతలెవ్వరూ పవన్ కళ్యాణ్‌కు ఓటు వేయమని చెప్పలేదు. ఇక్కడ అప్రస్తుతమైనా ఒక విషయం ప్రస్తావించక తప్పదు. పవన్ కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించి, ఎన్నికలలో 18 స్థానాలలో విజయం సాధించడం, గణనీయమైన ఓటింగ్ శాతం పొందినప్పటికీ పార్టీని కొనసాగించలేక పోయారు. కానీ, పవన్ గత ఎన్నికల్లో తాను పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోవడమే కాకుండా పార్టీ నుంచి గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా ఫిరాయించి అధికార పార్టీలో చేరాడు. జనసేన పార్టీ పని అయిపోయిందని వృద్ధ నాయకులు ప్రచారం చేశారు. అధికార పార్టీకి చెందిన కొంత మంది చివరకు ఆయన సినిమాలు విడుదల కాకుండా రాజకీయం చేశారు. ఇటువంటి అనేక ఒత్తిడులను తట్టుకొని ధైర్యంగా నిలబడటమే కాకుండా పార్టీ, పార్టీ కార్యకర్తలు, లక్షలాదిమంది అభిమానులను నిలుపుకోవడమే కాకుండా నేడు రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో కీలకంగా మారారు.అధికారం లేకుండా ఒక రాజకీయ పార్టీని దాదాపు 10 సంవత్సరాల పాటు నిలబెట్టడం సామాన్య విషయంకాదు. సినిమాల ద్వారా తాను సంపాదించిన సొంత నిధులతో పార్టీని నిలిపిన ఘనత కూడా పవన్‌కు దక్కుతుంది.బడుగు ప్రజల ఆరోగ్య సమస్యల మీద, సురక్షిత మంచినీటి సదుపాయం కోసం ప్రజాక్షేత్రం పోరాటం చేయడం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం ద్వారా పార్టీ ఉనికిని కాపాడగలిగారు. దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులుగా లేదా మంత్రులుగా పదవులు నిర్వహిస్తున్న నేతలలో అత్యధికులు రాజకీయ వారసత్వంతో వచ్చినవారే.ఇతరులతోపోల్చుకుంటే రాజకీయ వారసత్వంఅంటే ముఖ్యమంత్రులు, మంత్రుల కొడుకులకి రాజకీయ ప్రవేశం సులభంగా జరుగుతుంది. ఉత్తరప్రదేశ్‌లో యాదవ్ కానీ, ఆంధ్రాలో జగన్ మోహన్‌రెడ్డి, తమిళనాడులో స్టాలిన్ వంటి నేతల తండ్రులు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులుగా పనిచేశారు. కానీ పవన్ కళ్యాణ్‌కు ఎటువంటి రాజకీయ వారసత్వంలేదు. కానీ నేడు పార్టీ మధ్య పొత్తుకుదర్చడంలో కీలకపాత్ర వహించే స్థాయికి స్వయం కృషితో తన ఇమేజ్‌ను పెంచుకున్నారు. ●

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంచే ఎన్నికలేనా?



యేచన్ చంద్రశేఖర్

భారత్, అమెరికా సహా ఈ ప్రపంచం మొత్తంలో సగం జనాభా గల 50 కంటే ఎక్కువ దేశాలలో 2024లో ఎన్నికలు జరగబోతుండడం విశేషం. భారత ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి అర్హులైన నమోదిత ఓటర్ల సంఖ్య 89.6 కోట్లు కాగా, జనవరి 1, 2024 నాటికి ఆ సంఖ్య 96.88 కోట్లకు చేరుకుంది. మార్చి 10, 2024 నాటికి మొత్తం నమోదిత ఓటర్లలో 81,87,999 మంది 85 సంవత్సరాలు పైబడిన వయోజనులు కాగా 2,18,442 మంది 100 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉండడం విశేషం. లోక్‌సభకు 2019లో జరిగిన ఎన్నికలలో యువతరం, విద్యావంతులు, మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతోపాటు పోటీ చేయడం కూడా విశేషం. తత్ఫలితంగా ఈసారి లోక్‌సభలో మహిళా పార్లమెంటేరియన్ల సంఖ్యాబలం 15 శాతానికి పెరిగింది. ఈ ఎన్నికలలో మొత్తం 543 స్థానాలకుగాను దాదాపు 8వేలమంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ 303 స్థానాలు గెలుచుకుంది. భారతదేశ చరిత్రలో అత్యధికంగా ఈ సార్వత్రిక ఎన్నికలలో 67.4 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాక మొట్టమొదటిసారిగా స్త్రీ, పురుష ఓటర్ల నిష్పత్తి దాదాపు సమానమయింది. 17వ లోక్‌సభను భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. 17వ లోక్‌సభగతంతో పోలిస్తే అతి తక్కువ సంఖ్యలో 274 సార్లు సమావేశమైనప్పటికీ సభ్యుల హాజరు, ప్రశ్నోత్తరాల సమయం, శాసనసభ కార్యకలాపాల పరంగా చెప్పుకోదగ్గ పరిణతి సాధించింది. ప్రత్యేకించి ఈ లోక్‌సభలో సగానికిపైగా సభ్యుల వయస్సు 60 ఏళ్ల కంటే తక్కువ కావడంతోపాటు మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతం మంది మహిళా ప్రతినిధులు కావడం మహిళా సాధికారత కోణంలో హర్షించదగ్గ పరిణామం. కొవిడ్-19 మహమ్మారి వంటి సవాళ్లు ఉన్నప్పటికీ 17వ లోక్‌సభలో సభ్యుల హాజరు 79 శాతానికి చేరుకోవడం



సంతోషదాయకమైన విషయం. ప్రత్యేకించి 2019, 2023 సమావేశాలలో సభ్యులు అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ అత్యధిక సంఖ్యలో హాజరు కావడం గమనార్హం. మొత్తం సభ్యులలో 277 మంది మొదటిసారి లోక్‌సభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు కావడం మరో విశేషం. మహారాష్ట్ర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిలు సగటున ప్రతి ఒక్కరు దాదాపు 370 ప్రశ్నలు సంధించగా 60 ఏళ్లలోపు ప్రజా ప్రతినిధులు, సీనియర్ సభ్యుల కంటే ఎక్కువ ప్రశ్నలు సంధించి తమ ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుకున్నారు. భారత్‌లో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్య చరిత్రలో నిర్వహింపబడుతున్న అతిపెద్దవిగా అభివర్ణించవచ్చు. ఈ ఎన్నికలు అమెరికాను మించిపోవడమే కాదు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 90 కోట్ల అర్హులైన ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు 8.7 బిలియన్ల అమెరికా డాలర్లను వెచ్చించారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ ఎన్నికలలో 673 పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 8,054 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఓట్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 3,100 కోట్ల విలువగల మద్యం, నగదు, బంగారం, మత్తుపదార్థాలు వగైరాలను ఎన్నికల సంఘం జప్తు చేయడం విస్మయం కలిగిస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న 30 సంవత్సరాల లోపు యువత దేశాభివృద్ధి కోసం నైరాశ్యం వీడి నడుం బిగించి తాము చైతన్యవంతులై ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి చట్టసభలలో అర్థవంతమైన చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగేలా చూసి ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన సుపరిపాలనను అందించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మొదటిసారి 17వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 277 సభ్యుల ద్వారా ఈ అంశానికి బలం చేకూరినట్లయింది. ఇదే స్ఫూర్తితో 2024 లోక్‌సభ ఎన్నికలలో కూడా సమాజ శ్రేయస్సును దేశాభివృద్ధిని కాంక్షించే విద్యావంతులైన యువకులు, సచ్ఛీలురు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచవ్యాప్తంగా 1960 దశకం చివరి వరకు 77 శాతం పైగా పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 2010 తర్వాత సగటుఓటింగ్ శాతం 67 కంటే తక్కువకు చేరడం గమనార్హం. ఓటర్లను నాయకులు తమ అందలానికి ఎక్కించే సాధనాలుగా కాక ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవచూపి వారికి మానసికంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే ఓటర్లలో ఉదాసీనత తగ్గి నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లడంతోపాటు ఓటింగ్ శాతంలో వృద్ధినమోదవుతుంది. ●

# ప్రజావాక్కు



### భగభగ మండే వేసవి

ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాన్ని బట్టి చూస్తే ఈ వేసవి మూడు నెలలు మండుతున్న కుంపటే అనే విషయం మనకు బాగా తేటతెల్లమవుతున్నది. ఈ అమూల్యమైన అంశాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ వారు సైతం వెల్లడిచేశారు. అంతేకాదు ఈ యేడాదే ఎల్‌నినో ప్రభావం వల్ల పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు వేడెక్కడంతోపాటు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులవల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగనున్నాయని డబ్ల్యూఎంఓ హెచ్చరించిన నేపథ్యంలో యావత్తు మానవాళి ఈ మండు వేసవిలో ఆహారపు అలవాట్లలో తగు జాగ్రత్తలు పాటించడంతోపాటు బయటకు వెళ్లినప్పుడు మనచర్మం దెబ్బతినకుండాకూలింగ్ గ్లాసెస్ పెట్టుకోవడం, ఎండకొడ కొట్టకుండా, సూర్యకిరణాలు మన మీద నేరుగా పడకుండా మనశిరస్సు పై ఏదేని క్యాప్‌ను ధరించడం, గొడుగును ఉపయోగించడం తప్పనిసరి చేసుకుంటేనే మన ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### పెద్దపీటవేయాలి

దేశ జనాభాలో తెలుగు మాట్లాడేవారు 1971 నాటికి 8.16 శాతంఉంటే, నాలుగుదశాబ్దాల్లో 6.7 శాతానికి పడిపోయారు. పతనవేగం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆంగ్లంలో చదివితేనే తమ పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్న భావన తల్లిదండ్రుల్లో బలంగా ఉండటం వల్ల అమ్మభాషను పాఠశాల గుమ్మంలోనే వదిలిపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దురవస్థ పోవాలంటే ప్రభుత్వాలే మాతృభాషా వినియోగానికి విశేష ప్రాధాన్యం కల్పించి, ప్రభుత్వ నియామకాల్లో అమ్మభాషను మాధ్యమంగా విద్యను అభ్యసించిన వారికే పెద్ద పీట వేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

చాలాచోట్ల రోడ్లు బాగాదెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి.దెబ్బతిన్న రోడ్లవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలకనగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికి తోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టునుండి వెలువడుతున్న కాలుష్యంగాజువాక,మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగా కమ్మేయడంవలన ప్రజలు అనేకవ్యాధుల బారినపడుతున్నారు.అనేక గ్రామాలను,అనకాపల్లి,భీమిలి మున్సిపాలిటీలను విశాఖపట్నంలో విలీనం చేసి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అయితే దానికి తగ్గట్టుగా మౌలికవసతుల కల్పన మెరుగుపడలేదు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఉపాధికై పొట్ట చేత పట్టుకుని విశాఖకు వలసలు వస్తున్న పేద ప్రజలకు గృహవసతి పెద్ద సమస్య గా మారింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గురుకుల లెక్చరర్ పోస్టులు భర్తీ ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ గురుకులాలలో తొమ్మిదివేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం ఫలితాలను విడుదల చేసింది. కేవలం వికలాంగుల డిగ్రీ లెక్చరర్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులకు ఎంపికైన వికలాంగుల ఫలితాలను నిలిపివేయడం జరిగింది.కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను విడుదల చేయాలి. నియామకాలు తర్వాత చేసినా సరిపోతుంది.వికలాంగులు ప్రతిరోజూ ఎదురుచూస్తున్నారు. అన్ని రకాల ఫలితాలు ఇచ్చి కేవలం వికలాంగుల ఫలితాలను మాత్రమే నిలిపివేయడం జరిగింది. ఫలితాలను వెంటనే విడుదల చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### దేనికీ గ్యారంటీ లేదు

విదేశాల్లో ఉన్న బ్లాక్‌మనీ ఇండియాకి తెప్పించి ఆ మనీని పేదల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామని అన్నారు. ఆపనులు ఇంతవరకు జరగలేదు. ఎపికి పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మోసం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని కొన్ని సంవత్సరాల క్రితం మాట ఇచ్చారు. కానీ మాటను నిలబెట్టుకోలేకపోయారు. కొన్నికులాల వారికి రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేశారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కలిగించి మొండిచేయి చూపించారు.


-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాంగ్రెస్ రెబెల్స్‌కు హిమాచల్ ఉప ఎన్నికల్లో బిజెపి టికెట్లు

## ఆరు స్థానాలకు ఉప ఎన్నిక: చీఫ్ ఎలక్టోరల్ అధికారి



**సిమ్లా, మార్చి 26:** లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలే ఇపుడు బిజెపి అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. జూన్ ఒకటవ తేదీ జరిగే పోలింగ్‌లో ఈ ఆరు స్థానాలకు ఉప ఎన్నిక జరుగుతుందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి మనీష్‌గార్గ్ వెల్లడించారు. హిమాచల్‌లో నాలుగు లోక్‌సభ స్థానాలున్నాయి. హామీ ర్‌పూర్, మండి,సిమ్లా, కాంగ్రాస్థానాలకు లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి 2019లో ఈ నాలుగు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌సతీమణి ప్రతిభాసింగ్ తర్వాతజరిగిన ఉప ఎన్నికలో బిజెపినుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుచుకున్నారు. 2021లో జరిగిన ఈ ఉప ఎన్నికలో మాజీ సీఎం సతీమణి గెలుచుకున్నారు. నాటి ఎంపి రామ్‌స్వరూప్‌శర్మ చనిపోవడంతో ఆయన స్థానం భర్తీకోసం ఉప ఎన్నిక నిర్వహించారు. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఎమెల్యేలు ఆరుగురికీ టికెట్లు ఇచ్చింది. హమీర్‌పూం స్థానంనుంచి కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ పోటీలో ఉన్నారు. నాలుగుసార్లు ఈస్థానంనుంచి ఆయన పోటీచేసి గెలిచారు. 2008లో వచ్చిన ఉప ఎన్నికతో సహా అన్నింటా కేంద్ర మంత్రి గెలవడం విశేషం. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోవిస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖుప్రాతినిధ్యం వహిస్తున్న నాదౌన్ ణియోజకవర్గం కూడా ఆయన పరిధిలోనే ఉంది. అలాగే డిప్యూటి సిఎం ముకేష్ అగ్నిహోత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హారోలి కూడా కేంద్ర మంత్రి లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అయితే తిరుగుబాటుచేసిన ఆరుగురిలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసింది. హమీర్‌పూర్ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలే వీరంతా. సిమ్లానుంచి బిజెపి మళ్లీ ప్రస్తుత ఎంపి సురేష్ కశ్యప్‌పై నమ్మకం పెంచుకుంది. ప్రతిపక్ష నాయకుడు మాజీ సిఎం జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ మండి, కాంగ్రా లోక్‌సభస్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. అప్పుడు సమీకరణలు మరింతగా బిజెపికి సానుకూలం అవుతాయని ఆయన అంచనా వేసారు. కాంగ్రెస్‌పార్టీపరంగా చూస్తే ఇపుడు అంతర్గత సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. లోక్‌సభ స్థానాలకు ఇప్పటికీ పేర్లు ప్రకటించలేదు. అలాగే ఆరు అసెంబ్లీ స్థానాల్లో కూడా అభ్యర్థులనుప్రకటించాలి. ధర్మశాల, సుజాన్‌పూర్, లాహౌల్, స్పిటి, బర్సార్, గాగ్రెట్, కుత్లేహార్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. సుధీర్‌శర్మ, రాజేంద్రరాణా, రవిఠాకూర్, దేవేందర్ భుట్టో, ఇంద్రదత్ లఖన్‌పాల్,చైతన్య శర్మలు అనర్హత వేటు పడటంతో వీటికి ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధిలో పార్టీ విప్‌ను ధిక్కరించిన ప్రజాప్రతినిధులపై వేటు వేసే అవకాశం ఉంది. విప్ ఆదేశాలను ధిక్కరించి అధికార పార్టీకి కాకుండా విపక్షాలకు ఓటువేస్తే వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకుంటారు. అంతకుముందు ఈఎమ్మెల్యేలంతా కూడా రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటువేసారు. దీనితో వారిపై అనర్హత వేటుపడింది. ఇపుడు సభలో మొత్తం సభ్యుల సంఖ్య 68 నుంచి 62కు పడిపోయింది. ఈ సంఖానయబలంలో అధికార కాంగ్రెస్ పార్టీ 40 నుంచి 34కి చేరింది. అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు బిజెపి టికెట్లు ఇస్తుందా అన్న అంశంపై మాజీ సీఎం జైరామ్‌ఠాకూర్‌మాట్లాడుతూ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని దాటవదేసారు. ఆరుగురు కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు తమ అనర్హత వేటుపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. వీరి పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాల బెంచ్ విచారిస్తుంది. వీరి పిటిషన్‌లో ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా, రాష్ట్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హర్‌షవర్ధన్ చౌహాన్ మరికొందరిని ప్రతివాదులుగా చేర్చారు. సహజన్యాయ సూత్రాలకు విరుద్ధంగా స్పీకర్ వ్యవహరించారని, తమకు వివరణ ఇచ్చేందుకు అవకాశం కూడా ఇవ్వకుండా వేటువేసారని వాదించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా సరే తన పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామాచేయవచ్చు. కానీ సభలో వోటింగ్‌కు హాజరుకాకపోవడం, వోటింగ్ అధికార పార్టీకి విరుద్ధంగా వేయడం వంటివే కాకుండా ఆతడు ప్రాతినిధ్యం వహించే పార్టీ ఇచ్చిన మార్గదర్శకాలకు తిలోదకాలిస్తే ఆ ప్రజాప్రతినిధిపై క్రమశిక్షణ వేటు వేసే అవకాశం ఉంది.

# ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశం



**న్యూఢిల్లీ, మార్చి 26:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్నారు. అయితే అక్కడి నుంచే ఆయన పాలన సాగిస్తుండడం చర్చనీయాంశమైంది. కస్టడీ నుంచి ఆయన ఇచ్చిన ఆదేశాలపై ఈడీ దర్యాప్తు చేపట్టగా, ఇదే సమయంలో తాజాగా సిఎం మరోసారి ఉత్తర్వులు జారీచేయడం విశేషం. మంగళవారం ఉదయం లాకప్ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశాలు జారీచేసినట్లు ఆప్ నేత, ఢిల్లీ ఆరోగ్యమంత్రి సౌరభ్ భగద్వాజ్ వెల్లడించారు. మొహల్లా క్లినిక్‌లలో ఉచిత ఔషధాల కొరత ఉండకుండా చూసుకోవాలని సిఎం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆరోగ్య మంత్రి తెలిపారు. 'కస్టడీలో ఉన్నప్పటికీ సిఎం ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నారు' అని పేర్కొన్నారు. ఇటీవల ఆయన నీటి సమస్య నివారణ కోసం సహచర మంత్రి ఆతిశీకి నోట్ ద్వారా ఉత్తర్వులిచ్చిన విషయం విదితమే. దీన్ని ఈడీ తీవ్రంగా పరిగణించింది. కస్టడీ సమయంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న కేజ్రీవాల్‌కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని దర్యాప్తు సంస్థ చెబుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకొనేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై అతిశీని ప్రశ్నించే అవకాశముందు. ఇదిలా ఉండగా, కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలను తీవ్రం చేసింది. మంగళవారం ప్రధాని మోడీ నివాసం ముట్టడికి పిలుపునిచ్చింది. దీనికి అనుమతి ఇవ్వని పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. పిఎం నివాసానికి వెళ్లే రహదారుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ గురువారం మార్చి 28 వరకు కోర్టు ఆయనకు కస్టడీ విధించింది.

# ప్రపంచ కుబేరుల్లో ట్రంప్

## భారీ జరిమానా విధింపులో కోర్టులో ఊరట



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కాలం ఒక్కసారిగా కలిసొచ్చింది. ఆయనకు భారీ జరిమానా విధింపు విషయంలో హైకోర్టులో ఊరట లభించింది. అదే సమయంలో కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆయన కంపెనీ డీల్ ఒకటి పూర్తయింది. ఫలితంగా ఆయన ఆస్తుల విలువ భారీగా పెరిగింది. దీంతో బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లోని తొలి 500మంది సంపన్నుల జాబితాలో ఆయన స్థానం దక్కించుకొన్నారు. తాజాగా అంచనాల ప్రకారం ట్రంప్ సంపద విలువ 4 బిలియన్ డాలర్లు అంటే రూ.33వేల కోట్లు పెరిగి 6.5 బిలియన్ డాలర్లకు చేరింది. తన సంపద గురించి గతంలో అసత్యాలు చెప్పిన కేసులో దిగువ కోర్టు విధించిన రూ.3,788 కోట్ల భారీ జరిమానాను నిలిపివేయాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ అప్పీల్స్ కోర్టును ఇటీవల ఆశ్రయించారు. అయితే దిగువ కోర్టు ఉత్తర్వు అమలు కాకుండా నిలిపివేయడానికి అప్పీల్స్ న్యాయస్థానం ఓ షరతు విధించింది. పది రోజుల్లో రూ.1,460 కోట్లను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని జమ చేసినట్లయితే రూ.3,788 కోట్లను వసూలు చేయకుండా నిలుపుదల ఉత్తర్వులు జారీచేస్తామని తెలిపింది. అదే సమయంలో ట్రంప్‌నకు చెందిన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' సంస్థ డిజిటల్ వరల్డ్ అక్విజేషన్ కార్ప్‌తో విలీనం ప్రక్రియ పూర్తయింది. ఇది దాదాపు 29 నెలలుగా సాగుతూ వస్తోంది. మార్కెట్లో డిడబ్ల్యూఎసి షేర్లు ఒకేసారి 35శాతానికిపైగా ర్యాలీ చేశాయి. దీంతో ట్రంప్ సంపద కూడా భారీగా పెరిగి 6.5బిలియన్ డాలర్లకు చేరినట్లు సిఎన్‌బిసి పేర్కొంది.

# లడక్ రాష్ట్ర హోదాకోసం 21 రోజులుగా నిరవధిక దీక్ష!

## ఉప్పుకలిపిన మంచినీరే ఆహారంగా సోనమ్ వాంగ్ఛుక్ నిరసన





**శ్రీనగర్, మార్చి 26:** హిమాలయన్‌పర్వతశ్రేణుల్లోని కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న లడక్‌కు వెంటనే రాష్ట్రహోదా కల్పించి రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్షచేస్తున్న నాయకుడు సోనమ్‌వాంగ్ఛుక్ దీక్ష నేటికి 21 రోజులకు చేరింది. తాను ఇప్పటివరకూ 21రోజులనుంచి చేస్తున్నానని, కేవలం మంచినీరు, ఉప్పు కలిపిన నీటితోనే కొనసాగిస్తున్నట్లు వాంగ్ఛుక్ చెప్పారు. అంతేకాకుండా తనతోపాటు మరో 350 మందికిపైగా దీక్షకు మద్దతిస్తూ వారుసైతం నిరాహార దీక్షల్లో పాల్గొంటున్నారని, కేంద్రం తక్షణమే స్పందించి తమ హక్కులను పరిరక్షించి రాష్ట్రహోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు మైనస్‌పది డిగ్రీలసెల్సియస్‌కు పడిపోయినా తాము దీక్షలు ఆపడం లేదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాష్ట్రహోదా కల్పించాలని వాంగ్ఛుక్ కోరారు. కేవలం రాజకీయ నాయకులుగా కాకుండా నిపుణులైన దౌత్యవేత్తలుగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు తమ సమస్యను పరిశీలించి అర్థంచేసుకోవాలని ఆయన కోరారు. దూరదృష్టితో వ్యవహరించాలనికూడా ఆయన సూచించారు. ఈసారి లడక్‌ప్రజలు కూడా ఎంతో ఆలోచించి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని దేశ పరిస్థితులను పరిగణనలోనికి తీసకుని ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో ఒకే ఒక్క లోక్‌సభ స్థానం ఉంది. మే 20వ తేదీ పోలింగ్ నిర్వహిస్తారు. ఈనెల 6వ తేదీనుంచే వాంగ్ఛుక్ నిరవధిక దీక్షనుప్రారంభించారు. కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, లడక్ ఉద్యమప్రతినిధులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సోనమ్ నిరవధిక దీక్షకు పూనుకున్నారు. లేహ్, కార్గిల్ రెండు జిల్లాలోపరిధిలో లడక్ ఉంటుంది. జమ్ముకాశ్మీర్ ప్రత్యేకప్రతిపత్తిని రద్దుచేసి 370వ అధికరణాన్ని రద్దుచేసిన కేంద్రం ఈప్రాంతాన్ని అసెంబ్లీలేని కేంద్రపాలితప్రాంతంగా ప్రకటించింది. లెఫ్టినెంట్‌గవర్నర్ పాలనకిందకు వస్తుంది. లేహ్‌ప్రాంతం మొత్తం బౌద్ధుల ప్రభావం ఎక్కువ ఉంటుంది. అలాగే కార్గిల్‌లో ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. ఈ రెండుప్రాంతాలు కూడా లేహ్, కార్గ్ డెమొక్రటిక్ అలయన్స్ ఆధ్వర్యంలో రాష్ట్రహోదాకు ఉద్యమం ప్రారంభించాయి. అలాగే ఈప్రాంతంలో ఎక్కువగా ఉన్న గిరిజనుల హక్కులను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని వాంగ్ఛుక్ డిమాండ్ చేస్తున్నారు. ఈరెండుప్రాంతాల్లో రాష్ట్రహోదా కోసం నిరాహార దీక్షలు నిరసనలు పెరిగాయి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్; కార్గిల్ స్వయం ప్రతిపత్తి హిమాలయ మండలి కౌన్సిలర్లు కూడా ఈ దీక్షల్లో పాల్గొంటున్నారు. మేం మా హక్కులకోసం మాత్రమే పోరాడుతున్నామని, మా సమిష్టిపోరాటం ఆగదని, రాజ్యాంగంలో ఆరో షెడ్యూలులో చేర్చేంతవరకూ కొనసాగుతుందని కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ నాయకుడు సజ్జద్ కార్గిల్‌చెప్పారు.

# బిజెపిలో చేరనున్న అసోం పిసిసి చీఫ్!

### సిఎం హిమంతబిశ్వశర్మ సంచలనం



**గువాహతి, మార్చి 26:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా బిజెపిలో చేరేందుకు సిద్ధం అవుతున్నారని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ స్వయంగా ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలోనే పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా కాషాయం పార్టీలోచేరతారని చెపుతున్నారు. అయితే బోరా మాత్రం ముఖ్యమంత్రి ప్రకటనను తీవ్రంగా ఖండించారు. శర్మ మైండ్‌గేమ్స్ ఆడుతున్నారని, వాస్తవ సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి తప్పుడుప్రకటనలు ఇస్తున్నారని ఆరోపించారు. అయితే హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ శతాధిక వర్ష పార్టీ బిజెపికి ఫిక్సెడ్ డిపాజిట్ లాంటిదనం, బిజెపికి అవసరం అయినప్పుడల్లా సభ్యులను విత్‌డ్రా చేసుకుంటూ వస్తుందని అన్నారు. జనవరి లేదా ఫిబ్రవరి వచ్చే ఏడాదిలో భూపేన్‌బోరా తమ బిజెపిలో చేరతారని, ఆయన కోసం రెండు నియోజకవర్గాలను కూడా సిద్ధంచేసామని అన్నారు. అయితే ఆ రెండింటిపేర్లు ఇపుడు చెప్పలేనన్నారు. బిజెపిసోనిత్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి రంజిత్ దత్తా నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తమకు ఫిక్సెడ్ డిపాజిట్ లాంటిదని, ఎప్పుడు అవసరం అయినా వారినుంచి తాము సభ్యులను తెచ్చుకుంటామని అన్నారు. ఎవరో కొందరు మాత్రం మినహాయిస్తే మిగిలినవారంతా తమ వారేనని బిజెపి సీఎం ఛలోక్తులు విసిరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే రాహుల్‌కు ఓటు వేసినట్లని, బిజెపికి ఓటువేసే ప్రధాని మోడీకి ఓటు వేసినట్లని హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎవరైతే మోడీని ప్రేమిస్తారో, భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకు కృషిచేస్తారో వారు బిజెపికి ఓటువేస్తారని అన్నారు. రాహుల్ గాంధీ భవిష్యత్తు చీకటి అవుతున్నదని, ఆయన అనుయాయుల భవిష్యత్తుకూడా చీకటి మయం అవుతున్నదన్నారు. సోనిత్‌ఫూర్‌లోని కాంగ్రెస్ అభ్యర్థికూడా బిజెపిలో చేరిపోతారని ఆయన జోస్యం చెప్పారు. మొత్తం 14 స్థానాల్లో బిజెపి 11 స్థానాల్లోపోటీచేస్తోంది. రెండుసీట్లు ఎజిపి, మరోటి యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్‌కు కేటాయించింది. ప్రస్తుత లోక్‌సభలో బిజెపికి అస్సాంనుండి తొమ్మిది మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలు మాత్రం ఎవ్వరూ ఎంపిక కాలేదు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, ఐదుగురు చైనీయుల మృతి

**ఇస్లామాబాద్, మార్చి 26:** పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్‌లో చోటు చేసుకున్న ఈ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో ఐదుగురు చైనా జాతీయులు ఉన్నారు. ఇస్లామాబాద్ నుంచి దసు ప్రాంతంలోని తమ క్యాంపునకు చైనా ఇంజనీర్ల బృందం వెళుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పంక్తుంక్వా ప్రావిన్స్‌లోని బ్రిషమ్ తెహ్సిల్ వద్ద చైనా ఇంజనీర్ల కాన్వాయ్ వెళుతుండగా, ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నిండి వాహనంతో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఐదుగురు చైనా ఇంజనీర్లు, వారి వాహనంగా ఉన్న ఓ పాకిస్తానీ జాతీయుడు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా పేలుడు ధాటికి చైనా ఇంజనీర్ల వాహనం రోడ్డుపై నుంచి పక్కనే ఓ గోతిలో ఎగిరిపడిందని, అనంతరం మంటల్లో చిక్కుకుందని పోలీసులు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్తాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చూఇనా పౌరులు మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ వ్యతిరేక శక్తులు ఎన్నటికీ పాకిస్తాన్–చైనా స్నేహాన్ని దెబ్బ తీయలేవని జర్దారీ ఉద్ఘాటించారు. ఈ ఆత్మాహుతి దాడి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన చేయలేదు.

# ఇప్పటికిప్పుడు అసాంజేను అప్పగించలేం..

### వికిలీక్స్ వ్యవస్థాపకుడి కేసు విచారణలో లండన్ సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,మార్చి 26:** అమెరికా రక్షణరంగ రహస్యాలను లీక్‌చేసిన వికీలీక్స్ అధినేత జులియన్ అస్సాంజేను ఇప్పటికిప్పుడు అప్పగించలేమని బ్రిటన్ కోర్టులు ప్రకటించాయి. వికీలీక్స్ వ్యవస్థాపకుడు అస్సాంజేకు యుకె కోర్టు తన అప్పగింతపై అప్పీలుకు అవకాశం ఇచ్చింది. అమెరికా గత కొంతకాలంగా అసాంజేను తమకు అప్పగించాలని బ్రిటన్‌పై ఒత్తిడి తెస్తోంది. లండన్‌లోని రాయల్‌కోర్ట్స్ ఆఫ్ జస్టిస్ తన విచారణలో అసాంజేకు అప్పీలుచేసుకునే అవకాశం ఉందని, కొత్త విచారణ చేయాల్సి ఉంటుందని, అమెరికా అందుకు సంబంధించి సంతృప్తికరమైన హామీలు ఇచ్చేంతవరకూ కూడా అస్సాంజేకు అప్పీలు చేసుకనే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా అస్సాంజే చేసిన అప్పీలును కూడా సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. మే 20వ తేదీ జరిగే విచారణలో అమెరికా ఇచ్చిన హామీలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలన చేస్తామని కోర్టు ప్రకటించింది. అందువల్ల ఆయనకు అప్పీలుచేసుకనే అనుమతి ఇచ్చామని ప్రకటించింది. దీనితో ఇప్పటికిప్పుడు అస్సాంజేను అమెరికాకు అప్పగించాల్సిన అవసరం లేదని కోర్టు ప్రకటించింది. అంతేకాకుండా అమెరికాకు మూడు వారాలు గడువు ఇస్తూ సంతృప్తికరమైన హామీలు ఇవ్వాలని సూచించింది. అమెరికా రాజ్యాంగంలోని మొట్టమొదటి అధికరణ సవరణను కూడా ఉటంకిస్తూ ఆతని జాతీయత ఆధారంగా విచారణచేయడం వీలు కాదని అమెరికా పౌరుడిగా ఆయనకు ఎలాంటి మరణశిక్షలు విధించే అవకాశం లేదు. ఇలాంటి హామీలు ఇవ్వనిపక్షంలో అస్సాంజేను నేరస్తునిగా అప్పగించలేమని యుకె కోర్టు ప్రకటించింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యంత రహస్య పత్రాలను వికీలీక్స్ బహిర్గతంచేయడం దేశద్రోహం కిందకు వస్తుందని వాదించింది. దౌత్యపరమైన కీలక పత్రాలు, మిలిటరీ పత్రాలను బహిర్గతం చేయడం చట్టరీత్యా శిక్షార్హుడని పేర్కొంటున్నది. అయితే అస్సాంజే తానేమీ తప్పులుచేయలేదని తనపై రాజకీయంగా కక్షసాధింపునకు దిగుతున్నారని చెపుతున్నారు.

వికీలీక్స్ 2010లో అంత ర్జాతీయంగా సంచలనాలను నమోదుచేసింది. 2007 యుఎస్ హెలికాప్టర్ దాడిలో ఇద్దరు రాయిటర్స్ వార్తాసిబ్బంది మరికొందరు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో చనిపోయిన సంఘటన కీలక అంశాలను బహిర్గతంచేసింది. దీనితో ఆగకుండా వందలాది అత్యంత రహస్య పత్రాలను కూడా లీక్‌చేసి వాషింగ్టన్ పాలకులకు నిద్రలేకుండాచేసింది. ఇదిలా ఉంటే అస్సాంజేను విడుదలచేయాలని వందలాదిమంది నిరసనకారులు లండన్‌లోని రాయల్‌కోర్టులవద్ద ప్రదర్శన చేసారు. నేటి నిర్ణయం ఎంతో ప్రయోజనకరం అవుతుందని అసాంజే సతీమణి స్టెల్లా అసాంజే పేర్కొన్నారు. అనారోగ్యతీవ్రత కారణంగా అస్సాంజే గత ఫిబ్రవరిలో జరిగిన రెండు సార్లు విచారణకు హాజరుకాలేదు.

# వరుణ్ గాంధీని పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ, మార్చి 26:** బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. బేజేపీ ఆయనకు ఫిలిబిత్ నుంచి టిక్కెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో ఉత్తర ప్రదేశ్ మంత్రి జితిన్ ప్రసాద్‌కు టిక్కెట్ కేటాయించింది. వరుణ్ గాంధీ కొన్నాళ్లుగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. దీంతో ఆయనకు బీజేపీ టిక్కెట్ దక్కలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మంగళవారం మాట్లాడుతూ వరుణ్ గాంధీ వస్తే తాము స్వాగతిస్తామన్నారు. ఆయన మూలాలు గాంధీ కుటుంబంతో ముడిపడి ఉండటం వల్లే బీజేపీ టిక్కెట్ నిరాకరించారు. 'వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లోకి రావాలి. అప్పుడు మేం ఎంతో ఆనందిస్తాం. అతను చదువుకున్న వ్యక్తి. అలాగే క్లీన్ ఇమేజ్ ఉంది. కానీ గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి బీజేపీ టిక్కెట్ నిరాకరించింది.అందుకే అతను రావాలని నేను భావిస్తున్నాన్ను అని అధిర్ రంజన్ అన్నారు. ఫిలిబిత్ నుంచి వరుణ్‌గాంధీ 2009, 2019లో విజయం సాధించారు.ఆయన రెండుసార్లు బీజేపీ నుంచే గెలిచారు. 1989లో మేనకా గాంధీ జనతాదళ్ నుంచి గెలిచారు.1991లో ఇక్కడ బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. ఆ తర్వాత 2004లో 2014లో మేనకాగాంధీ ఇక్కడి నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి గెలిచారు.

# సందేశ్‌కాలి బాధితురాలికి బెంగాల్ బసీర్హాట్ బిజెపి టికెట్

### అభ్యర్థి రేఖాపాత్రాతో సంభాషించిన ప్రధాని మోడీ



**బసీర్హాట్,(బెంగాల్):** సందేశ్‌కాలి అల్లర్ల బాధితురాలికి బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చి పోటీకి దించింది. అంతేకాకుండాప్రధాని నరేంద్రమోడీ ఆమెతో నేరుగా సంభాషించి ఎన్నికల ఏర్పాట్లు ఎలా చేసుకుంటున్నారని సమీక్షించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. బెంగాల్‌లోని సందేశ్‌కాలి అల్లర్లకు సంబంధించి టిఎంసి నాయకుడు షేక్‌షాజహాన్‌కు పెట్టని కోటగా ఉంది. అలాంటి టిఎంసి సీనియర్‌ను జైలుకు పంపించిన ఘనత మీ సందేశ్‌కాలి బాధితులకే దక్కిందని, మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎవ్వరికీ భయపడకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. 2011నుంచి తాము ఇక్కడ ఓటు వేసుకునేస్థితిలో లేమని, అందువల్లనే ఈసారి మా ఓటుహక్కు వినియోగించకునేందుకు సరైన సెక్యూరిటీని ఇవ్వాలని ఆమె మోడీని కోరింది. రేఖాపాత్ర అనే సందేశ్‌కాలి బాధితురాలిని ప్రధానిమోడీ మీరు శక్తిస్వరూపమని సంభోధించారు. మాకు ప్రజలనుంచి మద్దతు ఉందని తాము కచ్చితంగా గెలుస్తామని రేఖాపాత్రా ధీమా వ్యక్తంచేసింది. మేం వెనుకబడిన తరగతులకు చెందినవారమని, నాభర్త చెన్నైలో పనిచేసానతరని, ఈప్రాంత ప్రజలకు ఎంతోకొంత మేలుచేయాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో పోటీకి అంగీకరించానని ఆమె మోడీకి వివరించింది. తాను పోటీచేస్తున్నట్లు తెలియగానే టిఎంసికి చెందిన కొందరు మహిళలు వచ్చి బెదిరించారని, అయితే ఆ తర్వాత వారంతా మళ్లీ టిఎంసి నేతల సూచనలమేరకే తాము వచ్చామని, మాకు ఎలాంటి శతృత్వం లేదని చెప్పారన్నారు. మేం ఎవ్వరికోసం అయినా పనిచేస్తామని రేఖాపాత్ర మోడీకి వివరించింది. రేఖాపాత్రకు బిజెపి టికెట్ ఇవ్వడంపై సందేశ్‌కాలిప్రజల స్పందన ఏమిటనిమోడీ ఆరాతీసారు. దీనిపై ఆమె స్పందిస్తూ మీరు మాకు మరో దేవుడని, మీరే మాకు రాముడని చెపుతూ మీ అండ ఉన్నంతకాలం మేం సందేశ్‌కాలి ప్రగతికి కృషిచేస్తామని చెప్పింది. దీనిపై మోడీ స్పందిస్తూ మీరు శక్తి స్వరూప అని ఎంతో శక్తివంతమైనా వారిని మీరు జైలుకు పంపించగలిగారని, మనం సమిష్టిగా మహిళలగౌరవం కోసం పోరాడదామని పిలుపునిచ్చారు. కేవలం బసీర్హాట్‌లోనే కాకుండా బెంగాల్‌మొత్తం మీకృషి అవసరమని మోడీ సూచించారు. ఈవిషయంలో నేను మీకు పూర్తి అండగా ఉంటానని ప్రధాని మోడీ ఆమెకు భరోసా ఇచ్చారు. టిఎంసి ప్రభుత్వం వల్ల ప్రజలు అసహనంగా ఉన్నారని, సందేశ్‌కాలి మహిళలు తమ వాణిని వినిపిస్తున్నారంటే మామూలు విషయం కాదని, బెంగాల్‌లోని నారీశక్తి ఈసారి మమ్మల్ని దీవిస్తుందని ప్రధానిమోడీ ఆమెకు అభయం ఇచ్చారు. సందేశ్‌కాలి నివాసితులపై భూ ఆక్రమణలు, దోపిడీ, లైంగిక వేధింపులు వంటివి టిఎంసి నేతలనుంచి ఎక్కువ ఎదుర్కొన్నామని, ఇవే అంశాలను ఈసారి ఎన్నికల్లో ప్రస్తావించి మరీ మహి ళల మద్దతు సాధిస్తామని రేఖాపాత్ర చెప్పింది.

# ఐసియులో గ్యాంగ్‌స్టర్ ముక్తార్ అన్సారీ

## జైలులో స్లోపాయిజన్ ఇచ్చారని సోదరుడి ఫిర్యాదు



**లక్నో, మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా రాజకీయాల్లోకి వచ్చిన ప్రముఖుడు ప్రజాప్రతినిధి ముక్తార్ అన్సారి అస్వస్థతకు లోనుకావడంతో బాండా జిల్లాలోని ఆసుపత్రిలో ఐసియులో చేర్చారు. ఆయన సోదరుడు ఘాజిపూర్ ఎంపి అఫ్జల్ అన్సారి మాట్లాడుతూ తన సోదరునికి జైలులో విషపదార్థాలు ఇచ్చారని, క్రమేపీ విషం చొచ్చుకునిపోయి మరణించేదిశగా అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఇది మూడోసారి అని అన్నారు. అయితే వైద్యులు మాత్రం ఆయనకు కడుపులో నొప్పి వచ్చిందని, మలబద్ధకం సమస్యతో ఆయనకు గ్యాస్ పేరుకుని పొట్ట ఉబ్బిపోయిందని, దీనితో నొప్పి వచ్చి మాట్లాడటంలో కొంత సమస్యలు ఎదుర్కొనట్లు చెప్పారు. బాండాలోని మెడికల్‌కళాశాల ఆసుపత్రిలో ఆయనున్న చేర్చారు. ప్రస్తుతం చికిత్స జరుగుతున్నదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి వస్తుందన్న సమస్యపై ముక్తార్ అన్సారీ ఆసుపత్రిలోచేరారన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ముక్తార్ ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే గానే ఉన్నారు. మావుసదర్ స్థానంనుంచి ఎన్నికవుతూ విచ్చన ఆయన ప్రస్తుతం జైలులో ఉన్నారు. 2005 నుంచి ఇప్పటివరకూ యూపి, పంజాబ్‌లలో అన్సారిపై 60కిపైగా క్రిమినల్‌కేసులు ఉన్నాయి. ఎనిమిదిక ఏసుల్లో ఆయనకు శిక్షపడింది. యుపిలోని వివిధకోర్టుల్లో ఈశిక్ష పడటంతో ప్రస్తుతం బాండాజైలులో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు విడుదలచేసిన మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు 66 మందిలో ముక్తార్ అన్సారీపేరు కూడా ఉంది. అన్సారీని బోగస్ ఎన్‌కౌంటర్‌లోనే పోలీసులు మట్టుబెట్టేప్రమాదం ఉందని ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆరోపించారు. ఆయన తినే ఆహారంలో విషం కలుపుతున్నారరని, 40 రోజులక్రితమే ఒకసారి ఇచ్చారని, మళ్లీ రెండోసారి గత ఏడాది మార్చిలో ఇచ్చారని ఆయన కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బారాబంకి కోర్టులో విచారణకు ముక్తార్ వర్చువల్ పద్ధతిలో హాజరయ్యారు. అప్పుడే ఆయన తరపు న్యాయవాది ఆతనికి స్లోపాయిజన్ ఇచ్చారని అందువల్లనే ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని పిటిషన్ దాఖలుచేసారు. అన్సారి కుమారుడు ఉమర్ అన్సారికూడా రంజాన్‌దీక్షలో ఉన్నా తాను 900 కిలోమీటర్ల దూరంనుంచి వచ్చినా తన తండ్రిని కలిసేందుకు అనుమతించలేదని వాపోయాడు.

# పంజాబ్‌లో ఒంటరి పోరుకు బిజెపి సిద్ధం: సునీలజాఖడ్

**చండీగఢ్, మార్చి 26:** పంజాబ్‌లో భారతీయ జనతా పార్టీ ఒంటరిపోరుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జాఖర్ తెలిపారు. 400 లోక్‌సభ స్థానాల లక్ష్యంతో వివిధపార్టీలను కలుపుకుని ముందుకు సాగుతున్న బిజెపి పంజాబ్ రాష్ట్రంలో కీలక నిర్ణయం తీసుకుంది. తప్పకుండా దేశంలో 400 స్థానాల్లో గెలుస్తామని, ఇప్పటికే ప్రధానీ మోడీ తన ధీమాను వ్యక్తం చేశారు. పంజాబ్‌లోని 13స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. 2019లో బిజెపి ఎన్ఎడితో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. కాగా 2020లో ఎస్ఎడి, బిజెపి సంబంధాలు తెగిపోయాయి. భవిష్యత్తులో కూడా ఆ పార్టీతో బిజెపి పొత్తు పెట్టుకునే అవకాశం లేదని జాఖర్ స్పష్టం చేశారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో అర్చకులపై వరుస దౌర్జన్యాలు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆగ్రహం



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎంగా జగన్ అధికారం చేపట్టింది మొదలు ఇప్పటి వరకూ ఎపి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ముఖ్యంగా బ్రాహ్మణులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ధ్వజమెత్తారు.. బ్రాహ్మణులను, అర్చకులను తుదముట్టించి హిందూ మతాన్ని నాశం చేయాలని జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆనంద్ సూర్య మండిపడ్డారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు.. జగన్ పాలనలో 200కు పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు.. దేవుళ్ల విగ్రహాలను కూలగొట్టారన్నారు. శ్రీరాముని విగ్రహం తల నరికేశారన్నారు. ఇక వెంకన్న విగ్రహం ధ్వంసం చేశారనానరు. అదేవిధంగా దుర్గమ్మ సింహాసనాలను చోరీచేశారన్నారు. అంతర్వేది రథాన్ని తగలబెట్టారన్నారు. కాకినాడ భీమేశ్వరస్వామి ఆలయంలో అర్చకునిపై వైసిపి నేత దాడి ఘటన.. జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శమని వ్యాఖ్యానించారు. గర్భగుడిలో అర్చకుడిని కాలితో తన్నారన్నారు.. భగవంతునికి ప్రత్యక్ష రూపమైన అర్చకుడినికాలితో తన్నారంటే,., భగవంతుడిని తన్నినట్టే కదా...అని అన్నారు. జగన్‌రెడ్డి పాలన ఎంత దుర్మార్గంగా అందో అర్థమవుతోందని,. యథా నాయకుడు.. తథా.. కేడర్ అన్న చందంగా వైసిపి నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదాలు చదివి భగవంతుని సేవలో తరించే అర్చకులపై దాడి చేయటం, వారిని బెదిరింపులకు గురిచేయటం రాక్షసత్యమే అవుతుందన్నారు.. ఎలాగూ గొడ్డలి పార్టీ రాక్షస సమూహం కాబట్టే ఇంతటి ఘోరానికి ఒడిగట్టిందన్నారు. భగవంతుని సన్నిధిలో అందరూ ఒక్కటే అనే ఇంగిత జ్ఞానం కూడ వైసిపి నేతలకు లేకపోవటం బాధాకరమని అన్నారు. తెచ్చిన పాలను శివలింగంపై సరిగా పోయలేదని అర్చకుడిని వైసిపినేత చంద్రరావు దాడిచేశాడని, చెంపపై కొట్టి కాలితో తన్నాడన్నారు. అడ్డుకోబోయిన మరో అర్చకుడిపైనా దాడిచేసి బూతులు తిట్టారనానరు. విజయవాడ సత్యనారాయణ పురంలోనందూరి ఉమామహేశ్వరశర్మ తల్లి స్థలాన్ని వైసిపి నేత గౌతంరెడ్డి కబ్జా చేశారన్నారు. వీరా ప్రజానాయకులు? అంటూ ప్రశ్నించారు.

# వైఎస్సార్సీ పాలనలో వెంకన్న ఆస్తులకు రక్షణ లేదు



**టిటిడి బోర్డు నిర్ణయాలు వెబ్‌సైట్‌లోఎందుకు ఉంచటం లేదు?**

**కరుణాకర్‌రెడ్డి వచ్చాక వివరాలేవీ కన్పించటం లేదు**

**బడ్జెట్‌కు విరుద్ధంగా రూ.1,300 కోట్ల పనులకు ఆమోదం**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్‌కుమార్**

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగం దైవం వెంకటేశ్వరస్వామి ఆస్తులకు వైసిపి పాలనలోరక్షణ లేకుండా పోయిందని, ఈవో ధర్మారెడ్డి, చైర్మన్‌కరుణాకర్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో తమ వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి కమీషన్లు దండుకుంటున్నారని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ మండిపడ్డారు.. టిటిడికి సంబంధించి ఏవివరాలను వెబ్‌సైట్‌లో ఉంచటం లేదని దుయ్యబట్టారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిటిడికి డబ్బులు ఇచ్చే భక్తులకు ఖర్చుల లెక్కలు చెప్పటం లేదని, అంతా రహస్యంగా ఉంచుతున్నారని విమర్శించారు.. టిటిడికి సమాచార హక్కు చట్టం వర్తించదని వారికి వారే ప్రకటించుకుంటున్నారని అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌గా వచ్చాక వివారాలేవీ వెబ్‌సైట్‌లో కన్పించటం లేదని, ఆర్థిక విషయాల్లో ఏమాత్రం పారదర్శకత లేదన్నారు. టిటిడి బోర్డులో ఏం జరుగుందో , తీసుకున్న నిర్ణయాలు బయటకు చెప్పకుండా గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపించారు.. ఎంత విలువైన ఇంజనీరింగ్ పనులు ఇచ్చారో ఈ వివరాలేమీ వెబ్‌సైట్‌లో ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధాన నిర్ణయాలను, జీవోలను ఆన్‌లైన్‌లో పెడుతున్నా... టిటిడి జీవోలు మాత్రం ఆన్‌లైన్‌లో పెట్టటం లేదన్నారు. ఈవో ధర్మారెడ్డి, చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అన్నీ తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారని ఆరోపించారు.. కాంట్రాక్టులు వారి మనషులకే కట్టబెట్టి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణంగా నెలకోసారి టిటిడి సమావేశం జరుగుతుందని, కానీ కరుణాకర్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి 13 రోజులకొకసారి సమావేశం నిర్వహించి కాంట్రాక్టులు ఆమోదింపజేసుకుంటున్నారని, కరుణాకర్‌రెరెడ్డి వచ్చినప్పటి నుంచి (2023 సెప్టెంబర్) బోర్డు రిజల్యూషన్ ఆన్‌లైన్‌లో పెట్టటం లేదన్నారు.ఆయన చైర్మన్ అయిన 3 నెలల్లోనే సుమారు రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. ఈ వివరాలు ఏమీ లేవని అన్నారు. మొత్తం బడ్జెట్‌లో 3వ వంతు అదనపుబడ్జెట్‌కి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.1233 కోట్లు కేటాయించుకున్నారని, కరుణాకర్‌రెడ్డి కుమారుడు తిరుపతి అసెంబ్లీ అభ్యర్థిగా ఉన్నారని, అభివృద్ధి ముసుగులో కుమారుడి గెలుపుకోసం కొత్త నిర్ణయాలా? అని ప్రశ్నించారు.. 2023 సెప్టెంబర్‌లో కరుణాకర్‌రెడ్డి చైర్మన్ అయ్యాక రూ.7,211 కోట్లు విలువైన పనులను ఆమోదింపజేసుకున్నారని అన్నారు.

**ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ పనుల బడ్జెట్ ఆమోదం:** 2023-24కి మొత్తం ఇంజనీరింగ్ బడ్జెట్ రూ.300 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.7,211 కోట్లు, అక్టోబర్‌లో రూ.96.61కోట్లు, నవంబర్‌లో రూ.435 కోట్లు ఆమోదింపజేసుకున్నారని విమర్శించారు.

. 2,3 సత్రాలను ఆగమేఘాలపై కూల్చివేశారని, అక్కడ కొత్తగా కట్టాల్సిన అవసరం ఏంటి? అవి నిర్మిం చాలంటే సుమారు రెండేళ్లు పడుతుందన్నారు.. కనీసం బిల్డింగ్ డిజైన్లు కూడా లేకుండా వర్క్ ఆర్డర్లు ఇచ్చారని తెలిపారు.

# గోనుగుంట్లకు ధర్మవరం టిక్కెట్ రాకుండాచేసే కుటిలయత్నం

## వైఎస్సార్సీ టిడిపి నాయకుల కుట్ర సంఘీభావ ర్యాలీలో పలువురి ఆరోపణలు

**ధర్మవరం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:**స్థానిక బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం టిక్కెట్ రాకుండా చేసేందుకు స్థానిక వైసిపి, టిడిపి నాయకులు కుట్ర పన్నారని పలువురు గోనుగుంట్ల అనుచరులు, బిజెపి నాయకులు ఆరోపించారు. పొత్తులో భాగంగా ధర్మవరం స్థానాన్ని బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. పోటీలేని ఏకైక నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణకే టిక్కెట్ ఖాయమని అందరూ భావిస్తున్న నేపథ్యంలో అనూహ్యంగా స్థానికేతరుని పేరు తెరమీదకు రావడంతో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు అబ్బురపోయారు. ఈ విషయం అనంతపురం ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీన్ని జీర్ణించుకోలేని జనం గోనుగుంట్లకు సంఘీభావం ప్రకటించేందుకు మంగళవారం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోనుగుంట్లకు జరిగిన అన్యాయాన్ని దుయ్యబట్టారు. గోనుగుంట్లకు టిక్కెట్ రాకుండా చేయడంలో వారి కుయుక్తులు బహిర్గతం అయ్యాయని ఆరోపించారు. ఎంఎల్ఎగా గోనుగుంట్ల సూర్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలు గుర్తుపెట్టుకుని, గోనుగుంట్ల రాకకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జనం కోరుకున్నవారికి టిక్కెట్ ఇస్తే ఓట్ల వర్షం కురిపిస్తారన్నారు. ధర్మవరం ప్రజలకు ముక్కుమొహం తెలియని అపరిచితునికి టిక్కెట్ ఇస్తామంటే అంగీకరించేదిలేదన్నారు. గోనుగుంట్ల పోటీలో ఉంటే తమ విజయం అసాధ్యమని భావించిన వైసిపి ఇలాంటి పన్నాగం పన్నిందని వారు విమర్శించారు. నియోజకవర్గంలో ఘనమైన గోనుగుంట్ల గ్రాఫ్ చూసి బెంబేలెత్తిన అధికారపార్టీ మరొక పార్టీ సాయంతో చౌకబారు కుట్రలు పన్నారని వాపోయారు. బిజెపి టిక్కెట్‌పై పోటీ చేసే సత్యకుమార్ విజయం కోసం పనిచేసే టిడిపి అదే టిక్కెట్‌పై పోటీచేసే గోనుగుంట్లకు వ్యతిరేకంగా పనిచేయడం ఏమిటని వారు నిలదీశారు. కష్టపడే మనస్థత్వం, ఆదుకునే గుణం, మంచి చేయాలన్న తపన ఉన్న గోనుగుంట్ల ధర్మవరం ప్రజలకు చిరపరిచితుడని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధిక ప్రజాదరణ ఉందన్న సర్వే రిపోర్టులను పరిశీలించి గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వకపోతే నియోజకవర్గ ప్రజలందరి మనోభావాలను దెబ్బ తీసినట్లేనన్నారు. ధర్మవరం బిజెపి టిక్కెట్‌కు గోనుగుంట్ల సూర్యనారాయణకు బదులుగా మరొకరి పేరు వినపడడంతో నియోజకవర్గ ప్రజలు విశేషంగా స్పందించారు. తమ అభిమాన నాయకునికి మద్దతు తెలిపే క్రమంలో మంగళవారం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



ధర్మవరం పట్టణంలో ర్యాలీ దృశ్యం

తండ్రి మరణ వార్త తెలిసి ..

# పుట్టెడు దుఃఖంతో పరీక్షకు హాజరు



విద్యార్థి చరణ్

**రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త** తండ్రి మరణించిన బాధలో కన్నీటితో పది పరీక్షను గిరిజన విద్యార్థి మంగళవారం వ్రాసాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షను వ్రాసిన పరిశిక చరణ్ అనే గిరిజన విద్యార్థి పరిస్థితిని చూసి ప్రతీ ఒక్కరూ కన్నీటి పర్యంతమైనారు. అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామానికి చెందిన పరిశిక బాలరాజు, సుగుణ అనే గిరిజన దంపతులకు ఇద్ధరు మగసంతానం ఉన్నారు. వారిలో మొదటి అబ్బాయి హర్షవర్ధన్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో అగ్రికల్చర్ డిప్లొమా చదువుతుండగా, రెండో అబ్బాయి చరణ్ రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలను వ్రాస్తున్నాడు. విద్యార్థి తల్లి సుగుణ కువైట్‌లో ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. విద్యార్థి తండ్రి బాలరాజు, అతని తండ్రి బాపన్నదొర పొలాల్లో మకాం ఉంటున్నారు. తంటికొండ గ్రామంలో అమ్మమ్మ కుంజంసంతోసమ్మ వద్ధ చరణ్ ఉంటూ రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసాన్ని సాగిస్తున్నాడు. మంగళవారం తండ్రి మరణించిన తెలిసి బాధతో పరీక్షలు వ్రాయడం జరిగింది. బాలరాజు మృతి పట్ల సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, రాజవొమ్మంగిజెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు సంతాపం తెలిపారు.

# కొడికొండ చెక్‌పోస్టు వద్ద భారీగా బంగారం స్వాధీనం



బంగారం తరలిస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తిని విచారిస్తున్న జెసి

**చిలమత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త** పుట్టపర్తి జిల్లా చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ప్రముఖ జ్యువెలరీ సంస్థలకు చెందిన దాదాపు 80 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు, వజ్రాలు, ఆభరణాలు పట్టుబడినట్లు సమాచారం. అయితే వారు అందుకు సంబంధించిన పత్రాలు చూపినట్లు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తెలిపారు. అయితే వారు చూపిన పత్రాలు, ఆభరణాలను సరిచూసిన తరువాత అవి సరిగ్గా వున్నాయా లేదా తెలుస్తుందని అయితే వాహనం డోరును అధికారులు తెరవలేదు. ఉదయంన పట్టుబడిన వాహనాన్ని చీకటి పడే వరకు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లోనే వుంచుకున్నారు. ఆ తరువాత వివరణ అడుగగా పుట్టపర్తి లేదా అనంతపురం ట్రెజరీలకు పంపి ఆభరణాలు కాగితాలను సరిచూస్తారని తెలిపారు. అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్‌లో ఎందుకు వుంచుకున్నారంటే సమాధానం రాకపోయింది. తాయిలాల్లో భాగంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు బంగారు కానుక తరలి'స్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ట్రెజరీకి చేరి అధికారులు స్పష్టం చేస్తేనే అసలు విషయం బయటపడనుంది. తొలుత జెసి, రిటర్నింగ్ అధికారి అభిషేక్‌కుమార్ పరిశీలన చేసి వెళ్లగా అనంతరం పరిశీలనలో భాగంగా తహశీల్దార్ భాగ్యలత, ఎస్ఎస్ఎస్‌టీ టీం యూనస్, రూరల్ సిఐ ఈరన్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి మధుసూదన్‌రెడ్డిలు సాయుధ బలగాలు, పోలీసుల సమక్షంలో సాయంత్రం వరకు భద్రత కల్పించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా బంగారానికి సంబంధించి జిఎస్‌టి కాగితాలు తదితర వాటిని పోలీసులు పరిశీలిస్తూనే వున్నారు.

# రాజంపేట తెలుగుదేశంలో సామాజిక సమీక'రణం' అభ్యర్థుల ప్రకటనలో రోజుకో ట్విస్ట్

**రాజంపేట అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:** రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం అధినాయకత్వానికి ప్రయోగాలకు వేదికగా మారిందా?సామాజిక సమీకరణాలకు ఈ నియోజకవర్గమే మిగిలిందా? అభ్యర్థుల ప్రకటనలో రాజంపేట అభ్యర్థిని రాష్ట్రంలోనే చివరిగా ప్రకటిస్తారా? ఈ నియోజకవర్గం అంటే అధిష్టానానికి అలుసా? ఒక్కసారి అయితే పర్వాలేదు ప్రతి ఎన్నికలోనూ రాజంపేట అభ్యర్థి ఎంపికలో ఎందుకు ఇంత విపరీతమైన జాప్యం? టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులపై పలు మార్లు ఐవీఆర్ఎస్ సర్వే చేయడమేంటి? ఎందుకిలా జరుగుతోంది. సామాజిక సమీకరణల పేరుతో జరుగుతున్న జాప్యం సామాజిక రణంగా మారుస్తారా? ఎడతెగని జాప్యం పార్టీకి లాభమా? నష్టమా. ఇవీ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంధిస్తున్న ప్రశ్నలు. అనాదిగా రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే కేటాయించడం పరిపాటిగా జరిగేది. 1989లో మొదటి సారి కొండూరు ప్రభావతమ్మకు తెలుగుదేశం టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత మదన్‌మోహన్ రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డిలకు టికెట్ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గాల పునర్విభజన ముందు వరకు బలిజ సామాజికవ వర్గం ఓట్ బ్యాంక్ కీలకంగా ఉండేది. పునర్విభజన తర్వాత నియోజకవర్గంల ్లోని సిద్ధవటం, సుండుపల్లె, వీరబల్లె మండలాలు చేరికతో రెడ్డి సామాజిక వర్గం కీలకమైంది. అలాగే క్షత్రియ సామాజికవర్గం ఓటు బ్యాంక్‌కూడ ప్రధానంగా మారింది. ఫలితంగా సామాజిక సమీకరణల్లో మార్పులుచోటు చేసుకున్నాయి. సామాజికవర్గాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే రెడ్డి, బలిజల ఓట్లు రెండు వేల తేడాతో అటుఇటూగా ఉన్నాయి. అలాగే క్షత్రియులు పైన పేర్కొన సామాజిక వర్గాల ఓటర్లకంటే మూడు వేలు అటూఇటుగా తక్కువగా ఉండవచ్చు. ఇకపోతే రాజంపేటలో క్లైమాక్స్‌లో అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్రాయుడు పోలి వెంకటసుబ్బారెడ్డి పార్టీ అధిష్టాణం పరిశీలనలో మిగిలారు. ఊహించని రీతిలో ఈనెల 23న రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పొత్తులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని బీజేపి ప్రకటించింది. అప్పటివరకు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు బాలసుబ్రమణ్యం ప్రచారం కూడ చేశారు. ఎప్పుడైతే కిరణ్‌కుమార్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారో సామాజిక సమీకరణంలో భాగంగా టీడీపీ అధినాయకత్వం ఈనెల 24న అసెంబ్లీ అభ్యర్థిగా బాలసుబ్ర మణ్యం అభ్యర్థిత్వంపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. దీంతో టికెట్ రేసులో ఉన్న ముగ్గురు నేతలు ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు చెంగల్‌రాయుడు, బాలసుబ్రమణ్యం ఒకే సామాజికవర్గం కావడంతో వారిద్దరూ పోటి పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఇప్పటివరకు జరిగిన టికెట్ పోరు ఒక్కసారి సామాజిక పోరుగా మారింది. నలుగురు మూడు సామాజికవర్గాలకు చెందిన వారు కావడం గమనార్హం. సమీకరణల్లో భాగంగా రాయలసీమలోని బలిజ సామాజికవర్గం అభ్యర్థులకు ఎక్కడా అవకాశం కల్పించకపోవడం అనే అంశం తెరమీదకు వచ్చింది.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుక



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, 'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిడిపి నేతలు గురుమూర్తి, ఎస్‌పి షాపెబ్, హాషన్ బాషా తదితరులు పాల్గొని అచ్చెన్నాయుడు పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు..ఈసందర్భంగా టిడిపి కార్యాలయ హౌస్ కీపింగ్ మహిళా సిబ్బందికి నేతలు చీరలు పంపిణీ చేశారు.

## దుర్గమ్మ ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన



రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణకు దుర్గమ్మ ప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరిగే అభివృద్ధి పనుల వివరాలను ఇఓ కెఎస్ రామారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల వివరాలు తెలుసుకుని వాటిపై పలు సూచనలు చేశారు. దుర్గమ్మను మంగళవారంఉ రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు.

ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం సూర్యనారాయణ దంపతులు రు.1లక్ష విరాళాన్ని మంగళవారం అందించారు.

## వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి : కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో జూన్ నెల చివరి వరకు త్రాగునీరు సరఫరాకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో వేసవి ఆకస్మిక ప్రణాళిక (మార్చి- జూన్ ) సమన్వయ శాఖల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎటువంటి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ త్రాగునీటి సరఫరా పథకాల నిర్వహణా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకోవాలని పేర్కొనడం జరిగింది. ఏ ఒక్క రోజూ మరమ్మత్తుల వలన త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూసుకోవాల్సిన అవసరం ఆయా క్షే త్రస్థాయిలో పనిచేసే డిఈ, ఎఈలపై ఉందన్నారు. కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీల్లో త్రాగునీటి, ఇతర అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. బోర్లు, పంపుసెట్లు, అన్ని సిపిడబ్ల్యూఎస్ పథకాలు ఎటువంటి మరమ్మతులకు గురికాకుండా చూసుకోవడం, ఒకవేళ మరమ్మతులకు గురి అయితే తక్షణం స్పందించాల్సి ఉంటుందని ఆదేశించారు.

# వైవిఆర్ వర్సెస్ గుమ్మనూరు

- కబ్జాదారులు మీరంటే మీరని పరస్పర ఆరోపణలు
- టిడిపి అభ్యర్థిని ప్రకటించకముందే వేడెక్కిన రాజకీయం



వై.వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త** గుంతకల్లు నియోజక వర్గంలో ఎన్నికల వేడి మొదలైంది. టిడిపి అభ్యర్థిని ప్రకటించక ముందే వైవిఆర్, గుమ్మనూరు బంధువులు పరస్పర విమర్శలు గుప్పించు కుంటున్నారు. భూకబ్జాదారులు మీరంటే మీరని మాటల యుద్ధానికి తెరలేపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పట్టణంలోని సత్యనారా యణపేటలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లులో కొంత మంది ఇళ్లు అద్దెకు తీసుకున్నారని ఇంటితో పాటు స్థలాన్ని కూడా కబ్జా చేస్తారని గుమ్మనూరు బ్రదర్స్‌ను ఉద్దేశించి పరోక్షవ్యాఖ్యలు చేశారు. వీటిపై మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు ఆలూరు మార్కెట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు నారాయణ ఘాటుగా స్పందించారు. పట్టణానికి చెందిన ఓ వైకాపా యువనాయకుని పేరుమీద ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపు వేదికగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కబ్జాల వెంకట రామిరెడ్డి తనకు అంటున్న బురదను జయ రాంకు అంటించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# గామన వంతెన పనులపై ఉన్నతాధికారుల సమీక్ష

## - సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు పూర్తికి చర్యలు

## - కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** విజయవాడ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న, ఇతర అధికారులు గామన్ బ్రిడ్జ (4వ వంతెన ) అంశంపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియజేస్తూ, ఆర్‌జిబిఎల్ ప్రతినిధులు మరమ్మతు_త్తలకు సంబంధించి నీ కోసం నివేదిక అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆ మేరకు బేరింగ్‌లు అందుబాటులో ఉంటే తక్షణం తదుపరి పనులను ప్రారంభించిన కార్యాచరణ ప్రణాళికా అందజేయాలని స్పష్టం చేశామన్నారు. గామన్ వంతెనకి సంబంధించిన పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతీరోజు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత గామన్ వంతెన మరమ్మతుల నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో రవాణాశాఖ, పోలీసు, ఆర్అండ్‌బి జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మొత్తం పనుల కోసం 8 బేరింగ్‌లు అవసరం అవుతాయని, మిగిలిన చోట్ల కూడా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్పి పి.జగదీష్ మాట్లాడుతూ గామన్ వంతెన మార్గంలో ఒకవైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, రెవెనూ య అధికారులు ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ వంతెన నిర్వహణా సామర్థ్యంపై తనిఖీలు నిర్వహించి, నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్‌కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి ఎస్పి పి.జగదీష్, రాజమండ్రి గోదావరి బ్రిడ్జి లిమిటెడ్ ( ఆర్‌జీబిఎల్ ) చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ ఏహెచ్ ఖురేషి, నేషనల్ హైవే ఈఈ సురేంద్ర బాబు, ఈఈ ఆర్అండ్‌బి ఎస్బివి రెడ్డి , ఈఈ ఆర్‌డిసి ఏ శ్రీకాంత్, ఆర్‌టీఓ కెవి కృష్ణారావు, లసా కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు మురళీధర్, ఆర్‌జిబిఎల్ సీనియర్ ఇంజనీర్ ఆశిష్‌కుమార్, పాల్గొన్నారు.

## జగన్మోహనరెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవటమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి :ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవటమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచెయ్యాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను విజ ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, రామచంద్రునిపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల బూత్ కమిటీల సభ్యులతో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్యలతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉదయభాను పాల్గొని ప్రసంగించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను 99శాతం సిఎం నెరవేర్చారన్నారు. 58 నెలల కాలంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ టి తిరుమలరావు రూ.50, 116లు వితరణగా అందజేశారు.

ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను చేతుల మీదుగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు కె భరద్వాజ్‌కు ఈమేరకు చెక్ అంద జేశారు. ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెస్ట్‌లో జనసేనకి భారీ షాక్



9లో

## వైసీపీ పార్టీని గెలిపించేందుకు 58వ వార్డు సిద్ధం..!



8లో

4సం.లు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చేయండి - ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులుగా గండి బాబ్జీ



విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

టీడీపీ విశాఖపట్నం పార్ల మెంట్ అధ్యక్షులుగా గండిబాబ్జీని నియమి స్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నా యుడు ఒక ప్రకటనలో తెలి పారు. తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం పదవిలో నియమిస్తున్నట్లు అందులో తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు.

## ఏప్రిల్ 1 నుండి 24గంటలు విమాన రాకపోకలు



11లో

## శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ అంకురార్పణ



విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవము మంగళవారం అంకురారోపణము చేశారు. ఉదయం 10గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్వి గ్వరణము చేశారు. సాయంత్రం 5 గంటల నుండి తిరువీధి, మృత్సంగ్రహణము, అంకురారోపణము నిర్వహించారు. బుధవారం ఉదయం 6గంటలకు మంగళా శాసనముతో ప్రారంభము కానుంది. యాగశాల ప్రవేశము అనంతరం రాత్రి 9గంటలకు పవళింపు సేవతో ముగిస్తుంది.

## ఘనంగా పైడితల్లి అమ్మవారి జాతర

పాల్గొన్న తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



8లో

## గడప గడపలో జై జగన్.. జై అవంతి ప్రభంజనం
## అవంతిని గెలిపించడానికి భీమిలీ ప్రజలు సంసిద్ధం



9లో

## పల్లె నుంచి.. ఢిల్లీ వరకు బూడి..

అనకాపల్లి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థిగా బూడి - మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈర్ల అనురాధ -వైసీపీ శ్రేణుల్లో అంబరాన్ని తాకిన సంబరాలు



9లో

## పిపిపి పద్ధతిలో వెస్ట్ క్యూ-6 బెర్త్ పాక్షిక యాంత్రికరణపై
## విశాఖ పోర్టు, ఇంటిగ్రేటెడ్ కార్గో టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం



8లో

## వాలంటీర్ల వ్యవస్థకు దేశ వ్యాప్తంగా గుర్తింపు..
## బొజ్జల విషపు వ్యాఖ్యలు బాధాకరం : ఎంపీ ఎంవీవీ



8లో

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా
## ప్రత్యేక చర్యలు చేపట్టాలి

తాగునీరు వృధా కాకుండా ప్రజల్లో అవగాహనా కల్పించాలి -అధికారులకు దిశా నిర్ధేశం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్



8లో

## వైసీపీ విజయం ఏకపక్షం


ఉత్తరంలో పెరుగుతున్న ప్రజాదరణ -రోజురోజుకూ నాయకులు పార్టీలో చేరిక -రాజకీయాలకు దూరంగా ఉన్న నాయకులు సైతం సిద్ధం..



9లో

## సైబర్ నేరాలపై బీ అలర్ట్..!

పెరుగుతున్న స్టాక్ ఎక్స్ఛేంజ్, ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ నేరాలు -మోసపోతున్న విద్యావంతులు, ఉద్యోగులు



12లో

## విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించడమే నా ధ్యేయం

విశాఖ అభివృద్ధికి మరింత కృషి : టీడీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్



10లో

## అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్
## ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



8లో

## భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థుల విజయం

గండి బాబ్జీ అభినందన సభలో శ్రీభరత్



8లో

## చైనా, కంబోడియా సైబర్ నేరాగాళ్ల ఉచ్చు

అక్రమ లావాదేవీలపై ఆశపరులకు ఎర -సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను విక్రయించిన నలుగురు అరెస్ట్

12లో

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న
## టౌన్‌ప్లానింగ్ అధికారులు

ముసిపల్ ఉన్నతాధికారులు పట్టించుకోవాలంటున్న స్థానికులు



10లో

## వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో
## ఎమ్మెల్యే అవంతి సమావేశం



12లో

## వాలంటీర్ల వ్యవస్థకు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉంది...

### -చంద్రబాబునాయుడు బాటలోనే బొజ్జల విషపు వ్యాఖ్యలు..

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

వాలంటీర్లపై టీడీపీ నేత, టిడిపి శ్రీకాళహస్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. వార్డు వాలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడం దారుణం వాలంటీర్లపై స్లీపర్ సెల్స్ లాగా సీఎం జగన్మోహన్‌రెడ్డి తయారు చేశారు. అనడం దారుణం అని అన్నారు. ఎంపీ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ వార్డు వాలంటీర్లను టీడీపీ నేత టిడిపి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యలపై బాధాకరం అని అన్నారు. ఈమేరకు విశాఖ లాసన్స్ బే కాలనీ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వలంటీర్లపై శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారని కరోనా వంటి విపత్కర సమయంలోనే ధైర్యంగా సేవలు అందించారన్నారు. విషయం కూడా మర్చిపోయి వారిని జిహాదీ తీవ్రవాదులు టెర్రరిస్టులతో పోల్చారు. బొజ్జల విషపు వ్యాఖ్యలపై ఇప్పుడు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు నిరసనలు కూడా చేపడుతున్నారు.తమకు ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని తాము సేవలకులమని ప్రజలకు సేవ చేసేందుకే పని చేసారని కరోనా లో ప్రజలందరికీ మందులు ఇతర సామాగ్రిని ఇక్కడ చేర్చారని అన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో 5లక్షల మందికి పైగా ఉద్యోగ కల్పనా ద్వారా వాలంటీర్ల వ్యవస్థ ను ఏర్పాటు చేయడం దేశానికే గర్వకారణం అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో కానీ వాలంటీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన 600పేజీల మేనిఫెస్టో హామీలను మరిచిన చంద్రబాబు గొప్పవాడే ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాల పథకాలను వంద శాతం నెరవేర్చిన ఆయన గొప్పవాడో ప్రజలకు తెలుసు అన్నారు. ఎన్నిఏ దుష్టశక్తులు కుయుక్తులు పన్న రానున్న కాలంలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మద్దతు తెలుపుతారన్నారు. తూర్పు నియోజకవర్గం లో ప్రతి గడపగడపకు పాదయాత్రకు వెళ్లి ఎన్నో సమస్యలు తెలుసుకున్నానని, అదేవిధంగా పార్లమెంట్ సభ్యులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ రైల్వే జోన్ గురించి పార్లమెంట్లో ప్రస్తావించానని సందర్భంగా ఆయన గుర్తు చేసారు. 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కరోనా విపత్కర పరిస్థితి నుంచి ఐదేళ్ల కాలంలో ఎన్నో సేవలు చేశారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వ వారదులుగా ఉన్న వాలంటీర్లపై అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకొని వాలంటీర్లకు బేషరతుగా బొజ్జల క్షమాపణ చెప్పాలన్నారు ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

## పాతడైరీ ఫారం పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవ జాతర మహోత్సవాలు

### -ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

భక్తులకు కల్పవల్లిగా కోరిన కోరికలు తీర్చే ఆరాధ్య దేవతగా విశాఖ స్థానిక జీవీఎంసీ 10వ వార్డు పాత డైరీ ఫారం వద్ద మంగళవారం శ్రీ పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవ నవరాత్రి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి ఈసందర్భంగా అమ్మవారికి వేకువ జాము నుంచి సహస్ర కుంకుమార్చలను అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఎంపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ దర్శించుకునానరు ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎంవివి కి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బోండా శ్రీనివాసరావు, కనకరాజు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

విశాఖపట్నం, మార్చి 26,ప్రభాతవార్త

జిల్లాలోనిగ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు దిశా నిర్ధేశంచేసారు. ఎక్కడా తాగునీటికొరత లేకుండా అవసరమైన ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. అలాగే తాగునీరు వృధాకాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం కలిగించాలనిచెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేసవిలో తాగునీటి అవసరాల సన్నద్ధత అంశాలపై జివిఎంసి కమిషనర్ సిఎంసాయికాంత్ వర్మతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటికొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఏలేరు, గోదావరి, గోస్తనీ, రాయపూడి, తాటిపూడి, మేఘాద్రిగెడ్డ, గంభీరం, ముడసర్లోవ నుంచి తాగునీరు లభిస్తుందన్నారు. ఏలేరు నుంచి అధిక శాతం నీటిని విశాఖ సిటీ వరకు వినియోగించుకుంటున్నట్టు తెలిపారు. కొన్నింటిలో నీటి సాంద్రత తక్కువగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏలేరు నుంచి మేహాద్రి గెడ్డకు పంపింగ్‌ద్వారా నీటిని పంపించేలా తొలిసారి ప్రయత్నం చేయనున్నట్టు చెప్పారు. ఏప్రిల్ 15 నుంచిజూలై వరకు ఈప్రయోగం చేయడం ద్వారా రోజుకు అదనంగా 50 క్యూసెక్కుల నీటిని విశాఖ ప్రజలు వినియోగించుకునే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటిసరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ కెవివి చౌదరి,జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ డి.సత్యనారాయణ ఇవిఎంసి వాటర్ సప్లై పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎన్ రవి, వాటర్ రీసోర్సెస్ పర్యవేక్షక ఇంజనీర్ కె.సూర్యకుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఎంవిఎ శ్రీనివాసరావు, ఇతర విభాగాల ఇంజినీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి పద్ధతిలో వెస్ట్ క్యూ-6బెర్త్ పాక్షిక యాంత్రీకరణపై..

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

విశాఖ పోర్టును ల్యాండ్ లార్డ్ పోర్టుగా తీర్చిదిద్దేందుకు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు సమర్థ నేతృత్వంలో పోర్టులో సమర్థవంతంగా అసెట్ మానిటైజేషన్ విధానం అమలు చేస్తున్నారు. ఈ కోవలోనే పోర్టులోని ఇన్నర్ హార్బర్ లోని వెస్ట్ క్యూ 6 బెర్త్‌ను పాక్షికంగా యాంత్రీకరించేందుకుఇంటిగ్రేటెడ్ కార్గో టెర్మినల్ ప్రవేట్ లిమిటెడ్ తో ఒప్పంద పత్రాలపై విపిఏ సంతకాలు చేసింది. 30ఏళ్ల కాలపరిమితి కలిగినీ ఒప్పందంలో భాగంగా వెస్ట్ క్యూ సిక్స్ బెర్త్ పాక్షిక యాంత్రీకరణ పనులను 18నెలల్లో సదరు సంస్థ పూర్తి చేయాల్సి ఉంది. వెస్ట్ క్యూ 6బెర్త్ 255 మీటర్లు పొడవు 14మీటర్ల డ్రాఫ్ట్ తో 210 మీటర్ల పొడవైన వెసల్స్ ను హ్యాండిల్ చేసే సమార్థ్యం కలిగి ఉంది. పాక్షిక యాంత్రీకరణలో భాగంగా బెర్త్‌పైన 100టన్నుల లిఫ్టింగ్ సమార్థ్యం కలిగి గంటలకు 1200టన్నుల హ్యాండ్లింగ్ సామర్థ్యంతో పనిచేసే రెండు మొబైల్ హార్బర్ క్రేన్ లను సదరు సంస్థ ఏర్పాటు చేస్తుంది అంతే కాకుండా రెండు మొబైల్ హాపర్స్ నిటీ శుద్ధి చేయడం క్రేన్స్ లోడర్లు ట్రక్స్ పోర్క్ లిస్ట్‌లు అందుబాటులోకి వస్తాయి. ఈపనులు కోసం సదరు సంస్థ 165.70కోట్ల రూపాయలను చెల్లించనుంది ఈపనులు వల్ల వెస్ట్ క్యూ 6వెర్త్‌లో అన్ని రకాల సరుకును రవాణా చేసేందకు వీలు కలుగుతుంది పనులు పూర్తేయ్యాక సరుకు రవాణా సామర్థ్యం ఏడాదికి 5.18మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుతుంది. ఈ బెర్త్‌కు అనుకుని 2.5 ఎకరాల ప్రదేశం కలిగి ఉండటం వల్ల తాత్కాలిక సరుకును నిల్వ చేయడానికి అవకాశం కలుగుతుంది అంతే కాకుండా బెర్త్‌కు 2కిలోమీటర్లు పరిధిలో 12.5 ఎకరాల సరుకు నిల్వ ప్రదేశాన్ని కలిగి ఉంది. యాంత్రీకరణ పనుల ద్వారా ప్రత్యక్షంగా వంద మందికి పైగా పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు.

## వైఎస్సార్‌పార్టీని గెలిపించేందుకు 58వ వార్డు సిద్ధం

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎదురువానిపాలెం, ములగాడలో గ్రామంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబిద పొందిన లబ్దదారులతో మమేకమవుతూ తమ పార్టీ గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజాసేవలో తరిస్తూ, కరోనా కష్టకాలంలో మీకు తోడుగా, అండగా నిలిచిన వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీని మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 48రోజులల్లో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళంతా నేడు మీ అందరిపై అబద్దపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు.వారిని అసలు నమ్మకండి.ముందుగా ఆడారి ఆనంద్ కుమార్‌తోపాటు నియోజకవర్గపు పరిశీలకులు పీలా ఉమారాణికి స్థానిక సచివాలయ కన్వీనర్లు ఎదురిరాజు, దర్మాల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు గజమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో 58వ వార్డు కార్పొరేటర్ గులివెందుల లావణ్య వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, క్లస్టర్2 మండల అధ్యక్షులు అంగారాం ప్రసాద్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు తోనంగి వెంకటరమణమ్మ, చుక్కవరలక్ష్మి, యువజన విభాగం మండల అధ్యక్షులు బత్రిసంతోష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు, మల్లధనలత, సచివాలయ కనీవనర్లు ఎదూరి రాజ, ధర్మాల వేణుగోపాల్‌రెడ్డి, ఒదూరి వెంకటలక్ష్మి, పిట్టాఅప్పలరెడ్డి, పిలక సూర్యప్రసాదరెడ్డి, గొందేసి చినసత్యనారాయణరెడ్డి, ముకుంద్ కార్యకర్తలు పెద్దఎత్తున వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ..

విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో పేదలకు పెద్దపీట వేశారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం భీమిలీ నియోజకవర్గం అవంతి కాలేజీ ఎదురుగా ఉన్న ఎమ్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌ల్లో వైసీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలుతో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి బొత్స సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రజలకు ఈ ఐదు ఏళ్లలో జగనన్న చేసిన పరిపాలన , అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయ్యాలని కోరామన్నారు. అలాగే అవంతి అభివృద్ధి పనులు కోసం వివరించి ఎంపీ బొత్సఝాన్సికి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్‌కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో గడపగడపకు మేలు...

### నవరత్నాలు ప్రజలకు వరం.. -వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మరో అవకాశం ఇవ్వాలి.. -జనరంజకంగా జగనన్న పాలన.. -పార్లమెంటరీ అభ్యర్థిగా బొత్స ఝాన్సిని ఆశీర్వదించండి -ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంవివి ప్రచారం -18వ వార్డులో 72వ రోజుకు చేరుకున్న..





విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన, సుదీర్ఘ పాదయాత్ర లు ఇచ్చిన ఇచ్చిన హామీలు వంద శాతం నెరవేర్చిన ఘనత అర్హులకు సంక్షేమ పథకాలు తూర్పు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని రాబోయే ఎన్నికల్లో మళ్ళీ సీఎంగా చేద్దామని పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు ఈమేరకు 72వ రోజు మంగళవారం ఎంవిపి కాలనీ సెక్టార్ 6 నుంచి విశాఖ వైసీపీ పార్లమెంటరీ అభ్యర్థిని బొత్స ఝాన్సి తో పాదయాత్ర నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా తొలుతగా సెక్టార్ 6లో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గం లో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని మంగళవారం ప్రతి గడపగడపకు వెళ్లి పాదయాత్రగా సంక్షేమ సారథి జగన్మోహన్‌రెడ్డి ని ఆశ్వీరదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు విశాఖ పార్లమెంటరీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న బొత్సఝాన్సీ ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీ అభ్యర్థిగా గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు. విశాఖ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంవివి, పాదయాత్ర చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నామని ఆమె అన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తమ సుదీర్ఘ పాదయాత్ర లో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చి ఈరోజుప్రజల ముందుకు మరల ముఖ్యమంత్రిగా ఆశీర్వదించలని సిద్ధం సభల ద్వారా ర్పజల ముందుకు రావడం అదే విధంగా ప్రజలు రాష్ట్ర అభివృద్దిని గమనించి మరల ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ని ఆశ్వీరదించడానికి సిద్ధాం గా వున్నారు. ఎక్కడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్యనారాయణ ఎంతో సౌము ్యలని రాజకీయాలలో ఎంతో అనుభవం ఉన్నవారిని అందరితో మమేకమవుతూ ప్రజల సమస్యలను మమేకం చేస్తూ ఎప్పటికప్పుడు ఆయనతో పాటుగా విశాఖ వైసీపీ పార్లమెంటరీ అభ్యర్థిగా రానున్న ఎన్నికలలో పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కరోనా విపత్కర పరిస్థితిల్లో కూడా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ దిశగా అభివృద్ధి పథకాలను అన్ని ప్రజలకు అందించారన్నారు కావున ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో ఎక్కడ తూర్పు నియోజకవరగంనుంచి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున ్న ఆయనను ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, బోణి శివరామకృష్ణ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

స్థానిక రుషికొండ వాడపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిభిరాన్ని మంగళవారం కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ టి ఉమాదేవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్ధం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతనను మరవకూడదన్నారు.గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. గీతం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. బాలికలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఎమ్ త్రినాద్‌రావు, గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ కె వనిత, కె మసోధ, వి సత్య అరుణ తదితరులు పాల్గొన్నారు.




## స్వర్గీయ గుంటుపల్లి నాగేశ్వరరావుకు నాయిబ్రాహ్మణ సంఘాల ఘన నివాళి

జగదాంబ, మార్చి 26, ప్రభాతవార్త



నాయిబ్రాహ్మణుల జాతి ముద్దుబిడ్డ తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ స్వర్గీయ గుంటుపల్లి నాగేశ్వరరావుకు విశాఖ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం విశాఖ పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో పంజాబ్ హోటల్ జంక్షన్ ఎన్‌హెచ్-5 సంఘం కార్యాలయంలో సంఘ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖజిల్లా అధ్యక్షులు నరవపైడిరాజు మాట్లాడుతూ గుంటుపల్లి నాగేశ్వరరావు మన కులానికి చేసినసేవ మరువ లేనిదన్నారు. ప్రతి ఒక్క సంఘీయుడు, నాయకుడు అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకునే వ్యక్తి అలాగే తెలుగుదేశం పార్టీలో వార్డుస్థాయి నుంచి రాష్ట్రస్థాయి పదవుల్లో మూడుసార్లు షఫ్రీడరేషన్ చైర్మన్‌గా ప్రస్తుత క్రమశిక్షణ కమిటి సభ్యుడుగా నాయిబ్రాహ్మణ కులపరంగా పార్టీపరంగా అనేక పదవులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటారావు, విశాఖ పార్లమెంట్ సాధిక కమిటీ అధ్యక్షులు దేవగుప్త రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, బి.సన్యాసిరావు, మల్లువలస వర్మ, అంజిబాబు, రమణాజీ, కరుణ పాల్గొని ఘననివాళులర్పించారు.

## కర్ణాటక సంగీతంలో ఉచిత సంగీత శిక్షణా తరగతులు

### పలు కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం -31వ తేదీ నుండి తరగతులు ప్రారంభం

జగదాంబ, మార్చి 26, ప్రభాతవార్త

ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ఉచిత సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో శిక్షణ నివ్వడానికి నాలుగు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు, 1 సంవత్సరం కోర్సుకు నూతన తరగతులు ప్రారంభిస్తున్నట్టు చైర్మన్ ఎ.వెంకటరావు, కార్యదర్శి పి.జగన్మోహనరావులు తెలిపారు. నిర్ణీత దరఖాస్తుల ఫారములలో దరఖాస్తులతో ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 6.30 నుండి 9 గంటలలోపల శ్రీరాఘవేంద్ర స్వామి మఠం వద్ద కలవాలని కోరారు. దరఖాస్తుఫారము పై అడ్రసులో గాని, 31వ తేదీన రామ్‌నగర్ లో గల శ్రీరాఘవేంద్రస్వామి మఠములోగా దరఖాస్తుఫారాలు లభిస్తాయని తెలిపారు.ఒక సంవత్సరం కోర్సుకు ప్రతి ఆదివారం ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు రామ్‌నగర్ రాఘవేంద్రస్వామి మఠం ప్రాంగణంలో తరగతులు నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఇందులో త్యారాజాది వాగ్గేయారుల రచనలు, శాస్త్రీయ సంగీతపాఠము రాగాలు, తాళాలు, పోల్చుకొనుట మొదలగు అంశాలతో శాస్త్రీయ సంగీత కచేరీని అవగాహన చేసుకునే సామర్థ్యం కలుగచయు విషయాలు నేర్పిస్తారని తెలిపారు.రెండు సంవత్సరాల కోర్సు ప్రతి గురువారం సాయంత్రం 6.30 గంటల నుండి 8 గంటల వరకు ప్రార్థన శ్లోకాలు అన్నమాచార్య కీర్తనలు, పురందరదాసు కీర్తనలు, జయదేవ అష్టపదులు, నారాయణతీర్థ తరంగ మలు, వివిధ వాగ్గేయకారుల కీర్తనలు ఐవియల్‌శాస్త్రి సంగీత సమితి ట్రస్ట్ ఆవరణలో సిఎంఆర్ షాపింగ్ మాల్ వెనుక గల డోర్‌నెం.29.2.28/1, అడ్వకేట్ పి.జగన్మోహనరావు నివాసం ఎస్‌బిఐ కాలనీ, జడ్జికోర్టు ఎదురుగా,ప్రకాశరావుపేటలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.నాలుగు సంవత్సరాల కోర్సు కు కూడా ఇదే అడ్రసులో ఉచిత శిక్షణ నిస్తామని తెలిపారు. ఇతర వివరాలకుచైర్మన్ వెంకటరావు, కార్యదర్శి పి.జగన్మోహనరావును సంప్రదించాలని కోరారు.

## శ్రీనగరేశ్వరస్వామి, వింధ్యవాసిని, శ్రీజనార్ధనస్వామి -కోనకమలాదేవి పరిణయ ఉత్సవాల ముగింపు

జగదాంబ, మార్చి 26,ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన శ్రీనగేశ్వరస్వామి-వింద్యవాసిని, శ్రీజనార్థన స్వామి- కోన కమలాదేవిల పరిణయ ఉత్సవాల్లో చివరిరోజైన మంగళవారం ఉదయం దేవాలయ ఆస్థాన ప్రధాన పురోహితులు ఆర్‌బిబి కుమారశర్మ ఆద్వర్యంలో అవపోశన, బలిహారణ, పూర్ణాహుతి, ఈశ్వరాభిషేకం, నీరాజన మంత్రపుష్పములు, పండిత సత్కారముల, స్వామివారికి పుష్పయగాగము, ప్రసాత వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పరిణయ కార్యక్రమం యావత్తు శైవాగమ విద్వాన్ చంద్రమౌళిరభాకరసత్యనారాయణశర్మ, చంద్రమౌళీ మల్లీశ్వరిశర్మ బ్రహ్మత్వంలో శాస్త్రోక్తంగా నిర్వహించినట్టు పరిణయ మహోత్సవాల ఆహ్వానకమిటి అధ్యక్షులు సివిఎన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీదుర్గాసోమేశ్వరరావు తెలిపారు. దేవాలయ ప్రధానఅర్చకులు ఆర్‌బిబి కుమార్‌శర్మ మాట్లాడుతూ పూర్వం ఆర్యవైశ్య రుషులు చేసిన తపస్సుకు మెచ్చి పార్వతీపరమేశ్వరులు ఆర్యవైశ్యులు నివసించే నగరంలో నగరేశ్వరుడు, వింధ్యవాసినిగాను,విష్ణుమూర్తిలక్ష్మీ దేవిలుజనార్ధన సావమి, కోన కమలాదేవిగా వెలసి ఆర్యవైశ్యులందరినీ రక్షించగలమని వరమిచ్చారన్నారు. ఆ కాణం చేత ప్రతీ కన్యకాపరమేశ్వరిదేవాలయంలో ప్రతీ సంవత్సరం శివపార్వతులు విష్ణుమూర్తి లక్ష్మిదేవిలకు ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నుండి వారం రోజులపాటు వార్షిక కళ్యాణమహోత్సవాలునిర్వహిస్తారని చెప్పారు. కన్యకాపరమేశ్వరి దేవాలయాల్లో మాత్రమే శివకేశవులకు ఒకేసారి వివాహమహోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్

## ఎన్నికల ప్రచారానికి విశేషస్పందన

అనకాపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం, మార్టూరు గ్రామంలో అనకాపల్లి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ వారి సతీమణి నివేదిత ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫా ్యన్ గుర్తుపై వేసి నన్ను అత ్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా భరత్‌కుమార మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలుప్రవేశపెటాటరని అన్నారు. గడపగడపకు వెళ్తున్నప్పుడు స్వయంగా ప్రజలే మాకు ముఖ్యమంత్రి జోగన్మోహనరెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అందుతున్నాయని రాబోయే ఎని ్నకల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి మిమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అనకాపల్లి మండలపార్టీ అధ్యక్షులు పెదిదశెట్టి గోవింద, గంగుపం నాగేశ్వరరావు, యల్లపు రమేస్, మత్రిపల్లి శోభ, గొల్లవిల్లి కృష్ణ, నీలకంఠంలక్ష్మి, పచ్చడి పద్మ, సర్పంచ్ కరణంరెవిన్యూ నాయుడు, ఎంపిటిసి మిద్దె రాజాచంద్రరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒమిమధు, మిద్దె హేమసుందర్, మాజీ సర్పంచ్ కరణం కృష్ణ, వైస్ సర్పంచ్ బేతప్రవీణ్, స్కూల్ చైర్మన్ దంట్లప్రకాశరావు, మండేసోమనాయుడు, కరణం శివ, కొలిమెర్ల గోవింద్, పల్లేల సాయికిరన్, మహిళలు, వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో కూటమి అభ్యర్ధుల విజయం

### గండిబాజ్జీ అభినందన సభలో శ్రీభరత్

విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ,బిజేపీ, జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్ధులు భారీ మెజార్టీ తో ఘన విజయం సాధించనున్నారని తెలుగుదేశం పార్టీ తరుపున పార్లమెంటరీ నియోజవర్గ అభ్యర్ధిగా పోటీ చేయనున్న ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన గండిబాజ్జి అభినందన సభతో పాటు ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల కార్యకర్తలు, వార్డు నాయకులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో శ్రీ భరత్ మాట్లాడారు. గండి బాజ్జి వంటి సమర్ధుల నాయకత్వంలో పార్టీ విజయానికి ప్రణాళికాయుతంగా ముందుకు సాగుదామన్నారు. విశాఖ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని విధ్వంసాలను కాదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను సాధిస్తామని ఆయన వెల్లడించారు. విశాఖలోని ప్రతి నియోజకవర్గ ప్రజల సమస్యలు, ఆకాంక్షలను పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికాయుతంగా పరిష్కారిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం, బిజేపీ,జనసేన కూటమి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను మరింతగా ప్రజలకు చేరేలా కార్యకర్తలు ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస్, వార్డుల నాయకులు కొయిలాడ వెంకటేష్, చెంగల శ్రీనుబాబు, గొర్లె అప్పారావు, పోతూరి మురళి శేఖర్ పాల్గొన్నారు.

## మేధో హక్కులపై గీతంలో కార్యశాల

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

మేధోహక్కులపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వర్క్‌షాప్ ను నిర్వహించారు. గోవా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ ఉమేష్ బంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రస్తుత శాస్త్ర సాంకేతిక యుగంలో మేధో హక్కుల ప్రాధాన్యత పెరుగుతోందని వివరించారు. నూతన ఆవిష్కరణలను వాణిజ్య పరంగా ప్రయోజనకరంగా మార్చుకోవాలంటే మేధోహక్కులు పొందడం అవసరమని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు అధ్యక్షతన జరిగిన సీనియర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పని వాలంటీర్లది-పెత్తనం వైసిపిది

జగదాంబ, మార్చి 26,ప్రభాతవార్త

పని వాలంటీర్లది పెత్తనం వైసిపీది-వాలంటీర్ల ద్రోహి జగన్‌రెడ్డి అని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విమర్శించారు. వైసిపికోసం వెట్టిచాకిరీ చేయించుకుని సదుపాయాలు, జీతాలు ఇవ్వలేదు. జీతాలు పెంచమని అడిగిన పాపానికి వాళ్ళపై దాడులు చేయిచి సస్పెండ్ చేసారన్నారు. ఎన్నికల్లో తమ ప్రచారానికి వాలంటీర్లు రావాలని వైసిపి నేతలు బెదిరిస్తున్నారు. వాలంటీర్లతో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఉసుతొల్పుతూ వారి జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిన 200మందికి పైగా వాలంటీర్లపై క్రిమినల్ కేసులు పెట్టి వారిభవిష్యత్‌ను ప్రశ్నార్ధకం చేశారన్నారు. వాలంటీర్లకు మెరుగైన సదుపాయాలు, జీతభత్యాలు ఇచ్చే భాధ్యత టిడిపిదేనన్నారు.

# గడప గడపలో జై జగన్ జై అవంతి అంటూ ప్రభంజనం..

## -అవంతిని గెలిపించడానికి భీమిలి ప్రజాలు సంసిద్ధం...



విశాఖపట్నం మార్చి 26, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మరళిరాజు ఆద్వర్యంలో పద్మనాభం మండలం గందవరం పంచయితీలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రచారంలో దారిపోడుగునా ఒకటే నినాదం నిరంతరం మా మధ్యే ఉండే ముత్తంశెట్టి అయితేనే మాకు మేలు చేస్తాడు ఆయన పై ఎవ్వరు పోటీకి దిగినా మేమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతినే గెలిపించుకుంటాం అంటున్నా ప్రజలు పర్యటనకు విచ్చేసిన అవంతి కి డీజే మోతలతో సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలుతో కోలాటం ఆట పాటలతో బారీ అశేష జన ర్యాలీలో జై జగన్ జై అవంతి నినాదాలు తో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలికడం జరిగింది. ముత్తంశెట్టి 9వ రోజు కూడా ఎన్నిల ప్రచారంలో గడప గడప ను తట్టి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను అఖండ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలతో గత ప్రభుత్వాలు లో మహిళలకు హామీలు ఇవ్వడం తప్పా చేసింది ఏమీ లేదు వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళలకు పదవుల్లో రాజ్యాంగ హక్కులు ను పొందుపరుస్తూ వారికి పదవుల్లో సైతం 60 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ వారిని ఉన్నత పదవుల్లో కూరోచబెట్టిన ఘనత జగనన్నకే దక్కిందని పదవుల్లోనే కాకుండా వారుసమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వైయస్సార్ చేయూత డ్వాక్రా రుణ మాఫీ ఆసరా ఇలా ఎన్నో నూతన పథకాలుతో నూతన సంస్కరణలు మహిళలకు మహారాజులు గా చేసి మహిళలకు నిలిచారని గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని ఇచ్చిన మాటకు కట్టుబడి మీ మహిళలకే మేలు చేసే సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టిన నేరుగా మీ ఖాతా లోకే జయ చేయడం జరిగింది అని మహిళలు అంతా జగనన్న వెంటే ఉన్నారని గత ప్రభుత్వం లో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వం కార్యాలయాలు అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగకుండా వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అభివృద్ధి రెండు కళ్ళు గా చూసి అన్ని వార్గల కు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతు గా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపుకు తోడ్పాలని పిలుపునిచారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో భీమిలి నన్ను రాష్ట్రంలో జగనన్నను యంపిగా బోత్సా ఝాన్సీ ని ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించడానికి మహిళా అక్కాచెల్లిళ్ళు సోదరులైన మీరంతా సిద్ధమా అంటే సిద్ధం అంటూ మహిళలు జగన్‌కావాలి అవంతి అంటూ సంతోషం తో నినాదాలతో హోరెత్తించారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్ లు గృహా సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి వలసల జోరు

## వైసిపిలోకి చేరిన 50 కుటుంబాలు-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్



విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతం 58వ వార్డు తెలుగుదేశంపార్టీ మరియు జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి వలసలజోరు పెరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ ఆహ్వానించారు. జివిఎంసి 58వవార్డు ఎదురువానిపాలెంగ్రామం గ్రామానికిచెందిన టిడిపి అండ్ జనసేన యువత సమారు 50 కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేరినవారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమంకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ప్రజలకు అందచేస్తున్న జగనన్న పాలనకు ఆకర్షితులమై అలాగే విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నో సేవాకార్యక్రమాల ద్వారా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు ఆదారి ఆనంద్‌కుమార్‌కు రానున్న ఎన్నికల్లో మా వంతు సాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుకార్పొరేటర్ తులివెందల లావణ్య, వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు మండల క్లస్టర్ 2 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అగారాం ప్రసాద్, సచివాయం కన్వీనర్లు ఎదూరి రాజు, ధర్మాల వేణగోపోల్‌రెడ్డి, ఒదురు వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోనంగి వెంకటరమణి, చుక్కా, వరలక్ష్మి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లె నుంచి...ఢిల్లీ వరకు బూడి...

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

బూడి ముత్యాలనాయుడు మాడుగుల నియోజకవర్గానికి పరిచయం అవసరం లేని పేరు ఆయన గత రెండు దఫాలు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు మాడుగుల నుంచి ఎన్నికయ్యారు. గత రెండు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రిగా, ఉప ముఖ్య మంత్రిగా పనిచేశారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చేసిన అభివృద్ధికి అనకాపల్లి ప్రజానీకం దాసోహం అయ్యింది విశేష ప్రజాబలం కలిగిన ఎదురులేని నాయకుడు బూడి ముత్యాల నాయుడు ఇదే విషయం తాజాగా నిర్వహించిన ఐ ప్యాక్ సర్వేలో కూడా తేలింది అనునిత్యం ప్రజలలో వుంటూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సంకల్ప బలంతో పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు బూడి. ఆయన నాయత్వాన్ని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుర్తి ంచారు. అందుకే అనకాపల్లి అభ్యర్థిత్వాన్ని ఆయనకు అప్పగించారు ఇకపై పల్లె నాడి సరికొత్త రీతిలో ఢిల్లీలో వినిపించేందుకు తమ ప్రియతమ నాయకుడు బూడి కి అవకాశం ఇచ్చినందుకు వైసీపీ అభిమానులు జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అన్నని గెలిపించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్లు అన్న బాటలో అడుగులో అడుగేసుకుంటూ గెలుపుకై కృషి చేస్తామని అంటున్నారు. అందుకే తామంతా సిద్ధంగా ఉన్నట్లు అన్న బాటలో అడుగులో అడుగేసుకుంటూ గెలుపుకై కృషి చేస్తామని అంటున్నారు. అందుకే అంటారు సత్కర్మభీశ్చ సత్ఫలితం అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం అనునిత్యం క్షమించి మాడుగులను ప్రగతి పథాన నడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మాడుగుల నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం కల్పించిన బూడి ముత్యాలనాయుడు కి తండ్రి వంఎటే వుంటూ తండ్రి బాటలో నడుస్తూ పేదవాడి వెన్ను తట్టి నిలబెట్టిన మహిళా మూర్తి అనురాధకు ఇంతటి గొప్ప అవకాశం గౌరవం వైసీపీ అధిష్టానం అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కల్పించారు. ఇక అనకాపల్లి లోనూ మాడుగులలోను వైఎస్సార్సీపీ జెండా ఎగరడం అనివార్యం కాబోతుందని అనకాపల్లి జిల్లా ప్రజానీకం చర్చించుకోబోతుందని అనకాపల్లి జిల్లా ప్రజానీకం చర్చించుకుంటున్నారు.

# వైసీపీ విజయం ఏకపక్షం



విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

వైసీపీ విజయం ఉత్తరంలో ఏకపక్షంగానే ఉంటుంది. కెకె రాజకు రోజురోజుకు ప్రజల ఆధరణ పెరగటంతో పాటు రాజకీయాలకు దూరంగా ఉన్నా పాత నాయకులు సైతం కెకె రాజు విజయం సాధిస్తారని నమ్మి ఆయనతో నడిచేందుకు ముందుకు సాగేందుకు సిద్ధం అవుతున్నారు. గత ఐదు ఏళ్ళుగా తమ సొంత నియోజవర్గంలా భావించి ప్రజాసేవలోనే ఉండటంతో ఆయన విజయం నల్లేరుమీద నడకే అంటున్నా నియోజవర్గ ప్రజలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు అభిమానులు ఉన్నారు. నగరంలో సీనియర్ నాయకులు గతంలో మంచి ప్రజానాయకుడిగా పేరుతెచ్చుకొని వైసీపీ మొట్టమొదటి నగర అధ్యక్షులుగా పనిచేసిన జీ.వి.రవిరాజు, బొగ్గు శ్రీనివాస్, జనసేన నాయకులు బొడ్డేటి అనురాధ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీనితోపాటు వైఎస్ఆర్‌సీపీ రీజనల కోఆర్డినేటర్ వైవీ.సుబ్బారెడ్డి, గాజువాక వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ నార్త్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే కేకే.రాజు పాల్గొన్నారు.



# ముచ్చటగా మూడోసారి అవంతి కావాలి..

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

అలుపెరగని పాదాలతో అలసట ఎరుగని దేహానితో అడగడుగునా గడపగడపను తట్టి ప్రతీ ఒక్కరిని కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలుపించాలని 9వ రోజు కూడా ఆగని అవంతి ఎన్నికల ప్రచారం పయనం అయ్యారు. 9వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను, ఆధ్వర్యంలో డీజే మోతలతో భారీ బైక్ ర్యాలీతో అడుగడుగునా మంగళ హారతులుతో జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో వైసీపీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు సాదర స్వాగతం పలకడం జరిగింది. అనంతరం నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను మాట్లాడుతూ ఈ 5ఏళ్ళ లో ముఖ్యమంత్రి జగన్ చోరవతో అవంతి 7వ ఆర్డు సంక్షేమంతో పాటు పార్కులు డ్రైనేజీలు, సిసి బిటి రోడ్లు, ఓపెన్ జిమ్‌లు సామాజిక భవనాలు, ఇంటింటికి కుళాయిలు వాటర్ ట్యాంక్‌లు జగనన్న కోలనీలుఇలా చేసిన పలు అభివృద్ధి పనులును ప్రజలకు వివరించి మే 13న జరగబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని అఖండ మెజారిటీతో గెలుపించాలని ప్రజలను అభ్యర్ధించడం వేశారు. ప్రజలను జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపండి అనిఅడుగునా రాజన్న పాలన జగనన్నతోనే సాధ్యం అనేలా లంచం లేకుండా వివక్ష చూపకుండా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా వాలంటీర్ల ద్వారానేరుగా మాకు అందిస్తున్న పాలన ఇది మళ్ళీ మీకు ఇలాంటి పాలనే కావాలని ముక్తకంఠంతో పలకడం జరిగింది. ఈకార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషిగా గెలపించలేదని నిరంతరం ప్రజలు మద్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పనిచేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవాలు అందించడం నాకు తెలిసిన పాలన అని, చాలా మంది భీమిలి లో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియా లో ఏవేవో ప్రచారాలు చేస్తు ఉంటారు. వారందరికి నేను చేప్పేది ఒకటే అభివృద్ధి అనేది వాట్సప్, గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలు లోనో కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది ఇదే భీమిలి నియోజకవర్గం లో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలు నను చాలా వరకూ పరిష్కారం చేయడం జరిగింది అని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం భీమిలి రాజకీయ చరిత్రలో ఇదే ప్రపథమం అని జీవీఎంసీ మధురవాడ జోన్‌లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది. అని గడప గడపలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది అని, మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని ఎలక్షన్ కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా అభివృద్ధికి కట్టుబడి చేయడం జరిగింది. అని, గతంలో రెండు సార్లు ఇదే భీమిలి లో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ప్యాన్ గుర్తుపై ఓటేసి మూడోసారి ముచ్చటగా నన్ను యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాట్లాడారు. జీవీఎంసీ వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్లు గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# జనసేనకు భారీ షాక్

విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

వైసీపీలో జనసేన మహిళలు యువకులు భారీగా చేరారు. మంగళవారం 58 వ వార్డుకు చెందిన మండల క్లస్టర్‌యూత్ అధ్యక్షులు బర్రె సంతోష్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజవర్గం వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ సమక్షంలో గుల్లలపాలెంలో నిర్వహించిన యూత్ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు సుమారు రెండు వందల మంది యువతీ యువకులు భారీగా చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదారి ఆనంద్‌కుమార్ మీద అభిమానం నమ్మకంతోనే పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఆనంద్ గెలుపునకు సంపూర్ణ మద్దతునిచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆదారిఆనంద్ కుమార్ మట్లాడుతూ మీ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రధానంగా యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పినకు ప్రధాన్యత ఇవ్వడం జరుగుతు ందన్నారు. హెచ్పీసీఎల్‌లో లోకల్‌గా ఉన్న వారికి 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచలి మున్సిపల్ చైర్మన్ పిల్లరమాకుమారి, పశ్చిమ నియోజవర్గ కో అబ్బర్వర్ పీల ఉమారాణి, కార్పొరేటర్ గులిగిందల లావణ్య, దొడ్డి శ్రీనివాస్, రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాడేరు అసెంబ్లీ టిక్కెట్‌పై కొనసాగుతున్న ఉత్కంఠ

పాడేరు, మార్చి26, ప్రభాతవార్త



అరకుపార్లమెంట్ పరిధిలో ఉన్న పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పొత్తుల్లో భాగంగా బిజెపికి పాడేరు టిక్కెట్ కేటాయించినట్టు ప్రచారం జరుగుతున్నా అధికారికంగా బిజెపి అధిష్టాణం పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి పేరు ప్రకటించకపోవడంతో అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పాడేరు టిక్కెట్ బిజెపికి కేటాయించినట్టు స్పష్టమైన సమాచారం ఉన్నా ఇటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాడేరు టిక్కట్ టిడిపికి కేటాయించే అవకాశాలు ఉన్నాయని అందుకే ఇరుపార్టీల ఆగ్రనాయకులు పాడేరు అసెంబ్లీ అభ్యర్థి పేరు ప్రకటించడంతో జాప్యం అవుతుందని టిడిపి శ్రేణులు ప్రచారం చేస్తున్నారు. అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి పొత్తుల్లో బాగంగా 10 అసెంబ్లీ సీట్లు కేటాయింపు జరిగిందని అయితే రాష్ట్రంలో అభ్యర్థుల పేర్లను బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ డిల్లీలో ప్రకటిస్తుందని అయితే అభ్యర్థుల పేర్లు మాత్రం బిజెపి గోప్యంగా ఉంచుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే వైసిపి పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజును ప్రకటించగా ప్రచారం చేసుకుంటూ నియోజకవర్గ పార్టీ పెద్దలను కలుస్తూ సహకరించాలంటూ కోరుతూ ఉన్నారు. అయితే పాడేరు ఎన్డీఒ కూటమి టిక్కెట్ బిజెపికి కేటాయిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా కురుసా మహేశ్వరరావు పేరు ఖరారు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలుస్తోంది. అయితే పాడేరు ఒక్కసీటే కాకుండా రాష్ట్రంలో బిజెపికి కేటాయించిన ఎంపి అభ్యర్థులను ప్రకటించగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించకుండా జాప్యం చేస్తుంది. అయితే రాష్ట్రంలో బిజెపికి 10 అసెంబ్లీ సీట్లు కేటాయించగా తాజా సమాచారం మేరకు బిజెపికి అదనంగా మరో అసెంబ్లీ సీటు కేటాయిస్తున్నట్టు ఆపార్టీ వర్గాల ద్వారా తెలుసో ్తంది. ఏదిఏమైనా పాడేరు అసెంబ్లీ టిక్కెట్ ఖరారు చేయకుండా ఎన్డీఒ కూటమి జాప్యం చేయడంతో బిజెపి నాయకుల్లో కార్యకర్తల్లో నిరుత్సాహంతో ఉన్నారు.

# 7న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

## కవి సమ్మేళనం పంచాంగ శ్రవణం -ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు -లక్కీడ్రాప్ సీనియర్లకు సత్కారం

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాండ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్‌లు సంయుక్తంగా ఏప్రిల్ 7న ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి నారాయణ్‌లు తెలిపారు. మంగళవారం డైమండ్ పార్కు సమీపంలోని ఒక ప్రయివేట్ హోటల్ అర్బన్ యూనిట్ కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చేస్తున్న ఏర్పాట్లపై సభ్యులతో చర్చిండం జరిగింది ఈసందర్భంగా శ్రీనుబాబు నారాయణ్‌లు పాత్రికేయులతో మాట్లాడుతూ ఏప్రిల్ 7న ఆదివారం ఉదయం 9గంటలకు నగరంలోని సింకా గ్రాండ్‌లో ఉగాది సంబరాలు ప్రారంభమవు తాయన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు తదుపరి నిష్ణాతులైన పండితులచే కవిసమ్మేళనం పంచాంగ శ్రవణం కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. తదుపరి పండితుల ను పలువురు సీనియర్ జర్నలిస్టులను సత్కరించడం జరుగుతు ందన్నారు. అతిథుల ప్రసంగాలు అనంతరం పంచాంగం పుస్తకాలను అందజేస్తామన్నారు. మధ్యాహ్నం విందుభోజనం వరకు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు లక్కీడీప్ నిర్వహించబ డును, దసరా పండుగను అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించామని అదే రీతిన ఉగాది సంబరాలను భారీ ఎత్తున నిర్వహిస్తా మన్నారు. కావున ఆయా కార్యక్రమాల్లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్‌లు నిరంతరం పాటుపడుతున్నా యన్నారు. తమ సభ్యల సంక్షేమమే ప్రధానమన్నారు. ఈసమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్‌రావు, ఏపి బ్రాడ్ కాస్ట్ అర్బన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె మురళీ కృష్ణ చింతా ప్రభాకర్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీఆర్‌టీఎస్ రోడ్డులో కారు బీభత్సం

## ముగ్గురికి తీవ్రగాయాలు, నుజ్జునుజైన రెండు ద్విచక్ర వాహనాలు

ఆరిలోవ, మార్చి 26, ప్రభాతవార్త



విశాఖ సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న బీఆర్‌టీఎస్ రోడ్డులో మంగళవారం రాత్రి ఒక కారు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలు పాలయ్యారు. ట్రాఫిక్ సీఐ కెవిఎస్‌వి ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమంతవాక నుండి సింహాచలం వెళ్ళే బీఆర్‌టిఎస్ రోడ్డులో స్కోడా రాపిడ్ కార్ అదుపు తప్పి డివైడర్ దాటి సింహచలం నుండి ముడసర్లోవ వెళ్ళే వాహనాలపై దూసుకెళ్ళింది. దీంతో అటువైపుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. రెండు ద్విచక్రవాహనాలు నుజ్జునుజై య్యాయి. వెంటనే స్థానికులు సహాయంతో గాయాలైన వ్యక్తులను దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ప్రమాదం జరిగిన చోటుకు వెళ్ళి వివరాలు సేకరించారు. అయితే కారు డ్రైవరు మాత్రం కారును ప్రమాద ఘటన వద్ద వదిలి పెట్టి పరారైనట్లు సమాచారం.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMED ABDUL AZAM S/O ABDUL SATTAR R/O 11-37-7, AZEEMABAD, NEW GAJUWAKA, VIZAG changing my name from MOHAMMED ABDUL AZAM to MOHAMMAD ABDUL AZAM S/O ABDUL SATTAR henceforth being called as MOHAMMAD ABDUL AZAM for all purposes. (Ro.No. 55970)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బ్రాంచ్, # 31-27-56/7, అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా, దువ్వాడ స్టేషన్ రోడ్డు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. ఫోన్ : 0891-2747599, మొబైల్ : 7625079173

Email : vizagsteelplant@canfinhomes.com

(CIN No.: L85110KA1987PLC008699)

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన

[proviso to rule 8 (6)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.03.05.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే ఋణగ్రహీతలు : శ్రీ మాట్లా రామకృష్ణ & శ్రీమతి మాట్లా శాంతి కుమారి, హామీదారు : శ్రీ నేతాల శేషగిరి వార్లను తేది.26.03.2024 నాటికి రూ.38,99,708/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.32,70,000/- (అక్షరాల ముప్పై రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు రూ.3,27,000/- (అక్షరాల మూడు లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్‌ఆర్‌ఓ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చినముషిడివాడ గ్రామం యొక్క సర్వే నెం.182/2 ప్రకారం ప్లాట్ నెం.31 నందు టీచర్స్ లే-అవుట్, సుజాత నగర్ ఏరియా వద్ద గల మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లులోని 178 చ॥గ॥లు విస్తీర్ణం నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 44.5 చ॥గ॥లు లేదా 37.207 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం నందు "నవనిర్మాణ్ అవశ్య-1 యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 825 చ॥అ॥లు + కామన్ ఏరియా 275 చ॥అ॥లు = 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు : ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.33, పడమర : ప్లాట్ నెం.30, దక్షిణం : ప్లాట్ నెం.35. కొలతలు : తూర్పు నుండి పడమర : 40'.0" అ॥లు లేదా 12.19 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 60'.0" అ॥లు లేదా 18.29 మీ॥లు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-1 తో ఉన్న నివాసయోగ్యమైన యూనిట్ యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం : లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.

ఇ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.com లింకను చూడగలరు.

తేది : 26.03.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన పెంటకోట విజయ్



మునగపాక, మార్చి 26, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి రమేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఎన్నికల ప్రచారలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విజయ్ కలిసి గత 20సం.గా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి స్థలాన్ని ఇచ్చి సొంత ఖర్చుతో పార్టీ కార్యాలయం నిర్మాణం చేసినందుకుగాను విజయ్‌ని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సార్వత్రిక ఎన్నికల్లో యువత ఎక్కువ బాధితులు తీసుకొని కష్టపడి పార్టీ అధికారంలో తీసి రావడానికి కృషి చేయాలని చంద్రబాబు ఆదేశించారని విజయ్ పేర్కొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీల తెరిపించడం కోసం మేనిఫెస్టోలో చేర్చండి.. రైతులు వినతి



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యాన్ ఫెస్టులో చేర్చాలని కోరుతూ మంగళవారం ఫ్యాక్టరీ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు నాయకులు పాయకరావుపేట వైఎస్ఆర్ సిపి అభ్యర్థి కంబాల జోగులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనితలకు వేరు వేరు చోట్ల వినతిపత్రాలు అందజేశారు. వారు ఇరువురు స్పందిస్తూ ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి కావలసిన చర్యలు తీసుకుంటామని మ్యాన్ ఫెస్టులో చేర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు నాయకులు ఎం.రాజేష్, ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు జీ.గోవిందరావు, కె.సత్యనారాయణ, ఎ.నారాయణమూర్తి, కె.వెంకటేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

### లేకపోతే ఇబ్బందులు తప్పవు: ఆర్వో గీతాంజలి



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

వివిధ రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాలు విషయంలో అనుమతులు తప్పనిసరిగా ఉండాలని లేకపోతే ఇబ్బందులు తప్పవని ఎన్నికల నియమావళి వర్తిస్తుందని దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల్లో వివిధ విభాగాల్లో బాధ్యత వహిస్తున్న ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్.ఓకే. గీతాంజలి మాట్లాడుతూ పోటీ చేసే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు మిగతా ప్రచారాలకు సంబంధించిన వివిధ రూపాయలకు సంబంధించి తప్పనిసరిగా ఆర్వో కార్యాలయం నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని అనుమతులు లేకుండా ఏ ఒక్కరి వ్యవహరించిన అది కోడ్ ఉల్లంఘన లోనికి వస్తుందని చెప్పారు. భారీ బహిరంగ సభలు మిగతా కార్యకలాపాలు ప్రచారాలకు సంబంధించి ఉంటే అటువంటి వాటికి అనుమతులు జిల్లా కలెక్టర్ ద్వారా పొందాల్సి ఉంటాదని చెప్పారు. ప్రచారాలు విషయంలో శాంతి యుతమైన వాతావరణంలో ప్రచారాలు నిర్వహించాలని తప్ప విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారాలు ఉండకూడదని వ్యక్తిగత దోషం ఉండకూడదని సూచించారు. రాజకీయాలు ప్రచారాలు నిర్వహించే సమయంలో ఎన్నికల నిఘా విభాగం వీడియో రికార్డ్ చేస్తుందని అనుమతి తీసుకోకుండా వాహనాలు ఇతర ప్రచారాలు నిర్వహిస్తే వాటిపై కూడా నిఘా ఉంటుందని చెప్పారు ప్రచారానికి సంబంధించిన ఎక్కడైనా గోడపత్రికలు, పార్టీ జెండాలు ఉపయోగిస్తే ఆ ఇంటి వారి అనుమతి తీసుకుని చేయాలి తప్ప అనుమతి లేకుండా చేస్తే కోడ్ ఉల్లంఘనలోకి వస్తుందని చెప్పారు .ప్రచారాలు నిర్వహించే రాజకీయ పార్టీలు ముందుగా ఏ గ్రామాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. సమాచారం అందజేయాలని ఆ మేరకు ఎంసీఏ టీము ఉంటుందని తెలిపారు. ప్రచారానికి ఉపయోగించే ప్రతి ఒక్కటి కూడా అభ్యర్థి ఖర్చుల్లోకి వర్తిస్తుందని సభలో సమావేశాలతో పాటు ఇతర నిర్వాహణలకు సంబంధించి పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వెంటనే 24 గంటల లోపల అనుమతులు మంజూరు చేయబడతాయని అందుకు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుందని ఆర్వో గీతాంజలి సూచించారు. కులపరమైన ప్రసంగాలు గాని కులపరమైన ప్రచారాలు గాని ఉండకూడదని కులాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అడిగేటట్లు ప్రయత్నించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన పరిగణలోకి తీసుకుంటామని అన్నారు అభ్యర్థులు ప్రచారాలు విషయంలో తూ..చా.. తప్పకుండా నిబంధనలకు లోబడి చేయాలని ప్రార్థన మందిరాల్లోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లోని ప్రచార నిర్వహించకూడదని చెప్పారు. ఇప్పటికే కోడ్ అమల్లో ఉందని దాన్ని దృష్టిలో ఉంచుకొని పోటీ చేసే అభ్యర్థులు తరఫున ఎవరైతే ప్రచారాల్లో బాధ్యత తీసుకుంటున్నారు. అటువంటివారు తప్పనిసరిగా నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని ప్రతిదీ వీడియో చేయడం జరుగుతుందని, దాని ఆధారంగా ఖర్చులు కూడా అభ్యర్థి జాబితాలోకి వెళుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వారు 40 లక్షల వరకు ఖర్చు పెట్టడానికి అవకాశం ఉందని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి వారు 95 లక్షల వరకు ఖర్చు పెట్టడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ,దాన్ని దృష్టిలో ఉంచుకొని ఖర్చు చేయాలి తప్ప మించి ఖర్చు చేయడానికి లేదని చెప్పారు. ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో ఐదు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాయకరావుపేట ఎండిఓ, కే.స్వప్న మాట్లాడుతూ సభలు సమావేశాలు నిర్వహణకు సంబంధించిన ఎటువంటి అనుమతులు తీసుకోవాలి అభ్యర్థులు ఎటువంటి నిబంధనలకు లోబడి ప్రచారాలు నిర్వహించాలని అభ్యర్థుల తరఫున హాజరైన రాజకీయ పక్షాల బాధ్యులకు వివరించారు. ఆర్టీవో ఇన్‌స్పెక్టర్ కాశి మాట్లాడుతూ ప్రచారాలకు ఉపయోగించే ఎటువంటి వాహనానికైనా ముందస్తుగా సంబంధిత డాక్యుమెంట్స్ ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని అది ప్రచారానికి ఉపయోగించే ప్రతి వాహనానికి వర్తిస్తుందని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వాహనాలకు కూడా ఆర్ ఓ కార్యాలయం నుంచి నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకోవాలని చెప్పారు. బహిరంగ సభలోగాని వీధిలో సమావేశాలకు గాని ఎటువంటి ప్రచారానికైనా లౌడ్ స్పీకర్లు ఉపయోగిస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, అనుమతి తీసుకోకపోతే సీజ్ చేయడం జరుగుతుందని ఆర్.ఓ గీతాంజలి హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు శ్రీకాంత్, రమణారావుతోపాటు సూర్యనారాయణ, సూర్యకళ, ఎండిఓ వి.శ్రీనివాసరావు, డిటి సత్య నారాయణ, ఎన్నికల డిటి చైనులు తోపాటు టిడిపి, బిజెపి, జనసేన, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

యలమంచిలి, మార్చి 26, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామ్‌నగర్‌కు చెందిన శ్రీరామదాసు ప్రేమ్ కుమార్(25) ప్రమాదవశాత్తు మార్చి 13న ప్లంబింగ్ వర్క్ చేస్తూ బాత్రూం స్లాబ్ పైనుంచి కింద పడటంతో వెంటనే యలమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ తరలించారని టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. సోమవారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించాడని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ ఎస్ఐ పాపినాయుడు తెలిపారు.

## రైలు నుండి జారిపడటంతో యువకుడు తీవ్ర గాయాలు

యలమంచిలి, మార్చి 26, ప్రభాతవార్త



యలమంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుండి జారిపడటంతో యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. మంగళవారం యలమంచిలి పట్టణంలో రైల్వేస్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడటంతో చంద్రమౌళి తీవ్ర గాయపడ్డాడు. వెంటనే రైల్వే సిబ్బంది యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైలు ప్రమాదంలో గాయపడిన యువకుడు చంద్రమౌళి అచ్చుతాపురం సమీపంలో గల పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్నాడు. స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం నుండి ట్రైన్‌లో వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రైన్ నుండి జారి పడటంతో గాయాలు పాలయ్యాడని అతని స్నేహితులు తెలిపారు.



పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల్లో అభ్యర్థులు వ్యవహరించాల్సిన ప్రచారాలు విషయంలో వాహనాల అనుమతిపై నియమ నిబంధనలను తెలియజేస్తున్న ఆర్టీవో అనకాపల్లి ఇన్‌స్పెక్టర్ కాశి ఆర్వో గీతాంజలి సమక్షంలో తెలియజేస్తున్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ప్రచారాలకు అనుసరించాల్సిన నియమావళి పత్రాలను అందజేసిన ఆర్వో గీతాంజలి



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో ఆయా పార్టీలకు సంబంధించి పోటీలలో ఉన్న అభ్యర్థులకు ఎటువంటి నియమాలు తీసుకోవాలి ఎటువంటి అనుమతులు పొందాలి అనేది తెలియజేసే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చే నిబంధనలను తెలియజేసి ఆ పత్రాలను పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాజకీయ పక్షాల సమావేశంలో పలు విషయాలు మాట్లాడిన అనంతరం ఎటువంటి అనుమతులు పొందాలి ఏ విధంగా ఎన్నికల కోడ్‌కు లోబడి ఉండాలి అనేది తెలియజేశారు.

## బూడి ముత్యాల నాయుడుకు వీసం అభినందనలు



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి పార్లమెంట్ అభ్యర్థిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడును ప్రకటించడంతో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కృతజ్ఞతలు తెలుపుతూ ముత్యాల నాయుడు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసి ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. విజయానికి కష్టపడి పని చేస్తామని ఆయనతో చెప్పారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించడమే నా ధ్యేయం

### -విశాఖ అభివృద్ధికి మరింత కృషి -ఎన్ డిఎ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్

గాజువాక,మార్చి 26,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించడమే ధ్యేయంగా, విశాఖ అన్నివిధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని విశాఖ పార్లమెంట్ ఎన్‌డిఎ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. సోమవారం గాజువాక యాదవ్ జగరాజుపేట గ్రీన్ సిటీ కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి, జనసేన, బిజెపి, ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీభరత్ పాల్గొనగ, ఆయనతో పాటు జనసేన తెదేపా బీజేపీ ఉమ్మడి గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, బీజేపీ గాజువాక కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, జనసేన గాజువాక ఇన్‌చార్జ్ కోన తాతారావు ముఖ్య నేతలు హాజరైన ఈ సమావేశంలో శ్రీ భరత్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని.. ఉక్కు కార్మికులు, నిర్వాసితుల హక్కులు పరిరక్షణ ప్రజా ఎజెండగా పనిచేస్తామని అన్నారు. విశాఖను డ్రగ్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా వైకాపా ప్రభుత్వం మార్చిందని విమర్శలు గుప్పించారు. పరిశ్రమల మంత్రి అమర్నాథ్ శాఖకు పని చెప్పకుండా నోటికి పని చెప్పి పవన్ కళ్యాణ్‌తో సహా ఎందరో పెద్దలపైన అనుచితమైన వ్యాఖ్యలు చేశారని అన్నారు రాజకీయాలకు ఇటువంటి పరిస్థితులు రాకూడదని అన్నారు. గాజువాక నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను శాసనసభ్యుడిగా ఎన్నికైతే నియోజవర్గ సమస్యలు తొలినాల్లోనే శాశ్వత పరిష్కారం చేస్తానని అన్నారు. గాజువాక భూ సమస్యపై, టోల్ గేటు, విశాఖ స్టీల్ పైన ప్రైవేటు వ్యతిరేకంగా గంగవరం పోర్ట్, మత్స్యకార సమస్యలు, ఏపీఐసీసీ సమస్యలతో పాటు నియోజకవర్గంలోని అన్ని సమస్యలు మొదట మూడు నెలలలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమి ఇచ్చిన ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ పరస్పర సహాయ సహకారాలు తీసుకుంటూ జగన్మోహన్ రెడ్డి హటావో ఆంధ్రప్రదేశ్ బచావో నినాదంతో వైసిపి పాలనకు రాజకీయంగా చరమగీతం పాడదామని జనసేన,బీజేపీ నేతలు కోన తాతారావు, కర్ణంరెడ్డి నరసింగరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి గంధం వెంకట్రావు, టిడిపి కార్పొరేటర్లు బోండా జగన్, ముల్లి ముత్యాల నాయుడు, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు గుంటూరు శంకరరావు, దినకొండ కృష్ణంరాజు, బాట శ్రీనివాస్, సోమరాజు, టిడిపి నాయకులు పుచ్చ విజయకుమార్, విల్లా రామ్మోహన్ కుమార్, పులి వెంకటరమణారెడ్డి, అనంతలక్ష్మి, జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ట్రైనింగ్ టీం వారి ఆధ్వర్యంలో దక్షత శిక్షణ కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 26, ప్రభాతవార్త





జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం, విశాఖ పట్నం వారి సమావేశ మందిరం నందు జిల్లా ట్రైనింగ్ టీం వారి ఆధ్వర్యంలో దక్షత శిక్షణ కార్యక్రమం 3 రోజులపాటు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ప్రారంభించారు. డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం 10 మంది పట్టణ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు, స్టాఫ్ నర్స్‌లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల నందు ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని, మాతృ మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ గర్భవతి 12 వారాల లోపు నమోదు చేసుకోవాలని, హైరిస్క్ గర్భవతులను త్వరిత గతిన గుర్తించి మెరుగైన వైద్య సహాయం నిమిత్తం రిఫరల్ హాస్పిటల్‌కు పంపవలెనని ఆదేశించారు. ఈ సమావేశంలో డా.బి.ఉమావతి, డా.సమత, జిల్లా ఆర్బీఎస్‌కె సమన్వయకర్త, డా.షర్మిల, గైనకాలజిస్ట్, ఐ.మనోరమ, కె.ధర్మేంద్ర, హెఈఈఓ, నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ కుటుంబాలకు చెందిన 55 మంది గిరిజనులు సిపిఎంలో చేరిక



వి.ఆర్.పురం, మార్చి 27, ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏజెన్సీలో ఘర్ వాపసి (సొంతగూటికి) చేరే కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇందులో భాగంగా దశాబ్దాలుగా సిపిఎంలో ఎర్రజెండా నీడన ఉండి, గత ఎన్నికల సమయంలో సిపిఎంని వీడి వైసిపిలోకి వెళ్ళిన వారు ఒక్కరొక్కరుగా తిరిగి సిపిఎం లోకి వస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని ముల్కనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ కుటుంబాలకు చెందిన 55మంది గిరిజనులు సిపిఎంలో చేరారు. వారందరికీ సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు పార్టీ కండువాలు వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సవలం మారయ్య, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, వడ్లాడి రమేష్, కుంజా నాగిరెడ్డి, గుండిపుడి లక్ష్మణ్ రావు, పులి సంతోష్ కుమార్, స్థానిక సిపిఎం నాయకులు, పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో తరచూ ఆగుతున్న ఆర్టీసీ బస్సులు

### విధులకు వెళ్లే వారికి తప్పని తిప్పలు -దారకొండ ఘాటి రోడ్డులో మరమ్మత్తులకు గురైన రెండు ఆర్టీసీ బస్సులు -ఘాటి రోడ్లలో కండిషన్‌లో ఉన్న బస్సులను నడపాలి.. వివిధ శాఖల ఉద్యోగులు డిమాండ్

గూడెంకొత్తవీధి, మార్చి26, ప్రభాతవార్త



అంతర్రాష్ట్ర రహదారి దారకొండ ఘాటి రోడ్‌లో సాంకేతిక లోపంతో తరచూ ఆర్టిసి బస్సులు మరమ్మతులకు గురై ప్రయాణీకులకు వివిధ శాఖలకు విధులకు హాజరయ్యే వారికి చుక్కలు చూపిస్తున్నాయి. మంగళవారం గుమ్మిరేవులు సీలేరు ప్రతిరోజు వెళ్లే బస్సులు మరమ్మత్తులతో ఘాటి మార్గమధ్యంలో ఆగిపోవడంతో నర్సీపట్నం చింతపల్లి గూడెం ప్రాంతాల నుండి ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ శాఖలకు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు నానా అవస్థలు పడి విధులకు చేరుకున్నారు. తరచూ మరమ్మతులకు గురై ఆర్టీసీ బస్సులు ఆగిపోతుంటే విధులకు వెళ్లడం ఎలా అంటూ ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు. కండిషన్లో లేని బస్సులు గాటిరోడ్లలో నడపడం వల్లే ఈ దుస్థితి తరచూ నెలకొంటుందని రెండు బస్సులు ఆగిపోవడంతో దాదాపు మూడు గంటల పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వాపోయారు. అనంతరం మెకానిక్ సహాయంతో బస్సులను యధావిధిగా ప్రయాణం సాగించారు. తక్షణమే నర్సీపట్నం ఆర్టీసీ యాజమాన్యం స్పందించి కండిషన్లో ఉన్న బస్సులను ఘాటి రోడ్లలో నడిపే చర్యలు చేపట్టాలని కోరారు.

## రానున్న ఎన్నికల్లో సమిష్టి నిర్ణయంతో ముందుకు వెళతాం : కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి



గాజువాక, మార్చి 26, ప్రభాతవార్త

ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, రానున్నఎన్నికల్లో ప్రజాభిప్రాయంమేరకు సమిష్టిగా ముందుకు వెళ్తామని 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామంలో కేజీఆర్ యువసేన నాతయ్యపాలెం ఆధ్వర్యంలో గ్రామ స్తులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉంటూ ఒకరికి ఒకరు పరస్పర సహకరములు అందించుకోవడం, నాతయ్యపాలెం గ్రామములో అభివృద్ధిలో పాలుపంచుకోవడం, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సమిష్టి నిర్ణయం తీసుకోవడం,తదితర అంశాలపై తీర్మానం జరిగింది. జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామంలోని పెద్దలు, నాయకులు గోపిశెట్టి ఆదినారాయణ, చెట్టు బోయిన అప్పారావు, సంద్రన్ వరహాల రాజు, గోపిశెట్టి శ్రీను, గని నర్సింగ్, సనత్ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు



గాజువాక,మార్చి 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు పరిధి క్వారీ రోడ్డులో గల శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల స్వీట్లు, పిండి వంటలతో సారి ఊరేగించి భక్తులు మొక్కు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంశీ రెడ్డి స్థానికులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## పారిపల్లెమ్మ అమ్మవారిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

మునగపాక, మార్చి 26, ప్రభాతవార్త



మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో కొలువై ఉన్న పారిపల్లెమ్మ జాతర మంగళవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు దొడ్డి రమేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా సుమారు 10 గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తుంటారు. ఉదయం నుండి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

### పట్టించుకోవాలంటూ స్థానికుల ఆవేదన

యలమంచిలి, మార్చి 26, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమకు వచ్చిన నచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా పట్టణంలో నూతనంగా గృహ నిర్మాణం చేపట్టేవారు అందరి పట్ల ఒకలా వ్యవహరించకుండా నాయకులు అండదండలు ఉన్నవారికి, స్థితి మంతులు పట్ల ఒక విధంగా వ్యవహరిస్తున్న పట్టణంలోని చర్చనీయంగా మారింది. పట్టణంలోని నూతనంగా నిర్మించే గృహాలు నిర్మాణం ప్రారంభించే ముందు మున్సిపల్ అధికారులను సంప్రదించి మున్సిపాలిటీలో స్థలానికి తగ్గట్టుగా ప్లాన్ అప్రూవల్‌ను పొందుతున్నారు. కానీ నిర్మాణం చేసేటప్పుడు ప్లాన్‌లో ఉన్న విధంగా కాకుండా తమకు నచ్చిన విధంగా నిర్మాణాలను చేపడుతున్నారు. దీనిని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసింది పోయి నిర్మాణాలన్నీ పూర్తయ్యాక అప్పుడు గృహ యజమానులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అయితే కనీసం వారి పక్కన చూడడానికి కూడా వీరికి ఇబ్బందికరంగా మారింది. కనీసం వారిని ప్రశ్నించడానికి కూడా మీరు భయపడుతున్నారు. వీరికి నోటీసులు ఇవ్వడానికి కూడా అటుగా చూడటం లేదు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అదే సాధారణ వారైతే తక్షణం వారి మీద జులుం ప్రదర్శించి నిర్మాణాలు ఆపివే స్తున్నారు. వీరికి గాని నచ్చకపోతే నిర్మించిన నిర్మాణాలను కూడా ప్లాన్ ప్రకారం లేవంటూ కూల్చివేస్తు న్నారు. ఇది అందరికీ ఒకే విధంగా వ్యవహరించాలి కానీ కొందరికి ఒకలా కొందరు పట్ల వీరు వ్యవహార శైలిని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నత అధికారులు యలమంచిలి టౌన్ ప్లానింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి టౌన్ ప్లానింగ్ అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నిర్మాణ దశలోనే టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ నిర్మాణాన్ని ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్నారా లేదా అని చూస్తే సరిపోతుందని నిర్మాణం పూర్తయ్యేక హడావుడి ఎక్కువగా చేస్తున్నారంటూ పలువురు ఆక్షేపిస్తున్నారు.

## జీకేవీధిలో పది పరీక్ష కేంద్రాలను సందర్శించిన డిడి కొండలరావు



### మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు : డిడి

గూడెంకొత్తవీధి, మార్చి 26, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే డిబార్ చేసి చర్యలు చేపడతామని డిడి కొండలరావు అన్నారు. మంగళవారం జీకేవీధిలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీలు నిర్వహించి విద్యార్థులు రాస్తున్న పరీక్ష విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఉన్నత చదువులకు పదవ తరగతి పరీక్షలు కీలకమని సూచించారు. మాస్ కాపీయింగ్‌కి పాల్పడితే ఉన్నత చదువులకు ఇబ్బందులు తప్పవని విద్యార్థులు గమనించాలని అన్నారు. చూసి రాతలకు యాజమాన్యం ఎట్టి పరిస్థితులలో సహకరించరాదని సహకరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతంగా పరీక్షలు జరుగుతుండడంతో ఆర్వినగర్ రింతాడ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని అనారోగ్యం బారిన పడిన వారిని తక్షణమే ఆసుపత్రులకు చేర్పించి పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు.

## చింతూరులోని సంత పాట

### భారీ నష్టంలో ఉన్నందున గడువు పెంచాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

చింతూరు,, మార్చి 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కలెక్టర్ కార్యాలయం నందు చింతూరు సంత సభ్యులు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, రాములమ్మలు చింతూరు సంతపాటలో నష్టపోయినందున, గోదావరి వరధల మినహాయింపు ఇవ్వలేదని, దళారుల వల్ల భారీ నష్టం చేకూరిందని సంతపాటను ఎలక్షన్ కోడ్ ఉన్నందున గడువును పెంచి మరో అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే సదరు వినతిని చింతూరు ఐటిడిఎ పిఓకి రిఫర్ చేశారు. అనంతరం ఆదివాసీ మహిళా సంఘానికి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంత సభ్యులు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, రాములమ్మలు, ఆదివాసీ నాయకులు బాడిశ బిక్షం దొర, తుర్రం సుబ్బయ్య, సరియం బుచ్చయ్య, కరక శ్రీను, చూటూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనకాపల్లి మండలంలో భరత్ ప్రచారం



అనకాపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని తమ్మయ్య పేట, పెద్ద సంపత్ పురం, చిన్న సంపత్‌పురం గ్రామాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ ఇంటింటికి ప్రచార కార్యక్ర మం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి మే నెల 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడంతో ప్రజల సంపూర్ణ మద్దతు వైఎస్ఆర్సిపికి ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గంగుపాం నాగేశ్వరరావు, మొల్లేటి శివాజీ, నీలకంఠం ఎస్ లక్ష్మి, మర్రిపల్లి శోభ, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి26, ప్రభాతవార్త



వేసవిలో జిల్లాలోనున్న గ్రామాలు, పట్టణాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఆర్.డబ్ల్యు.ఎస్., గ్రామ పంచాయితీ, పురపాలక, నగరపాలక అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలలో పరిస్థితులను గమనిస్తూ ఇంజనీరింగు, ఇతర సాంకేతిక సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. భూగర్భ జలాల నీటి మట్టాలను అంచనా వేస్తూ తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలన్నారు. జిల్లాలో మరమ్మత్తులకు గురైన 51 బోరు బావులను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. మండల, గ్రామ స్థాయిలో గల వాస్తవ పరిస్థతులను గూర్చి స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తగిన విధంగా స్పందించాలన్నారు. అవసరమయ్యే నీళ్ళ ట్యాంకుల గూర్చి ముందుగానే జాగ్రత్తపడాలన్నారు. నీటి వాడకం, చెరువులు కుంటలను పరిరక్షింకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖ, నర్సీపట్నం, యలమంచిలి పురపాలక, అనకాపల్లి జివియంసి శాఖల అధికార్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



కూనవరం, మార్చి 26, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఇది. అల్లూరి జిల్లా కూనవరం మండలం పొట్లవాయిగూడెం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం నర్సింగపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సోయం సాంబయ్య (48) వెంకటాయపాలెం గ్రామానికి చెందిన అతని స్నేహితుడు మడకం రాజు మోటారు సైకిల్‌పై సరుకుల కోసం కూనవరం వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా వెనుక నుండి మిర్చిలోడ్‌తో వచ్చిన టాటా ఎసి వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ మీద నున్న ఇద్దరు ప్రమాదానికి గురి కావడం జరిగిందది. అనంతరం వారిని 108 వాహనంలో కోతులగుట్ట ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఉపాధ్యాయుడు సాంబయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన మడకం రాజును మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు. మృతుడు సాంబయ్యకు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహానికి మంగళవారం పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘోరరోడ్డు ప్రమాదం..పల్టీకొట్టిన కారు!

## అదృష్టవుశాత్తూ ప్రాణాలతో బయటపడ్డ యజమాని త్రిమూర్తులు

కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని కొయ్యూరు కోలనివద్ద ఘోరరోడ్డుప్రమాదం సంభవించింది. కారు అదుపుతప్పి వేగంగా రోడ్డుప్రక్కగా ఉన్న పశువుల పాకమీదకు దూసుకెళ్లి, పల్టీకొట్టింది. అయిదే అదృష్టవుశాత్తూ కారుడ్రైవ్‌చేస్తున్న యజమాని ఉపాధ్యాయుడు మొట్టడం త్రిమూర్తులు స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. కొయ్యూరువైపు నుండి మంప వైపువెళ్తోన్న వేగనార్‌కారు డ్రైవ్‌చేస్తున్న ఉపాధ్యాయుడు మొట్టడంత్రిమూర్తులు కొయ్యూరుకోలనివద్ద కారులోనికి బ్యాగు సర్దేప్రయత్నంలో కనురెప్పపాటులో మలుపువద్ద కారుఅదుపుతప్పి రోడ్డుప్రక్కగాఉన్న పశువులపాకమీదకు దూసుకెళ్లి, పల్టీకొట్టి నుజ్జునుజ్జయింది. అయితే కారుడ్రైవ్ చేస్తున్న ఉపాధ్యాయుడు మొట్టడం త్రిమూర్తులు మాత్రం స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రమాదసంఘటనా స్థలాన్ని చూసినవారెవరైనా అక్కడ ప్రాణనష్టం సంభవించిఉంటుందని భావించేంతలా ప్రమాదదృశ్యం కనిపిస్తోంది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# ఒత్తిడినితట్టుకునే ఏకైకమార్గం..యోగా,ధ్యానం!

## 'గైడెన్స్'తోవిద్యార్థులు 'కెరీర్'ను తీర్చిదిద్దుకోవాలి-ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థ



కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త

ఒత్తిడిని తట్టుకుని ఏ సమస్యనైనా అధికమించే ఏకైకమార్గం యోగా,ధ్యానం ఒక్కటేనని, దీనిని అనుసరించి విద్యార్థులు కూడా పరీక్షలసమయంలో యోగా,ధ్యానాన్ని ఆచరించి పరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించవచ్చునని ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థ టీచర్స్ అరుణకుమారి, జెవిగిరిబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సిఎహెచ్‌స్కూలు ఆవరణలో ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు కెరీర్‌గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా టీచర్సు మాట్లాడుతూ– అభిరుచిగల రంగాన్నే ఎంచుకోవాలని, ఎంచుకున్న రంగంలో కష్టంతోకాకుండా, ఇష్టంతో వ్యవహరిస్తే మంచిఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థులు కష్టంతోకాకుండా. ఇష్టంతో అభ్యసించాలన్నారు. కెరీర్‌గైడెన్స్‌తో కూడిన కరపత్రాలను విద్యార్థులకు పంచిపెట్టారు.

### ఆకట్టుకున్న ఈటీవి పాడుతాతీయగా సింగర్ ధీరజ్ :

కాగా ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా విచ్చేసిన ఈటీవి పాడుతాతీయగా సింగర్ దొంతంశెట్టి ధీరజ్ తన గానంతో ఆకట్టుకున్నారు. విద్యార్థులచే వందేమాతరం గీతంపాడించారు. ఆర్ఆర్ఆర్ చలనచిత్రంలోని పాటలుపాడిన ధీరజ్ అందరినీ ఆకట్టుకున్నారు. మార్చి20న నర్సీపట్నం సత్యసాయి బాబామందిరంలో సంపూర్ణ వందేమాతరం గీతాన్ని 77సార్లు నిర్విరామంగా ఐదుగంటలపాటు ఆలపించి భారత్ టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం సంపాదించిన సింగర్ ధీరజ్‌ను పలువురు దుశ్శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో గాయకుడుగా ధీరజ్ మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థ సభ్యులు పాటిగణేష్, రాజ్, రోషన్, సింగర్ ధీరజ్ తండ్రి రాజేష్, హెచ్‌డబ్లుఓ దుమంతివేణు,ఉపాధ్యాయులు శేఖర్,జుర్రావరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్త్‌సబ్‌సెంటర్‌ను తనిఖీచేసిన జిల్లాటాస్క్‌ఫోర్స్

కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త



మండలంలోని హెల్త్‌సబ్‌సెంటర్‌ను మంగళవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ తనిఖీలో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశా వర్కర్ల రికార్డులను పరిశీలించారు. అలాగే సబ్‌సెంటర్‌ను క్షుణ్ణంగా తనిఖీచేసారు. ముఖ్యంగా ఆర్‌సిహెచ్ అలాగే హెచ్ఎంఐఎస్ రిపోర్టులను తనిఖీచేసిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, రికార్డులన్నీ సక్రమంగా ఉండటంతో సంతృప్తివ్యక్తంచేసారు. ఈ తనిఖీకార్యక్రమంలో ఎస్ఓ కైలాష్, డిపిఓ సతీష్, రాజేంద్రపాలెం పిహెచ్ఎన్ భవాని, హెచ్‌వి లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణకుమారి, ఎఎన్ఎంలు లక్ష్మీ, చెల్లాయమ్మ, హెల్త్‌అసిస్టెంటు శేఖర్, ఆశావర్కరు తదితరులు పాల్గొన్నారు.

# ఒంట్లో'బాధ'..కంట్లో'కన్నీరు' దాచుకుని..!

## తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ పరీక్షరాస్తున్న పదోతరగతి విద్యార్థిని



కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త

తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ ఒంట్లో బాధ, కంట్లో కన్నీరు దాచుకుని పదోతరగతి పరీక్షరాస్తున్న ఓ విద్యార్థిని విచారదృశ్యమిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రేవళ్లపంచాయితీ, ఆర్.కంఠారం గ్రామానికి చెందిన మామిడి శ్యామల(15) మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం బాలికల గిరిజనసంక్షేమ ఆశ్రమోన్నతపాఠశాలలో పదోతరగతి చదువుతోంది. అయితే గతకొన్నిరోజులుగా విద్యార్థిని శ్యామల తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతోంది. అయితే ఈలోగా పదోతరగతి పబ్లిక్‌పరీక్షలు సమీపించాయి. దీనితో చేసేదిలేక, పరీక్షలకు గైర్హాజరవలేక తీవ్రమైన వెన్నునొప్పి భరిస్తూనే ఈనెల18నుండి కొయ్యూరు గురుకులపాఠశాల పరీక్షాకేంద్రంలో పరీక్షలు రాస్తోంది. పరీక్షసమయంలో విద్యార్థిని వెన్నునొప్పితో పడుతున్న ఆపసోపాలు చూసినవారెవరైనా విచారం వ్యక్తంచేయకుండా ఉండలేరు.

# రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి!

## అగ్నిబాధితురాలికి నిత్యావసరాలు అందించిన సర్పంచ్

కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త



ఇటీవల ఇల్లుదగ్ధమై సర్వంకోల్పోయిన అగ్నిబాధితురాలు కుటుంబానికి ప్రభుత్వం రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కొయ్యూరుసర్పంచ్ మాకాడబాలరాజు, గిరిజన సంక్షేమసంఘ అధ్యక్షుడు మాకాడబూర్జులయ్య డిమాండ్ చేసారు. మండలంలోని కొయ్యూరులో ఈ శనివారం గ్రామానికిచెందిన గారసూర్య కాంతం పూరిల్లు దగ్ధమై బంగారు,వెండి ఆభరణాలు, నిత్యావసరసరుకులు, తిండిగింజలు, బట్టలు కాలిబూడిదై సుమారు రూ.4లక్షల ఆస్తినష్టం సంభవించిన విషయం తెలిసిందే. ఈమేరకు మంగళవారం బాధితురాలు సూర్యకాంతంను ఓదార్చి 50కిలోలబియ్యం, నిత్యావసరసరుకులు, గృహోపకరణసామాగ్రి అందజేసారు. కార్యక్రమంలో బూదరాళ్ల రాములమ్మ, బూదరాళ్లనాగరాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వంతెనను ఢీకొట్టినబైక్-వ్యక్తికి తీవ్రగాయాలు



కొయ్యూరు, మార్చి26, ప్రభాతవార్త

వంతెనను బైక్ ఢీకొట్టడంతో బైక్‌నడుపుతున్న ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరం గ్రామానికి చెందిన మామిడియేసు తనవ్యక్తిగత పనిపై బైక్‌మీద మైదానప్రాంతానికివెళ్లి, తిరిగి మంగళవారం రాత్రి సుమారు ఎనిమిదిగంటల సమయంలో తిరిగి స్వగ్రామంవస్తుండగా మండలంలోని లుబ్బర్తి వంతెనవద్ద బైక్ అదుపుతప్పి వంతెనను బలంగా ఢీకొట్టడంతో బైకిస్తు మామిడియేసు తలకు, శరీరంపై తీవ్రగాయాలై, అపస్మారకస్థితి పడిఉండటంతో ఆ దారిన వెళ్తున్న వాహనచోదకులు 108వాహనానికి కాల్‌చేయడంతో రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించారు. అయితే ప్రధమచికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి మామిడియేసును రిఫర్‌చేసారు.

# గవరవరం పీహెచ్‌సీలో బేటి బజావో.. బేటీ పడావో

చోడవరం, మార్చి 26, ప్రభాతవార్త



చోడవరం మండలం గవరవరం పీహెచ్‌సీలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రావికమతం ప్రాజెక్టు అధికారిణి జీ.ఉషారాణి మాట్లాడుతూ ఆడపిల్లలు ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండేంత వరకు చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేయరాదని సూచించారు. అలాగే ఆరోగ్య సమస్యలు వస్తాయని చిన్న వయసులో పెళ్లి చేయడం సమస్యలు వస్తాయని తెలియజేశారు. చిన్న వయసులోనే పెళ్లి చేయడం వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు. అలాగే భ్రూణహత్యలు నివారించాలని ఆడపిల్ల అని తెలియగానే కడుపులో ఆ బిడ్డను చిదిమేడం నేఉరమన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జి.ఉషారాణి, ఎస్.పుష్పదేవి, డీ.శ్రీదేవి, ఎస్.అనిత, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నీటితో... పదిపరీక్షలు



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త

తండ్రి మరణించిన బాధలో కన్నీటితో పది పరీక్షను గిరిజన విద్యార్థి మంగళవారం వ్రాసాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షను వ్రాసిన పరిశిక చరణ్ అనే గిరిజన విద్యార్థి పరిస్థితిని చూసి ప్రతీ ఒక్కరూ కన్నీటి పర్యంతమైనారు.అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామానికి చెందిన పరిశిక బాలరాజు, సుగుణ అనే గిరిజన దంపతులకు ఇద్దరు మగసంతానం ఉన్నారు. వారిలో మొదటి అబ్బాయి హర్షవర్ధన్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో అగ్రికల్చ ర్ డిప్లొమా చదువుతుండగా, రెండో అబ్బాయి చరణ్ రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలను వ్రాస్తున్నాడు. విద్యార్థి తల్లి సుగుణ కువైట్‌లో ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. విద్యార్థి తండ్రి బాలరాజు, అతని తండ్రి బాపన్నదొర పొలాల్లో మకాం ఉంటున్నా రు. తంటికొండ గ్రామంలో అమ్మమ్మ కుంజంసంతోసమ్మ వద్ద చరణ్ ఉంటూ రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసాన్ని సాగిస్తున్నాడు. మంగళవారం తండ్రి మరణించిన తెలిసి బాధతో పరీక్షలు వ్రాయడం జరిగింది. బాలరాజు మృతి పట్ల సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, రాజవొమ్మంగిజెడ్పి ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు సంతాపం తెలిపారు.

# పదోతరగతి పరీక్షలకు 12 మంది విద్యార్థులు గైర్హాజర్ : యంఇఓ 2 టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో మంగళవారం జరిగిన పదోతరగతి నేచురల్ సైన్స్ పరీక్షలకు 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. నాలుగు పరీక్షాకేంద్రాల్లో 458 మందికి 446 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.12 మంది గైర్హాజరులో ముగ్గురు రెగ్యులర్, తొమ్మిది మంది ప్రవేటు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని వివరించారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో 148 మందికి 144 మంది, జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల పరీక్షా కేంద్రంలో122 మందికి 120 మంది, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 63 మందికి 60 మంది, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో 125 మందికి 122 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఏజెన్సీ డిఇఓ వై.మల్లేశ్వరరావు,డిప్యూటీ తహాశీల్దారు సుధాకర్, పోలీసు అధికారిల స్కాడ్ బృందం కలిసి నాలుగు పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేసారు. ఈకార్యక్రమంలో యంఇఓ.1 కె.రాంబాబు, చీఫ్ సూపరిండెంట్లు కారం శ్రీనివాస్, బి.చిన్నబాబు, మఠం ఆనంద్‌బాబు, కె.వరప్రసాద్ పాల్గొన్నారు.

# చెరుకుంపాలెం సురక్ష వైద్యశిబిరంలో 104 మందికి వైద్యసేవలు : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయం వద్ద మంగళవారం సురక్ష వైద్యశిబిరం జరిగింది. 104 మంది రోగులకు జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కంటి సమస్యతో ఉన్న 30 మందికి కంటి వైద్య నిపుణులు నానాజీ పరీక్షలను చేసారు. గర్భవతులు, బాలింతలు కలిపి 22 మందికి ప్రత్యేక పరీక్షలను చేసి ఆరోగ్య జాగ్రత్తలను డా.యామిని ప్రియ అవగాహనకల్పించారు. 36 మందికి ల్యాబ్ పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, యంపిహెచ్‌యస్‌లు డి.చిన్నయ్యమ్మ, బి.వి.రమణ, యం.యల్.హెచ్.పి రమ్య, హెల్త్‌అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, ఎఎన్ఎమ్ కొప్పు శేషారత్నం, ఆశవర్కర్లు భూముల వెంకటలక్ష్మి, తంటికొండ సీతాదేవి, మడకం లక్ష్మి, చేపా లక్ష్మి, మిరియాల కృష్ణకుమారి, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు.

# గ్రామ మండలస్థాయిల్లో ఎన్నికల నిఘా బృందాలు : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల నేపద్యంలో గ్రామ, మండలస్థాయి బృందాలు అనుక్షణం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావు మంగళవారం తెలిపారు. రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిడిఓ ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో యంసిసి టీమ్ లీడరుగా పంచాయితీ షెక్రటరీ ఉంటారన్నారు. పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వకార్యాలయాలను తనిఖీలను చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపార్టీలకు సంబంధించిన ప్లెక్సీలు, జెండాలు ఉండరాదన్నారు. కార్యాలయాల్లో పార్టీల రంగులు ఉండకూడదని తెలిపారు. ఉపాధిహామీ పనుల వద్ద ఏవిధమైన మీటింగులు జరుగకుండా చూడాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌మండల టీమ్ లీడరుగా యంపిడిఓ, రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్, వీడియో గ్రాపరు కొనసాగుతున్నట్లు యంపిడిఓ వివరించారు. ఫ్లయింగ్ స్కాడ్ లీడరుగా మండల ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ సీతారాంనాయక్, జెడ్డంగి ఎఎస్ఐ కె.వి.వి.ప్రసాద్, వీడియో గ్రాపరు ఉంటారన్నారు.మద్యం, రూ.50 వేలు దాటిన నగదు, గిఫ్టలకు ఆధారాలు, పోస్టర్లు, ప్లెక్సీలు, బ్యానర్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపార్టీకి సంబంధించినరంగులు ఉండకుండా స్కాడ్ బృందాలు చూస్తారన్నారు. డివిజన్ పరిధిలో పగలు, రాత్రులు పర్యవేక్షణకు బృందాలు ఉన్నట్లు యంపిడిఓ తెలిపారు. ఆన్‌లైన్ పిర్యాదులకు ఆన్‌లైన్‌లో జవాబులు ఇవ్వాలని యంపిడిఓ వెల్లడించారు. డివిజన్ అంతా తిరగడానికి స్టాటస్టికల్ సర్వేలైన్ టీమ్‌లు, వీడియో టీమ్‌లు విధులతో ప్రత్యేక నిఘా బృందాలు కొనసాగనున్నాయన్నారు. ఈకార్యక్రమ ంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్ పాల్గొన్నారు.

# 6లక్షల 36 వేల ఉపాధిహామీ పనిదినాలు కల్పన : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాల్లో 1,212 ఉపాధిహామీ పనులు ద్వారా 8,435 కుటుంబాలకు చెందిన 13,270 మందికి 6లక్షల 36 వేల ఉపాధిహామీ పనిదినాల కల్పించడం జరిగిందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వర రావు, ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. 2023..24సం.లో భాగంగా 5లక్షల 38 వేలు ఉపాధిహామీ పనిదినాలు లక్ష్యంకాగా అధనంగా పని కల్పన జరిగిందని యంపిడిఓ అన్నారు. 100 రోజులు పనిదినాలను 2,785 మంది పూర్తి చేసుకున్నారన్నారు. వేతనాలకు రూ.15 కోట్ల 40 లక్షలు, మెటీరియల్‌కు రూ.2కోట్ల83 లక్షలు కలిపి రూ.18 కోట్ల 66 లక్షలు ఉపాధి నిధులు వెచ్చించినట్లు వెల్లడించారు. సగటున ఒక్కో కుటుంబానికి 75.50 పనిదినాలు, ఎస్టీ మహిళలకు 64.81 పనిదినాలుతో ఉపాధిలో ప్రగతి సాదించడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది 5లక్షల 37వేల పనిదినాలుతో రూ.25 కోట్లు విలువైనతో ప్రణాళికను వేసి ఉన్నతస్థాయి అధికారులకు పంపడం జరిగిందని యంపిడిఓ తెలిపారు. 900 పనులకు అనుమతులు వచ్చాయన్నారు. రూ.13 కోట్లు వేతనాలు రూపంలో పనులు చేయనున్నారన్నారు. ఏప్రిల్ తరువాత మొదలయ్యే పనుల్లో వ్యక్తిగత పనులకు ప్రాదాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.భూములను చదును చేయడం, రాతి కట్టడాలు, పారమ్‌పండ్స్, హార్టీకల్చర్ పనులు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పని వేళలు వేసవిలో భాగంగా ప్రతీ రోజూ ఉదయం 5.30ని. నుండి 10.30ని .వరకూ మార్పు జరిగిందన్నారు. మరలా సాయంత్రం మూడు గంటలు నుండి ఆరు గంటలు వరకూ చేసుకోవచ్చునని వివరించారు. ఉపాధిహామీ వేతనదారులకు రూ.2కోట్లు పనిచేసినందుకు ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఇప్పుడు ప్రతీరోజూ రెండు వేల మంది ఉపాధిహామీ పనులకు వస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మాజీ ఈ ఉత్తమఉపాధ్యాయ అవార్డుగ్రహీత

## కుడుముల వెంకటరమణ:



పాడేరు,మార్చి26,ప్రభాతవార్త

దేశప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందిస్తున్న పథకాలకుఆకర్షితులై భారతీయ జనతాపార్టీలో చేరినట్టు ఇటీవల పదవీ విరమణ చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కుడుముల వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలో బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వ రరావు,బిజెపి అరకుజిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి,అరకు పార్లమెంట్ బిజెపి(ఎన్డీఏ)ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత సమక్ష ంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుడుముల వెంకటరమణ బిజెపిలో చేరారు.ఈయనకు పార్టీ కండువా కప్పి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి పార్టీ నేతలు ఉన్నారు.

# ఎన్నికల నేపథ్యం 350 మంది పై బైండవర్ కేసులు

## కశింకోట సీఐ వినోద్ బాబు

కశింకోట మార్చి 26 ప్రభాతవార్త



ఎన్నికల నిర్వహణ సజావుగా సాగడానికి ముందస్తుగా 10 మంది రౌడి షిటర్ లుతో కలిపి 350 మంది పై భైండవర్ కేసులు,నమోదుచేశామని కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువకులు ఈ ఎన్నికల్లో ఏటువంటి వాగ్వివా దాలకు,తగాదాలకు వెళ్లి వారి భవిష్యత్తును పాడుచేసుకొవద్ధని యువతకు సూచించారు. ఎన్నికలు నియమావళిని ఏ రాజకీయ పార్టీలు అతిక్రమించిన చర్యలు తప్పవు అన్నారు. ఎన్నికల్లో ఏటువంటి వస్తువులు, నగదు,మద్యం పంపిణీలు జరిగిన సి విజిల్ యాప్ ద్వారా తెలియపరిస్తే వెంటనే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఎన్నికల నిబందలపై అవగాహన కల్పిస్తూ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు.వేసవి కాలంలో ఆరుబయట నిద్రంచి దొంగతనాలకు అవకాశం ఇవ్వరాదన్నారు.ఇళ్లల్లో ఖరీధైన బంగారు వస్తువులు,ఎక్కువగా నగదు ఉంచుకోవడం మంచిడి కాదన్నారు.నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం మోసగాళ్ల బారిన పడవద్దని అలాంటి వారి విషయంలో అ ప్రమత్తమై ఉండాలన్నారు.సైబర్ క్రైమ్‌లు ఎక్కువ జరుగుతూన్నాయని వాడి భారిన పడవద్దని ప్రజలను హెచ్చరించారు.అట్టి సమస్య ఎదురైతే ఆలస్యం చేయకుండా 1930 వి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.అక్రమ మద్యం వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఏటిఎం సెంటర్లో కూడా మోసగాళ్ల బారిన పడకుండా చూసుకోవా లన్నారు.ప్రమాదాల నివారణకై తను చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో ఎస్సై రమేష్ పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీసింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఎపిఎస్సీపిసిఆర్ సభ్యుడు సీతారాం

జగదాంబ, మార్చి 26, ప్రభాతవార్త



సింహాచలంలోని శ్రీసింహాద్రి అప్పన్నను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ (ఎపిఎస్సీ పిసిఆర్) సభ్యుడు గొండసీతారాం పౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి అంతరాలయంలో స్వామివారిని దర్శిం చుకున్నారు. బేడా పండప దర్శన అనంతరం దేవస్థానం పౌరసం బంధాల శాఖాధికారి నాయుడు స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేసారు. అనంతరం సీతారాం దేవస్థానం క్యూలైన్లలో ప్రత్యే కంగా చంటిపిల్లలకు తల్లి పాలిచ్చే కేంద్రాలను పరిశీలించారు. దివ్యాంగ పిల్లల దర్శనాలకు ఎటువంటి సహాయక చర్యలు చేపడు తున్నారో అడిగి తెల్సుకున్నారు. వచ్చే వేసవి సెలవుల్లో అధికంగా దర్శనాలకు తరలివచ్చే బాలలకు ప్రత్యేక దర్శనాలు, గర్భిణీలు, బాలింతలు, దివ్యాంగ పిల్లలకు ఎటువంటి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయబోతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో తాను బాలలహక్కులతో ముడిపడి ఉన్న పలు అంశాలను జిల్లా కలెక్టర్‌తో పాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి దృష్టికి తీసుకొస్తామని సీతారాం పేర్కొన్నారు.

# బాదంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

బాదములతో అనేక అరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వీటిని ప్రతిరోజు ఆహారంలో భాగం చేసుకోవాలని నటి సోహా అలీఖాన్ మ్యాక్స్ హెల్త్‌కేర్ రీజినల్ డైటీటిక్స్ హెడ్ రితికా సమద్ధర్ స్కిన్ ఎక్స్‌పర్ట్ కాస్మొటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ గుప్తా న్యూటిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం జరిగిన ఒక అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఉత్సాహభరితంగా రంగులతో జరుపుకునే ఆనందకరమైన హోలీ పండుగ సందర్భంగా ఇచ్చిపుచ్చుకునే బహుమతులలో ఆల్మండ్ ను భాగం చేయాలన్నారు. పండుగ విందులలో తీసుకునే ఆహారంలో వీటిని చేర్చాలన్నారు. ఆహారంలో రుచిని మెరుగుపరచడంతోపాటు కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. విటమిన్ ఈ మెగ్నీషియం ప్రోటీన్, రిబోఫ్లావిన్ జింక్ వంటి 15ముఖ్యమైన పోషకాల మూలం బాదం అని గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం బరువును నిర్వహించడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలను అందించే సామర్థ్యానికి ఇది ప్రసిద్ధి చెందిందన్నారు.

# తుఫాన్ ప్రచారాన్ని ప్రారంభించిన థమ్స్ ఆప్

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త

థమ్స్ ఆప్ కోకా–కోలా కంపెనీ నుంచి భారతదేశపు స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్ ఆప్ ఐ సిసి టీ 20 ప్రపంచ కప్‌కు తన తాజా ప్రచారంలో భాగంగా వరల్డ్ కప్ కా తూఫానీ టూర్‌లో భాగంగా తూఫాన్ ది థమ్స్ ఆప్ బ్రాండ్ ప్రత్యే చార్టర్డ్ విమానాన్ని ప్రారంభించినట్లు కోకా కోలా ఇండియా సౌత్ వెస్ట్ ఆసియా సీనియర్ కేటగిరి డైరెక్టర్ మిస్టర్ టిష్ కాండేనో తెలిపారు. ఐ సీసీ టీ 20 ప్రపంచ కప్ అధికారక పానీయ భాగస్వామిగా థమ్స్ ఆప్ అభిమానుల నిబద్ధతలను పునర్నించిం చడాన్ని కొనసాగింస్తుందన్నారు. క్రీడా రంగంలో అభిమానులు అనుభవాల కోసం కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తుందన్నారు. ఈసంవత్సరం థమ్స్ ఆప్ క్రికెట్ ఔత్సాహికులకు ప్రత్యేకమైన థమ్స్ ఆప్ విమానంలో వెస్టిండీస్ కు మరపురాని సాహసయాత్రను ప్రారంభించేందుకు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోందన్నారు ఈ థ్రిల్లింగ్ ప్రచారంలో భారతదేశం ప్రియమైన క్రికెట్ స్టార్లు యువరాజ్‌సింగ్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారనీ తుఫాన్‌లో సీటు గెలుచుకునే అవకాశం కోసం థమ్స్ ఆప్ ప్యాక్‌ని స్కాన్ చేయమిన వినియోగదారులను ప్రోత్యసహించారన్నారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 30వరకు హెచ్‌టిటిపిఎస్://టు–ఐసిసి24.కోక్2హోమ్.కమ్/లో నమోదు చేసుకోవడం ద్వారా ఈ పోటీలో పాల్గొనవచ్చునని చెప్పారు.

# ఉబర్ డ్రైవర్ల దీక్షలకు 'ప్రజాశాంతి' మద్దతు

జగదాంబ, మార్చి 26, ప్రభాతవార్త



ఉబర్ డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరి ంచాలని ప్రజాశాంతి పార్టీ నేతలు డిమాండ్ చేసారు. ఎయిర్‌పోర్ట్ వద్ద సోమవారం విశాఖ క్యాబ్ డ్రైవర్ల యూనియన్ చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రజాశా ంతిపార్టీజాతీయ అధికార ప్రతినిధి జిలకరరవికుమార్, విశాఖపార్లమెంటరీ ఇన్‌చార్జి రెడ్డిఏసుపాదం మాట్లాడుతూ ఉబ ర్‌డ్రైవర్ల సమ్మె నేటికి ఎనిమిది రోజులు కావస్తున్నా వారి సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం,ప్రభుత్వం పట్టించుకోకపోవడం భాధాకరమన్నారు. డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే దీనిపై అధారపడి బతుకుతున్న ఉబర్‌డ్రైవర్‌ల బతుకులు రోడ్డున పడుతున్నాయన్నారు.ప్లాట్‌ఫారం ఫీజు 39 రూపాయలు తీసివేసి గతంలో ఇచ్చి తగ్గించిన రేటును పెంచాలని వారు డిమాండ్‌చేసారు. బుకింగ్‌యాప్‌లో ఎస్‌యువిని పెట్టాలని, నైట్ ఫెయిర్‌సలో రాత్రి పది గంటల నుండిఉదయం 6 గంటలవరకు 50శాతం అదనంగా ఇవ్వాలని ఇంటర్సిటీరేట్ పెంచాలని డిమాండ్ చేసారు.యాజమాన్యం సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వం వారితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో మా నాలుగువేల కుటుంబాల సత్తాను చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవ్గం కో ఆర్డినేటర్ డి.భవాని, గాజువాక కో ఆర్డినేటర్ మేకల సుభాకర్, యూనియన్ జనరల్ సెక్రటరీ ప్రెసిడెంట్ గౌరవ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1నుండి 24 గంటలు విమానరాకపోకలు

విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

విమానాశ్రయంలో ఏప్రిల్ 1 నుండి పూర్తిస్థాయిలో విమానరాకపోకలు అనుమతించనున్నారు. విశాఖ విమానాశ్రయం పోర్టులో రన్‌వేరీ సర్ఫేసింగ్ పనులు పూర్తి కావటంతో 24 గంటలపాటు విమాన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రీసర్ఫేసింగ్ పనుల కారణంగా రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు రన్‌వే మూసివేశారు. అనుకున్న సమయం కంటే ముందుగానే నేవీ పనులు పూర్తి చేశారు. దీంతో ఏప్రిల్ 1 నుండి విశాఖ నుంచి విమాన సర్వీసులు మరెన్ని పెరగనున్నాయి. దీంతో అంతర్జాతీయ విమాన సర్వీసులకు ఆటంకం తొలగింది.

# నిరుపేద మృతునికి పివిఎస్ ట్రస్టు అంతిమ సంస్కారం



గాజువాక, మార్చి 26, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం కోరమండల్ ప్రాంతానికి చెందిన కోమటి అప్పలనాయుడు పరిసరప్రాంతాలలో యాచకత్వం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల నడిరోడ్డుపై కొనఊపిరితో ఉన్న అప్పలనాయుడుని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించి కేజీహెచ్‌కు తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దహనసంస్కారాలు నిర్వహించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మల్కాపురం పోలీసులు పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు వ్యవస్థాపకులు పివి సురేష్‌కు సమాచారం అందజేశారు. ట్రస్టు సభ్యుల సహకారంతో మృతునికి చట్టప్రకారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేసేవరకు పూర్తి బాధ్యతను పివి సురేష్ తీసుకొని ఆఖరిమజిలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం శాంతిభద్రతల విభాగం ఎఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ పతివాడ సతీష్, ట్రస్టు సభ్యులు రమేష్, శ్రీను, హరి, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

## హిల్ టాప్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించండి -31వ తేదీలోగా సమస్యలు పరిష్కరించాల్సిందే : కలెక్టర్ విజయ సునీత



పాడేరు, మార్చి26, ప్రభాతవార్త

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఎటువంటి తాగు నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్‌డబ్ల్యుఎస్, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన కన్వర్జెన్సీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని తాగు నీటి వనరులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో జరుగుచున్న ఎన్ హెచ్ 16-ఇ పనుల వల్ల అనేక ప్రాంతాలలో పైపులైన్లు దెబ్బతిని నీటి సరఫరాకు కలుగుతున్న ఆటంకాలను వెంటనే సరి చేయాలన్నారు. ముఖ్యంగా రంపచోడవరం నుండి గంగవరం వెళ్ళే రహదారిలో పైప్‌లైన్లు దెబ్బ తిన్నందున వాటి పారిశ్కార చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పాడేరులో ఒక కిలోమీటర్ మేర పైప్ లైన్ దెబ్బ తిన్నందున దానిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న 98,639 చేతి పంపులలో 228 పని చేయటం లేదని, వాటిని ఈ నెల 31వ తేదీ లోగా పరిష్కరించి ఆయా గ్రామాలకు మంచి నీరు అందించాలని ఆదేశించారు. 29 మోటార్లలో 16 మరమ్మ త్తులకు గురైనందున వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అవసరమైతే స్టాండ్ బై మోటార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోలార్ పంప్ సెట్ల నిర్వహణ నిరంతరం కొనసాగాలని జిల్లా పంచాయితీ, డివిజినల్ పంచాయితీ అధికారులను, వెంటనే మరమ్ముత్తులు చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగు నీటికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సమస్యలు రాకుండా చూడాలన్నారు. హిల్ టాప్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా అనంతగిరి మండలం పినకోట పంచాయితీ రాచకిండాం గ్రామంలో విద్యుత్ సౌఖర్యం కల్పించినందున ఆయా గ్రామాలకు తాగునీటి సౌఖర్యం కల్పించాలని ఆదేశించారు. మరమ్మత్తులకు ఆయా పంచాయితీలలో ఉన్న నిధులను వినియోగించాలన్నారు. వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాలలో బోర్ మెకానిక్ లేనందున ఆయా మండలాలో మెకానిక్‌ను అద్దె ప్రాతిపదికన తీసుకోవాలని ఆయా ఎంపిడిఒలను ఆదేశించారు. నీటి సరఫరాకు అంతరాయం లేకుండా, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీ, డి.ఎల్.డి.ఓ, ఎన్‌హెచ్, వ్యవసాయ, ఉద్యాన, విద్యుత్ శాఖల అధికారులు కలసి పరస్పర సమన్వయ సహకారాలతో పని చేసి జిల్లా ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ఇ లీలా కృష్ణ, జిల్లా పంచాయితీ, డివిజినల్ పంచాయితీ అధికారులు కొండలరావు, పిఎస్ కుమార్, డిఎల్డిఓ శాంత లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా ఉద్యాన అధికారి రమేష్‌కుమార్ రావు, ఆర్‌డబ్ల్యుఎస్, డి.ఇఇలు, ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఎంపీ బీజేపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం


## బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పిలుపు



పాడేరు, మార్చి26, ప్రభాతవార్త

అరకు పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థిగా బిజెపి అధిష్టానం మాజీ ఎంపీ కొత్తపల్లి గీతను ప్రకటించినందుకు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి,బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు, బీజేపీ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ మండల బీజేపీ అధ్యక్షుడు రవిచంద్ర శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడలో కొత్తపల్లి గీతను రవికుమార్ పెనుమాక బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మర్యాద పూర్వకంగా కలిశారు. పాడేరు, అరకువేలి, రంపచోడవరం అసెంబ్లీల్లో ఎన్‌డిఏ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ టీడీపీ, జనసేన పార్టీల మహా కూటమి పొత్తులో భాగంగా అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన కొత్తపల్లి గీత గతంలో 2014 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 92 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2018 సంవత్సరంలో జన జాగృతి పార్టీని ఏర్పాటు చేసి కొంతకాలం పార్టీని విజయవంతంగా నడిపించారు. ఆ తరువాత బీజేపీ పార్టీలో చేరి తాను స్థాపించిన పార్టీని 2019 సంవత్సరంలో బీజేపీ పార్టీ దేశ అభివృద్ధి కోసం ప్రవేశ పెడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి జన జాగృతి పార్టీని బీజేపీ అధినాయకుల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. ఎంపీగా మరల పోటీ చేయనప్పటికి నిత్యం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలిగా పార్టీకి సేవలు అందిస్తూ అధిష్టానం దృష్టిలో మంచి పేరు కలిగి ఉన్నారు. అంతే కాకుండా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రంపచోడవరం, చింతూరు తుఫానులు, ముఖ్యంగా విలీన మండలాల్లో వరదలు సంభవించిన విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు నేనున్నానంటూ ఆపదలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్టీల నేతలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నారని, ఎన్డీఏ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ, ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు వంటి అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు చేస్తున్నారని ఆయన అన్నారు. కొత్తపల్లి గీత పేద పక్షపాతి, సామాజిక, సమాజ, రాజకీయ అవగాహనతో పాటు, సేవా దృక్పథం ఉన్న బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎల్లవరంలో ఎస్సై కృష్ణారావు పల్లెనిద్ర



గొలుగొండ, మార్చి 26, ప్రభాతవార్త

మండలంలో కొత్త ఎల్లవరం గ్రామంలో ఎస్సై వి.కృష్ణా రావు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ముందుగా సర్పంచ్ కొల్లు రాంబాబు సమక్షంలో గ్రామ పెద్దలు ఇరుపార్టీ నాయకులతో ఎలక్షన్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామాల్లో ఎటువంటి అలజడులకు కవ్వింపులకు పాల్పడకుండా సమన్వయంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండని 144 సెక్షన్ ప్రస్తుతం నడుస్తుందని వీటన్నిటి దృశ్య ముందస్తు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇరు పార్టీలను సమన్వయం చేసేందుకే ఈ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు అధికారులు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి పార్టీలో ముఖ్య నాయకులు వారి వారి అనుచరులను ఎప్పటికప్పుడు గమనించి వివాదాలకు పోకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కేసులు తప్పవు అని ఎన్నికల సమయంలో నమోదైన కేసులు ఎప్పటికీ మాఫీ కావని ప్రతి ఎన్నికల సమయంలో కొత్త కేసులు నమోదు అవుతూనే ఉంటాయని హెచ్చరించారు. గ్రామ పెద్దలు ఇరు పార్టీల నాయకులు పాల్గొనగా, ఎస్సై తన సిబ్బందితో కలిసి స్థానిక రామాలయంలో పల్లె నిద్ర నిర్వహించారు.

# ఏప్రిల్ ఏడు నుంచి శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర



అనకాపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం ఏప్రిల్ ఏడవ తేదీ నుంచి నెలరోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ సుజాత తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ శాఖల సమన్వయంతో నెల రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవం ఈ ఏడాది మరింత శ్రద్ధతో నిర్వహించనున్నామని అన్నారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో నిండుగా చలువ పందిళ్లు వేసి, భక్తుల సౌకర్యార్థం 15 వేల మంది పట్టే విధంగా క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయం పునర్ నిర్మాణంలో ఉన్న కారణంగా భక్తులు అమ్మవారిని బాలాలయంలో దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే నెల 22 వ తేదీ నాటికి అమ్మవారి నూతన ఆలయం నిర్మాణం పూర్తి అవుతుందని అన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, ఎక్సైజ్, జీవీఎంసీ అధికారుల సమన్వయంతో కన్నుల పండువగా జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ బందారు ప్రసాద్, జిల్లా ఏసీ సుధారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

## ముంచంగిపుట్టు మండల వైసిపి పార్టీ నేతలు -మండలంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం



ముంచంగిపుట్టు, మార్చి 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజవర్గం ముంచంగిపుట్టు మండలంలో మంగళవారం మండల పరిధిలోగల కర్రీ ముక్కిపుట్టు పంచాయితీ తాంగుల, గేదెలబంద, మొక్కపుట్టు, గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, మండల వైసీపీ పార్టీ నేతలు, స్థానిక సర్పంచ్, ఆధ్వర్యంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం మేమంతా అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించి ప్రజల వద్ద పాలన తీసుకురావాలని మంచి ఉద్దేశంతో పంచాయితీ పరిధిలో సచివాలయాలను ఏర్పాటు చేసి సచివాలయంలో 11 శాఖలను కేటాయించి ప్రతి ఒక్క శాఖకు ఒకరి ఉద్యోగం కల్పిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ పరిధిలోనే వారికున్న సమస్యలను పరిష్కరించే విధంగా 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి వారికున్న అర్హతను బట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి నేరుగా ఎటువంటి కమిటీలు దళారీలు లేకుండా అవినీతి అంతం చేయాలనే ఉద్దేశంతో లబ్ధిదారుల ఖాతలోకి నేరుగా చేరాలని భావించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన మూడు సంవత్సరాలలో మారుమూల గ్రామాలలో రోడ్డు సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ సంక్షేమ పథకాలన్నీ మళ్లీ అమలు కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలవాలని గెలిపించుకునే బాధ్యత మనమందరం తీసుకోవాలని వారన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిఅరకు పార్లమెంట్ అభ్యర్థిగా డా.గుమ్మ తనుజరాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థిగా రేగం మత్స్యలింగం అరుకు అసెంబ్లీ పార్లమెంటు అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికల్లో పోటీలో ఉన్నారని వారి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మనమందరం పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, స్థానిక సర్పంచ్ గల్లెల పూలమోతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వెంగడ రమేష్, పంచాయితీల సర్పంచులు మండి బాబురావు, పంచాయితీ సెగ్మెంట్ ఎంపీటీసీలు, మతి బాజంగి కమల, మతి మజ్జి సుబ్బలక్ష్మి, తమర్భ గణపతి, జర్జుల ఉప సర్పంచ్, కోడా సాధురం, జర్రెల మాజీ సర్పంచ్ నాయకం సుందర్ రావు, బాబుసాల మాజీ ఎంపీటీసీ కిల్లో జగబంధు వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు పాంగి పులిరాజు కూడా దాసు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, ముఖి రాంప్రసాద్, గొల్లోరి సన్యాసిరావు, గర్రెల రాంప్రసాద్ ,మఠం జగన్నాథం పడాల్, పార్టీ సీనియర్ నాయకులు, గల్లెల అర్జున్, గంపరాయి బాబూరావు, సోనియా తిరుపతిరావు, కిలో పిత్బాస్, వంతల సాధురం, జుర్లోయి సుందర్ రావు, సోనియా సోమన్న, కోర్ర రామరావు, కోర్ర అర్జున్, యువ నాయకులు పాంగి జోగారావు, పాంగి కృష్ణారావు, కొర్ర మల్లేశ్వర రావు, స్థానిక గ్రామసచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామస్తులు, మహిళలు, పాల్గొన్నారు.

# సత్య కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై సెమినార్



మాధవధార, మార్చి 26, ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంట్రడక్షన్ టు పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే అంశంపై సెమినార్‌ను డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించారు. ఈ సెమినార్‌కు రిసోర్స్‌పర్సన్‌గా విశాఖపట్నం నుంచి వేదాంత ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు ఎస్.వి.సత్యనారాయణ వచ్చారు. సత్యనారాయణ మనసు చాలా తొందరగా చెడు వైపు వెళ్తుందని, కోపం ద్వేషం ఈర్ష్య వంటివి కంట్రోల్ చేసుకో లేకపోవడం, మనసు కోరుకొనే ప్రతీ పని కోసం ఆలోచిస్తుందని, ఏది మంచి ఏది చెడ్డ అని ప్రశ్నించు కుంటుందని, తరువాత ఒకమంచి నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని ఇదే మనుషులకు జంతువులకు వున్న తేడా అని చెప్పారు. అందుకని మన బుద్ధినీ పెంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని, ఏ విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదని, మనల్ని ప్రశ్నించుకోవాలని, జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ దిశగా కృషి చెయ్యాలని, మంచి ఆలోచనలను పెంచుకొని నెగెటివ్ ఆలోచనలు తీసివేయాలి చెప్పారు.

# సైబర్ నేరాలపై బీ అలర్ట్ ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్లు స్టాక్ ఎక్స్‌ఛేంజి, ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఫ్రాడ్ చేస్తూ చెలరేగిపోతున్నారు. సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తపందా ఎంచుకుంటు సైబర్ పోలీస్‌లకి సవాలు విసిరుతున్నారు. వాట్సప్, టెలిగ్రాం లేదా ఇతర సోషల్ మీడియా వేదుకలలో చేర్చి లాభాలు వస్తాయి అని చెప్పి వివిధ రకాల స్టాక్ను కొనడానికి అని చెప్పి వారిచెపిన అక్కౌంట్స్‌లో డబ్బులు వేయించుకొని మోసం చేస్తునారు. మోసపోతున్న వారిలో ఎక్కువగా చదువుకున్నవారే ఉండడం గమనార్హం. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విపరీతంగా క్రైమ్ రేట్ పెరుగుతుంది. కారణం, చదువుకున్నవారు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ట్రేడింగ్ చేసేవారు, గృహూణులు సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతున్నారు. ఈ మేరకు స్టాక్ ఎక్స్‌ఛేంజి, ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## మోసాలు ఈ విధంగా చేస్తారు..

సైబర్ నేరగాళ్ళు నేరం చేయటానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అయిన వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ నందు గ్రూప్స్ క్రియేట్ చేసి అందులో ఎవరితే ట్రేడింగ్ చేస్తారో బ్రోకరేజ్ అప్లికేషన్ అయిన ఏంజెల్ బ్రోకింగ్, గ్రో అప్, షేర్ ఖాన్, జీరోడ వివిధ రకాల వాటిలోనే ఫోన్ నంబర్స్, ఇతర డాటాని సంపాదించి గ్రూప్‌లో యాడ్ చేస్తారు. ఎవరైతే ఆ గ్రూప్‌లో జరుగుతునవని గమనించి నిజంగానే స్టాక్‌లో లాభాలు వస్తున్నాయని నమ్మి రెస్పాండ్ అవుతారో వారికి లాభాలు ఆశ చూపిస్తూ స్టాక్‌ను కొనే లేదా అమ్మే విధంగా ఫేక్ వెబ్సైట్ డిజైన్ చేయబడుతుంది. బాధితుడుకి వాట్సాప్‌లో తెలియకుండా ఒక గ్రూప్‌లో యాడ్ అవుతాడు తరువాత అందులో ఆ గ్రూప్‌పేరు స్టాక్ పెట్టుబడి సలహాలు అని వుంటుంది. ఆ గ్రూప్‌లో చాలా మంది సభ్యులు ఊంటారు. మొదటిగా అందులో స్టాక్ ఎక్కడెకాడ కొనలి లేదా అమ్మాలనే సలహాలు ఇస్తారు. ముఖ్యంగా ఇండియాలో స్టాక్ ఎక్స్‌ఛేంజిలో ట్రేడింగ్ చేసి తరువాత ఆ స్టాక్‌లో ఉండడం వల్ల చాలామంది కొనలేని లేక అమ్మలేని పరిస్థితిలో ఎఫ్‌ఐఐ) అనే కాన్‌సెప్ట్‌తో మోసగాడు వస్తాడు. ఎవరైతే ఆ గ్రూప్‌లో జరుగుతున్నవన్నీ గమనించి నిజంగానే స్టాక్‌లో లాభాలు వస్తునాయని నమ్మి రెస్పాండ్ అవుతారో వాళ్ళకి మొదటిగా ఫారెన్‌లో డీ-మార్ట్ అకౌంట్ ఓపెన్ చేయా లని చెపుతారు. అదే విధంగా కొన్ని అక్కౌంట్స్‌ని చూపిస్తారు. ఇండియాలో స్టాక్ కొనాలి అంటే అమౌంట్ డాలర్స్ రూపంలో ఉండాలి కాబట్టి తాము పంపిన అకౌంటులో డబ్బుల వేయండి అవి డాలర్స్‌లో మార్చి ఇండియాలో స్టాక్స్ కొనవచ్చని చెపుతారు. అప్పుడు బాధితుడుకి వాళ్ళు ఇచ్చిన అకౌంటులోకి డబ్బులు పంపి, వాళ్ళు పాక్సీ వెబ్‌సైట్ ఇచ్చి అందులో స్టోక్స్, ఐపిఒ డీటైల్స్ ఉంటాయని చెపుతారు.

# చైనా, కంబోడియా సైబర్ నేరగాళ్ల ఉచ్చు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలను విక్రయించిన వారిపై విశాఖ సైబర్ క్రైమ్ ఉక్కుపాదం మోపారు. కొందరు అక్రమ లావాదేవీల కొరకు బ్యాంక్ ఖాతాలను అమ్ముకొని సైబర్ నేరస్తులకు సహకరిస్తునట్టు సమాచారం రావడంతో పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు జాయింట్ సీపీ ఫకీరప్ప ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఫోకస్ పెట్టి తెలంగాణ, కరీంనగర్ జిల్లాకు చెందిన మాతంగి ప్రశాంత్ (30), మాతంగి కుమార్(28), పెరుమాండ్ల అశోక్(20), గుంటూరుకు చెందిన టి.నాగరమేష్‌లను అరెస్ట్ చేశారు.

## బ్యాంకు ఖాతాలను కొనుగోలు చేసుకోవడానికి నేరస్తులు ఇలా చేస్తారు..

తెలియని వాట్సఅప్ నెంబర్ నుంచి గాని, టెలిగ్రామ్ నుంచి గాని లేదా వివిధ రకాల మాధ్యమాలలో బ్యాంకు అకౌంట్స్ ఇస్తే డబ్బులు ఇస్తాం లేదా కమిషన్ ఇస్తాం అని నమ్మిస్తారు. ఎవరితే వారికి రెస్పోంద్ అవుతారో వారి దగ్గర నుంచి బ్యాంకు అకౌంట్స్ డీటెయిల్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ డీటెయిల్స్‌ని తెసుకొని దానికి లింక్డ్ ఫోన్ నెంబర్ మార్చామని చెప్పి అంకౌంట్‌ని వారి ఆధీనంలో తెచ్చుకొంటారు. తరువాత అ అకౌంట్ ఇచ్చినందుకు ఖాతాదారులకు వేరే అకౌంట్‌లోకి డబ్బులు వేస్తారు. ఖాతాదారులు ఇచ్చిన అకౌంట్స్‌ని అక్రమ లావాదేవిల కొరకు లేదా సైబర్‌లో మోసపోయిన వారి దగ్గర నుంచి డబ్బులు వేయించుకోవడానికి లేదా టాస్క్ గేమ్‌లో బాధితుడు దగ్గర నుంచి డబ్బులు వేయించుకోవడానికి లేదా క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్ ఎక్స్‌ఛేంజి వివిధ అక్రమ లావాదేవిల కొరకు ఉపయోగిస్తుంటారు. దానివల్ల ఖాతాలు అమ్ముకొనే వాళ్ళు సైబర్ నేరస్తులకు నేరుగా ఊపయోగపడుతున్నారు. వేరే దేశాల నుంచి సైబర్ నెరగళ్లు క్రైమ్ చేస్తున్నారు. ఎక్కువగా చైనా, కంబోడియా సైబర్ నేరగాళ్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా యువత తమ బ్యాంక్ అకౌంట్స్‌ని తెలియని సైబర్ నేరగాళ్లుకి ఇవ్వదని పోలీసులు సూచిస్తున్నారు. కొత్తగా బ్యాంకు కరెంటు అకౌంట్స్‌ని ఓపెన్ చేసి సైబర్ నెరగళ్లు ఇవ్వదని తెలిపారు. అదే విధంగా బ్యాంకు అధికారులు కూడా సరైన్ డాకుమెంట్స్ లేకుండా, ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా కరెంటు అకౌంట్స్‌ని ఓపెన్ చెయ్యవద్దని సూచించారు.

# హత్య కేసులో రౌడీ షీటర్‌కు యావజ్జీవం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హత్య కేసులో రౌడీ షీటర్‌కు యావజ్జీవ కఠిన కారాగార శిక్షను విధిస్తూ 6వ ఏడిజె కోర్టు తీర్పునిచ్చింది. అక్కయ్యపాలెం, పద్మ భాస్కర ప్రకాష్ రెసిడెన్సీ, ప్లాట్ నెంబరు 502కు చెందిన మాజీ కౌన్సిలర్ విజయా రెడ్డి నివాసం ఉండేది. హేమంత్ కుమార్, రాధిక దేవి అనే ఇద్దరు విజయా రెడ్డి ఫ్లాట్ తీసుకుంటాం అనే కారణంతో ఆమెకు దగ్గర అయ్యారు. ఈ మేరకు తేదీ 2019 ఫిబ్రవరి 25న విజయా రెడ్డి భర్త బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉండటంతో విజయరెడ్డికి ఫోన్ చేయగా ఫోన్ పనిచేయకపోవడంతో కోలా హేమంత్‌కు ఫోన్ చేయగా ఆమెను అక్కయ్యపాలెం హైవే వద్ద తన కారులో ఆమెను దింపి వెళ్ళిపోయాను అని చెప్పారు. ఎంత సేపటికీ అతనీ భార్య ఇంటికి రాకపోవడంతో బంధువులను సంప్రదించగా ఎవరి వద్దకు రాలేదని చెప్పడంతో అనుమానం వచ్చి, ఇంటి తాళం పగలగొట్టి చూడగా, బాత్రూంలో అతని భార్య తీవ్ర రక్తస్రావం జరిగి మరణించినట్లు, ఆమె బంగారు ఆభరణాలు, కారు కనిపించడం లేదు అని గుర్తించి వెంటనే నాల్గవ పట్టణ పోలీసులను సంప్రదించారు. నాల్గవ పట్టణ సి.ఐ సాకేటి శంకరరావు కేసు దర్యాప్తు చేసి, ముద్దాయిలిద్దరు కలిసి పథకం ప్రకారమే కిరాతకంగా విజయారెడ్డి భార్యను హత్య చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ముద్దాయిలిద్దరిని అరెస్ట్ చేసి నగదు, బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం చేసుకున్నారు. కాల్ డాటా, సిసి టివి ఫుటేజ్, ఇతర టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి ఛార్జిషీట్ ఫైల్ చేశారు. ఈ కేసును ప్రాధాన్యత గల కేసుగా పరిగణించి డిసిపి క్రైమ్ ఏ.వెంకట రత్నం ట్రైల్‌ను పర్యవేక్షించారు. విచారణాంతరం 6వ ఏడిజె న్యాయమూర్తి శ్రీధర్ ముద్దాయిలకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.12 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# మామిడి తోటలో రౌడీ షీటర్ల పేకాట

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు -ఐదుగురు అరెస్ట్.. రూ.18,020లు స్వాధీనం

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల రేగాని గూడెం గ్రామంలో దట్టమైన కొండల మధ్య ఉన్న మామిడితోటలో మాజీ రౌడీ షీటర్ కోరాడ గౌరీనాయుడు ఆర్గనైజింగ్ చేస్తూ పేకాట శిబిరం నడిపిస్తున్నాడని పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్, జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు మంగళవారం టాస్క్ ఫోర్స్ ఏసిపి ప్రసాదరావు నేతృత్వంలోని సిఐ మల్లేశ్వరావు తన బృందంతో ఆ ప్రాంతంలో దాడి చేశారు. ఈ మేరకు అక్కడ పేకాట ఆడుతున్న ఆర్గనైజర్ మాజీ రౌడీ షీటర్ కోరాడ గౌరీ నాయుడుతో పాటుగా మరో నలుగురిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి రూ.18,020 లు, ఐదు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీన పరచుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిని ఆనందపురం పోలీసులకు అప్పగించారు.

# సిఎం జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టియూసి నాయకులు మంత్రి రాజశేఖర్



గాజువాక, మార్చి 26,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, ఐఎన్‌టియూసి నాయకులు మంత్రి రాజశేఖర్ ఏపీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి సిఎంను శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు. అనంతరం స్టీల్‌ప్లాంట్ ప్రైవటీకరణ, ఉక్కు కార్మికుల, ఉక్కునిర్వాసితుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టి పరిస్థితిలలో ఉక్కును ప్రయివేటికరణ కానివ్వమని దీనిపై ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేశామని, కేంద్రంపై ఒత్తిడి కూడా తీసుకొచ్చామని సిఎం తెలిపినట్లు మంత్రి రాజశేఖర్ తెలిపారు. నియోజకవర్గం అభ్యర్థి గెలుపుకు అంతా కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం సూచించారని రాజశేఖర్ తెలిపారు.

# పరీక్షా కేంద్రాలు పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



ఎస్.రాయవరం, మార్చి 26, ప్రభాతవార్త

పదవతరగతి పరీక్షా కేంద్రాలను అడిషనల్ క్రైమ్ ఎస్పీ పి.సత్యన్నారాయణ పరిశీలించారు. మంగళవారం మండలంలోని ధర్మవరం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అక్కడి సిబ్బందిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని తెలిపారు. ఆకతాయిలు పరీక్షా కేంద్రాలవద్ద స్లిప్పులు ఇచ్చే నెపంతో విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. ఈయన వెంట ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా వెంకన్న రథోత్సవం.. అద్దాల సేవ



నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి కల్యాణ వేంకటేశ్వరుడి రథోత్సవం కన్నులపండువగా జరిగింది. పుష్పమాలలతో రథాన్ని అలంకరించారు. కల్యాణ వేంకటేశ్వరుడిని రథంపై అర్చకులు అలంకరించారు. భక్తుల గోవిందనామ స్మరణతో మాఢవీధుల్లో రథాన్ని లాగారు. అనంతరం మంగళవారం వేకువజాము నుంచి అద్దాల మండపంలో (శయన మందిరం) కల్యాణ వేంకటేశ్వరుడు విశేష దర్శనమిస్తున్నారు. అనేక మంది భక్తులు అద్దపు సేవలో పాల్గొని స్వామిని అద్దంలో దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం నుంచి గురువారం వరకూ మూడురోజుల పాటు స్వామివారి పుష్పయా గోత్సవాలు జరుగుతాయని, 28తో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు చెప్పారు. ఇందులో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు తుపాకులు సరెండర్ చేసిన వారికి నగదు బహుమతి ఇవ్వబడును : డొంకరాయి ఎస్సై శివ కుమార్

మోతుగూడెం, మార్చి 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్సై శివకుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మర్రిగూడేం గ్రామంలో అవగహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ జంతువులను వేటాడే నాటు తుపాకులు ఎవరిదగ్గరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో వెంటనే సరెండర్ చేయాలని అన్నారు. నాటు తుపాకులు సరెండర్ చేసిన వారికి నగదు బహుమతి కూడా అందిస్తామని తెలిపారు. జిల్లాలో చాలామంది నాటు తుపాకులు సరెండర్ చేస్తున్నారనీ, వారికి ఎస్పీ తుహిన్ సిన్హా వారి ఆదేశాల మేరకు నాటు తుపాకులు సరెండర్ చేసిన వారికి నగదు బహుమతి కూడా ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే నాటు తుపాకులు సరెండర్ చేయటానికి ఒకవారం గడువు ఇచ్చారని, కానీ నాటు తుపాకులు సరెండర్ చేయటానికి ఇంకోవారం గడువు పొడిగించారని తెలిపారు. యువతకి వాలీబాల్ కిట్ అందించి చిన్న పిల్లలకి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్స్ కళ్యాణ్ శ్రీనివాస్ కానిస్టేబుల్ గంగరాజులు పాల్గొన్నారు.

# ఘనంగా పైడిమాంబ అమ్మవారి జాతర



అగనంపూడి, మార్చి 26, ప్రభాతవార్త

అగనంపూడి పెద్దమడక గ్రామ ఆరాధ్య దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు సేకరించారు సాయంత్రం అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆలయ ప్రతినిధులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# రాజధాని అని చెప్పి డ్రగ్స్‌కి కేంద్రంగా మార్చేశారు

## టీడీపీ దక్షిణనియోజవర్గ ఇన్‌చార్జీ గండి బాజ్జి



విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

ప్రశాంత విశాఖనగరంలో డ్రగ్స్ కలకలంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని టీడీపీ దక్షిణనియో జకవర్గ ఇన్‌చార్జీ గండి బాజ్జీ అన్నారు. మంగళ వారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంను హెడ్‌క్వాటర్స్‌గా తయారు చేశారని ఆయన దుయ్యబట్టారు. డ్రగ్స్ అనే ఆరోపణలు ఎదుర్కొంటున్నా కంటేనర్ ఈ నెల 16న వస్తే 20 వ తేదీ వరకూ అధికారులు పోలీసులు సీఐడీని ఎందుకు అడ్డుకున్నారని తెలిపారు. 25 వేల కేజీలు డ్రగ్స్ సుమారు 50 కోట్లు ఉంటుందని అంటున్నారని ఇంత పెద్దమొత్తంలో డ్రగ్స్ యువతకు చేరితే వారి భవిష్యత్తు ఏమౌతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతదూరం ఎలా ప్రయాణించి వచ్చిందని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీటిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కూడా తెలిసేఉండి ఉంటాదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ డ్రగ్స్‌కు అలవాటు పడిన కొంతమంది యువత దొంగతనాలకు అలవాటుపడిపోతున్నారని ఆయన తెలిపారు. విశాఖపట్నంను పెద్ద రాజధాని చేస్తానని చెప్పిన పెద్దలు ఇప్పుడు డ్రగ్స్ హెడ్‌క్వాటర్స్‌గా తయారు చేశారని అన్నారు. మరోసారి ఇటువంటి ఘోరమైన ముఖ్యమంత్రికి అధికారం ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు సైతం బయపడిపోతున్నారని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు దింపకపోతే మన జీవితాన్ని మనమే నాశినం చేసుకున్నావాళ్లు అవుతామని ఆయన సూచించారు. ఈ డ్రగ్స్‌ను మరో కెమికల్‌తో కలిపి ఇసుకొని వచ్చారని సమాచారం ఉందని ఇందులో కాకినాడ ఎమ్మెల్యే హస్తం కూడా ఉన్నాట్లు అయన అనుమానం వ్యక్తం చేశారు. వీటిపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా చర్యలు తీసుకొని నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అప్రజాస్వామికం

## ఆమ్ ఆద్మీ పార్టీ విశాఖ విభాగం



విశాఖపట్నం మార్చి 26, ప్రభాతవార్త

ఆమ్ ఆద్మీ పార్టీ విశాఖపట్నం జిల్లా విభాగం మిక్కిలి రవి భాస్కర్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో మంగళవారం అల్లిపురం విశాఖపట్నం సిపిఐ ఆఫీసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షులు శీర రమేష్ కుమార్ మాట్లాడుతూ అరెస్ట్ చేయ్యగలరు కానీ అతని ఆలోచనలను అతిని సిద్ధాంతాలను ఆపలేరని అన్నారు. ఇదే కార్యక్రమంలో మై భి కేజ్రీవాల్ పోస్టర్ ఆవిష్కరణ చకేస్తూ అరవింద్ కేజ్రీవాల్‌ఆలోచనలను దేశమంతా తీసుకువెళుతూ ప్రతి పౌరుడూ కేజ్రీవాల్ కావాలని కోరారు. మహిళా అధ్యక్షురాలు డాక్టర్ షీతల్ మదాన్ మాట్లాడుతూ ఎలెక్టోరల్ బాండ్స్ ద్వారా డబ్బులు తప్పు త్రోవ ఎక్కడ పట్టాయి అన్న అసలు నిజయం బయటపడింది. కనుక, మా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులందరిని తక్షణమే విడుదల చేసినఅసలు నేరస్తులను అరెస్ట్ చేయ్యాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పైడిరాజు మాట్లాడుతూ ఈ అరెస్ట్ అప్రజాస్వామికమని దీనిని ఖండించారు కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రియాంక మాట్లాడుతూ ముల్లును ముల్లుతో తీయాలని బీజేపీ కుట్రపూరిత హిందూఇజాన్ని, స్వచ్ఛమైన హిందూయిజం రుచి చూపిస్తు మోడా అసలు రంగు బయటపెట్టాలన్నారు. ప్రముఖప్రజా నాయకురాలు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛమైన రాజకీయాలను తరువాతి తరాలకు పరిచయం చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరదరాజు సాంచి రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. పైలా రమేష్‌రాజు, జిల్లా కార్యదర్శి రమా సంతోష్ నిమ్మకాయల భాస్కర్, కె ఎమ్ రాజు కృష్ణభగవాన్, గణేష్ కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్, సిపిఎం కృష్ణారావు, డా. శ్రీనివాస్, దేవా, విమల, వనజాక్షి, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీశిశు సంక్షేమ కేంద్రానికి లక్ష విరాళం అందించి ఇండిసెల్ పరిశ్రమ



గరివిడి, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రానికి గర్భాం ఇండిసెల్ హైడ్రో పవర్ అండ్ మాంగనీస్ లిమిటెడ్ కంపెనీ లక్ష రూపాయలు విరాళాన్ని అందించింది. కంపెనీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మొత్తాన్ని అందించినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. కాగా లక్ష రూపాయల పైకాన్ని మంగళవారం ఇండిసెల్ సంస్థ యూనిట్ హెడ్ వాకాడ గోపి స్త్రీ, శిశు సంక్షేమ కేంద్ర ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఇండిసెల్ సంస్థ ప్రతినిధులు ఉప్పు శ్రీనివాసరావు, పక్కి శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, వైస్ సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వేణు, మూర్తి తదితరులు పాల్గొన్నారు. లక్ష విరాళం అందివ్వటం పట్ల సంస్థ ఉపాధ్యక్షుడు రామకృష్ణ ఇండిసెల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సృజనాత్మకత పోటీ పరీక్షలలో సత్తా చాటిన కౌముది విద్యార్థులు

శృంగవరపుకోట, మార్చి 26 ప్రభాతవార్త :




ఎస్.కోటలోని మోహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో పాఠశాల ప్రదాన ఉపాధ్యాయులు శాంతి మోహంతి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కల్పనా చావ్లా సృజనాత్మక పోటీ పరీక్షలలో కౌముది పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీ పరీక్షలలో ఎస్.షణ్ముఖ సత్య మనోజ్ ఏడో తరగతి, ఎస్.తేజశ్రీ ఎనిమిదో తరగతి, పి.మీనాక్షి ఐదోతరగతి, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణుల్లో మంచి ప్రతిభ కనబరించారు. ఈ ముగ్గురు విద్యార్థులు వచ్చే నెల ఏప్రిల్ ఏడో తేదీన గుంటూరులో జగనన్న ఈ అబ్యాస్ పదో మహోత్సవ కార్యక్రమానికి ఎంపికయ్యారు. సృజనాత్మక పోటీ పరీక్షల్లో సత్తా చాటిన ఈ ముగ్గురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శాంతి మోహంతి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి యంత్రోత్సవం

దత్తిరాజేరు, మార్చి 26 ప్రభాతవార్త :



మండలంలోని పెదమానాపురం గ్రామ సంతతోట వద్ద స్వర్గీయ రౌతు సూర్యనారాయణ మాస్టర్ వారి కుమారుడు నిర్మించిన శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి 19వ జాతర మహోత్సవం ఈ నెల 31వ ఆదివారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జగదీష్ నాయుడు తెలిపారు. ఆ రోజు ఉదయం ఆరు గంటల నుంచి వేద పండితులు వెంకటరమణ శ్రీనివాస శర్మతో పూజా కార్యక్రమాలు అభిషేకాలు చేస్తారు. కాబట్టి భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు. అనంతరం రాత్రి 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## 75 మంది ప్రత్యేక అవసరాల పిల్లలుగా గుర్తింపు

కురుపాం, మార్చి 26 ప్రభాతవార్త :



కురుపాం భవిత కేంద్రంలో నియోజకవర్గానికి సంబంధించి ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కేంద్రంలో కురుపాం నియోజకవర్గానికి సంబందించి కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల నుంచి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు 75 మంది హాజరయ్యారు. 75 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరు కాగా 55 మందిని ఉపకరణాలు మంజూరు కోసం ఎంపిక చేశారు. వీరికి డాక్టర్ ఆశ ఈఎన్టీ నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 20 మంది ఆర్థోపెడిక్‌కి సంబందించిన ఇబ్బందులు ఉన్న పరీక్షలు నిర్వహించారు. అందులో 20 మంది అరోథపెడిక్‌కి సంబందించిన ఇబ్బందులు ఉన్న వారు కాగా మిగిలిన 35 మంది చెవి, ముక్కు, గొంతు, కంటి లోపాలు కలిగిన వారిగా గుర్తించారు. ఐఈ కోఆర్డినేటర్ పి.భానుమూర్తి, ఔఈఆర్పీలు ఎం.గౌరి, ఎస్.శ్రీదేవి, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, ఐఈఆర్పీలు, సిజివిలు, సిడబ్ల్యుఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వలంటీర్ల ఫోబియా ఎంఎల్ఏ అప్పలనర్సయ్య విమర్శ




గజపతినగరం, మార్చి 26 ప్రభాతవార్త

వలంటీర్లు అంటే తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుతో పాటు ఆ పార్టీ నాయకులు అంతా ఎందుకు హడలిపోతున్నారని ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్ల విషయంలో చంద్రబాబు నాయుడు రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోనికి వస్తే వలంటీర్లను తొలగిస్తామని ఒకసారి, తొలగించబోమని మరో సారి, అంతలోనే జీతాలు ఇస్తామని అంటూ రోజుకో మాట చంద్రబాబు నోట వినిపిస్తున్నదని ఎద్దేవా చేశారు. వలంటీర్ల ఓట్లను కోల్పోతామేమో నన్నభయంతో చంద్రబాబు ఈ విధంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. నిరంతరం ప్రజలకు సేవలు అందించే వలంటీర్లు జోలికి వస్తే ప్రజా విశ్వాసాన్ని కోల్పోతామని చంద్రబాబు గ్రహించి తన రూటు మార్చారని అప్పలనర్సయ్య అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో వలంటీర్లు ఎంతో నిబద్ధతతో పనచేశారని అన్నారు. కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు అమోఘం అని అన్నారు. అద్భుత ఫలితాలు ఇచ్చిన వలంటీర్ వ్యవస్థ పై రాజకీయ లబ్ది కోసం బురద జల్లడం తగదని అన్నారు. ఇకనైనా టిడిపి అధినేత నాయకులుతమ పద్దతి మార్చుకోవాలని ఎంఎల్ఎ అప్పలనర్సయ్య హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు బూడి వెంకటరావు, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధ్, ఉప సర్పంచ్‌లు మండల సురేష్, కర్రి రామునాయుడు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, కర్రి నానాజీ, ఆల్తి గణపతి, మండల లక్ష్మునాయుడు, గొర్లె సత్యం, అప్పలనాయుడు, రేగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయ్యండి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం, అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజాహిత పాలనకు కీలకంగా ఉన్న వలంటీర్లపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం 6,7 డివిజన్ పరిధిలో జరిగిన ఇంటింట ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేశారు. మరోసారి తనను శాసనసభ్యునిగా ఎన్నుకోవాలని ప్రజలను కోలగట్ల కోరారు. ఇంటింటికి వెళుతుంటే ప్రజల నుంచి అనుహ్యాస్పందన లభిస్తోందన్నారు. ప్రతి నెల 1వ తేదీ కల్లా స్వయంగా ఇంటికి వెళ్ళి పింఛన్లను అందజేయడంతో వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ అద్భుతమైన పనితీరును కనబరచడంతో ప్రతిపక్ష నేతలో గుబులు పుడుతుందన్నారు. దీంతో ప్రతిపక్షానికి భయం పట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చలయ యాదవ్, బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, గాదెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో కూటమిని గెలిపించాలి ; పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విజయనగరం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునా యుడునాయుడుని, విజయనగరం నియోకజవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు కోరారు. మంగళవారం అశోక్‌బంగ్లాలో విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అందరం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఓటర్ల జాబితా క్షుణ్ణంగా పరిశీలించడం, కొత్త ఓటర్ల చేర్పుల కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. కుటుంబ సాధికార సారథుల నియామకం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ అంశాలను ప్రతీ రోజూ సమన్వయం చేయడానికి కొంతమంది సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించామన్నారు. అందరూ కలిసి పని చేయాలని కోరారు. అదేవిధంగా సమస్యలు ఎదురైతే న్యాయవాదులు కూడా అందరికీ అందుబాటులో ఉంటారని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో గల రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీల నాయకులు, వార్డు, ప్రదాన కార్యదర్శులు, ఎంపిటిసి క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## గజపతినగరం టీడీపీలో గందరగోళం...!.

విజయనగరం, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి

గజపతినగరం నియోజకవర్గ టీడీపీలో తీవ్ర గందరగోళం నెలకొంది...ఇది యాధృచ్ఛికంగా నెలకొన్నది కాదు...టీడీపీలోని కొంతమంది నాయకులు, వారి అనుయాయులు కావాలని చేస్తున్నది...కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా జరుగుతున్నది... ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న సదరు నాయకులు, వారి అనుయాయులు మౌత్ పబ్లిసిటీతో క్యాడర్‌ని గందరగోళానికి గురి చేస్తున్నారు...అక్కడితో ఆగకుండా శ్రీనివాస్‌కి మద్దతు ఇవ్వద్దని, ఆయన ప్రచారంలో పాల్గొనవద్దని కూడా బెదిరిస్తున్నారు...దీంతో సహజంగానే క్యాడర్ కన్ఫ్యూజన్‌లో పడిపోతోంది...దరిమిలా శ్రీనివాస్ ఎన్నికల ప్రచారానికి కూడా ఆటంకం కలుగుతోంది...శ్రీనివాస్ అభ్యర్థిత్వంపై అసంతృప్తిగా ఉన్న సదరు నాయకులు పూటకో ప్రచారం, రోజుకో వాదన తీసుకొస్తున్నారు...శ్రీనివాస్ అభ్యర్థిత్వంపై సర్వే జరుగుతోందని, ఆయన అభ్యర్థిత్వం మారిపోతుందని చెప్పుకొస్తున్నారు...అంతేకాకుండా మరో అడుగు ముందుకేసి పార్టీ సీనియర్ నాయకుడు కళా వెంకట్రావుపై వత్తిడి తీసుకొస్తున్నారు. గజపతినగరం నియోజకవర్గం అయితే బాగుంటుందని ఆయన చెవిన ఇల్లు గట్టుకుని పోరుతున్నారు...కానీ కళా వెంకట్రావు ఈ ప్రతిపాదన పట్ల సుముఖంగా లేరని శ్రీనివాస్ వర్గం నాయకులు చెబుతున్నారు...మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే...గజపతినగరం నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడు నిన్న గాక మొన్న పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజును కలిశారు...నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ తానేం చెయ్యాలో తెలియడం లేదని, ఏం చెయ్యమంటారని అడిగారు..దీనికి అశోకుడు సూపర్ సిక్స్ లాంటి ఆన్సర్ ఇచ్చారు..పూర్వాశ్రమంలో అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మళ్ళీ అంతలోనే మార్పు జరిగి వేరొకరికి టిక్కెట్ ఇచ్చిన ఉదంతాన్ని అశోక్ ఈ సందర్భంగా ఉటంకించారు...మీకు బదులుగా వేరొకరిని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆయనతో కలిసి మీరు పనిచేశారని కూడా అశోక్ గుర్తు చేశారు..అంతేకాకుండా మీకు దక్కిన అభ్యర్థిత్వం మరొకరికి మారిన తర్వాత కూడా మీరు ఆయనతో కలిసి పనిచేశారని, ఇప్పుడు మీరసలు రేస్‌లోనే లేనప్పుడు, ఇంకెవరికో టిక్కెట్ దక్కినప్పుడు ఆయనతో కలిసి పని చెయ్యడానికి కన్ఫ్యూజన్ ఎందుకని అశోక్ గజపతి తేల్చిపారేశారు...కాగా, గజపతినగరం నియోజకవర్గంలో కూటమి క్యాడర్‌ని గందరగోళానికి గురిచేస్తున్న సదరు తెలుగు అన్నయ్యలు అశోక్ గజపతి మీద కూడా కారాలు, మిరియాలు నూరుతున్నారు..తూర్పు కాపులకు ఆయన అన్యాయం చేశారని అన్ వాంటెడ్ కామెంట్స్ చేయడంతో పాటు తమ సత్తా ఏంటో చూపిస్తామని కూడా బీరాలు పలుకుతున్నారు..ఇవన్నీ చూస్తుండడంతో పాటు వింటున్న బంగ్లా పీపుల్స్ తూచ్... అనేస్తున్నారు... ఇలాంటి బిత్తరగాళ్ళను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చిపారేస్తున్నారు...!.

## క్యాండెట్‌పై రోజుకో కహానీ...!.

విజయనగరం, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనే అంశం తెలుగు సీరియళ్ళ ఎపిసోడ్స్‌ని తలపిస్తోంది...పూటకో పేరు, రోజుకో ప్రచారం జరుగుతోంది...దీంతో సహజంగానే కూటమి నాయకులతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లో కూడా ఇది చర్చనీయాంశమైంది... నిన్నటికి నిన్న రఘురామ కృష్ణంరాజు పేరు తీరమీదకొచ్చింది...బీజేపీ నుంచి టిక్కెట్ లభించకపోవడంతో ఆయన రేపో, మాపో టీడీపీలో చేరతారని ప్రచారం జరిగింది...ఎలాగూ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే విషయంలో బీజేపీ చేతులెత్తేసింది కాబట్టి రఘురామ టీడీపీలో చేరతారని, అనంతరం ఆయన్ని విజయనగరం టీడీపీ అభ్యర్థిగా ప్రకటిస్తారని జోరుగా ప్రచారం సాగింది...అయితే, రఘురామ అభ్యర్థిత్వంపై బీసీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో టీడీపీ హై కమాండ్ పునరాలోచనలో పడిందని చెబుతున్నారు....తాజాగా మంగళవారం టీడీపీ ఐవీఆర్ఎస్‌లో మూడు పేర్లు వినిపించాయి...కలిశెట్టి అప్పలనాయుడు, కంది శేఖర్, మీసాల గీత పేర్లు వినిపించాయి....అదీ ఇదీ ఏదీ కాకుండా చివరాఖరికి కళా వెంకట్రావు ఎంపీ అభ్యర్థి అవుతారని కూడా ప్రచారం జరుగుతోంది...!.

## వైకాపా నుంచి తెలుగుదేశంలోకి చేరిక

విజయనగరం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త



విజయనగరం పట్టణం కె.ఎల్.పురం ప్రాంతానికి చెందిన 6,7 డివిజన్లకు చెందిన కంది రాంబాబు, కోట్ల అప్పలనాయుడు, ఆల్తి చిట్టిబాబుతో సహా 80 కుటుంబాల వారు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని స్థానిక అశోక్‌బంగ్లాలో ఉన్న పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతిరాజు పార్టీలో చేరిన వారందరికీ కండువాలు వేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం స్థాపించిందన్నారు. మహిళలకు ఆర్థిక అసమానతలు లేకుండా స్వయంశక్తితో కుటుంబాన్ని పోషించుకునేందుకు అన్ని హక్కులు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని అరాచకాలే తప్ప ప్రజా సౌలభ్యం కోసం చేసిన పని ఒక్కటీ కూడా లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని నియోజకవర్గం శాసనసభ్యురాలిగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ వీడి వైసీపీలోకి చేరిక

విజయనగరం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పాలన చూసి స్థానికంగా తాము చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై అనేక మంది తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన కుటుంబాలు వైసీపీలో చేరుతుండటం ఆహ్వానించదగ్గ విషయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం 5,6,7 డివిజన్‌కు సంబందించి తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన వంద కుటుంబాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు చేసి డిప్యూటీ స్పీకర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు. స్థానికంగా నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా తాము కృషి చేశామన్నారు. చేసిన పనులను చెప్పుకోలేక ప్రతిపక్షం లేని పోని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలంతా గట్టి నమ్మకంతో వైసీపీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎల్లప్పుడూ తాము అందుబాటులో ఉంటూ డివిజన్ స్థాయి నాయకుల నుంచి తమకు అవసరమైన సహాయ సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, కార్పొరేటర్లు పొంతంపల్లి మాలతి, గాదెం మురళి, అల్లు చాణక్య, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేబినాయనకు జనం జేజేలు

బొబ్బిలి, మార్చి 26 ప్రభాతవార్త



బొబ్బిలి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబిబినాయన)కు జనం జేజేలు పలికారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఆరవ వార్డు రమ మందిరం నుంచి ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్లు గెంబలి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి, పెద్దింటి మనోజ్‌కుమార్ తదితర నాయకులతో ఇంటింటి ప్రచారం చేశారు. దేవాంగుల వీది, విశ్వబ్రాహ్మణ వీది, అగురువీది, వైశ్యభవనం వెనుక వీది ఇంటింటికీ వెళ్ళి ఓటు సైకిల్‌గుర్తుకు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఆ యా వీధులలో ప్రజలు బేబినాయనకు అడుగడుగునా నీరాజనాలు పలికి పుష్పవర్షం కురిపించారు. ప్రతి ఇంటకి వెళ్ళి అమూల్యమైన ఓటు తనకు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు బేబీనాయన అభిమానులు కూడా భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాబు సూపర్ సిక్స్‌పై గ్రామాల్లో అవగాహన



కురుపాం, మార్చి 26 ప్రభాతవార్త :

బాబుసూపర్‌సిక్స్ పై తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. మంగళవారం కురుపాం మండలం, నీలకంతపురం గ్రామ పంచాయతీ పలు గ్రామాలలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో బాబు సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల పార్టీ కన్వీనర్ కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, రాష్ట్ర ఇన్ఎస్ఎఫ్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్, వెంపటాపు భారతి, రంజిత్‌కుమార్ నాయకో, శంకర్, ప్రదీప్, లోవరాజు, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పంచాయతీ పెద్దలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫాకు అంతరాయం

మక్కువ, మార్చి 26 ప్రభాతవార్త

మక్కువ మండల కేంద్రంలో గల 33/11 కె.వి సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు మక్కువ వెంకట బైరిపురం, దుగ్గేరు, సంబర పీడర్లకు విద్యుత్ అతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి.కిశోర్ వెల్లడించారు. ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## అర్చకులపై దాడి హేయమైన చర్య : పేరి రామయ్యపంతులు

విజయనగరం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



కాకినాడ శివాలయంలో పని చేసే అర్చకులు సాయిశరణ్, విజయ్‌కుమార్ శర్మలపై నిన్నటి రోజున జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పేరి రామయ్య పంతులు అన్నారు. మంగళవారం స్థానిక అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దౌర్జన్యమైన సంఘటనలకు పాల్పడుతోందని విమర్శించారు. గుడిలో ఉన్న అర్చకులపై దాడి చేయడం అత్యంత బాధకరమని ఈ దాడి బ్రాహ్మణ వర్గంపై తీవ్రంగా ప్రభావం చూపుతోందన్నారు. అర్చకులను కాళ్లతో తన్ని బౌతిక దాడి చేసిన వైసీపీ మాజీ కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని బ్రాహ్మణ సంక్షేమ సంఘంతో పాటు ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్స్ సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ద్వాదశి వేణు, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోలమాంబ అమ్మవారి చండీహోమం

మక్కువ, మార్చి 26 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రిసిద్ధి చెందిన ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ప్రజల అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం జాతర ఆఖరికి వారం చండీ హోమం శాస్త్రోత్తంగా జరిగింది. విజయనగరం రుత్విక్‌లు కప్పగంతుల శ్రావణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ముందుగా వేమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ పోలమాంబ అమ్మవారి ఉత్సవ మూర్తిని సింహాసనంపై కూర్చొబెట్టారు. అనంతరం కుంకుమపూజ, పంచామృతాభిషేకం జరిపించారు. తదుపరి చండీ హోమం పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మద్యాహ్నం 12 గంటల ఉంచి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారు. మంగళవారంతో అమ్మవారి జాత మహోత్సవాలు పదవ మంగళవారంఆలు సంపూర్ణంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్వఈపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి డి.వి.వ.ఇ ప్రసాదరావు, ఆలయ కార్యనిర్వాహణధికారి వి.వి. సూర్యనారాయణ,, ఇతర గ్రామ పెద్దలు సేవకులు పాల్గొన్నారు. అమ్మవారి జాతర మహోత్సవాలు పది మంగళవారాలు సంపూర్ణంగా పూర్తయినందుకు, గనంగా నిర్వహించుటకు సంపూర్ణ సహకారాలు అందించిన అన్ని శాఖాధికారులకు, శంబర గ్రామ పెద్లకు, ప్రజలకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సేవకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు



రామభద్రపురం, మార్చి 26 ప్రభాతవార్త

మండలంలో ఉన్న గుర్తించబడిన ఇసుక చెరువుల నుంచి అక్రమంగా రవాణా చేయకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సులోచరాణి తెలిపారు. సోమవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో రీచ్‌లను సందర్శించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించిన వాల్టా అనుసరించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## తోటపల్లి దేవస్థానంలో హుండీ లెక్కింపు

గరుగుబిల్లి, మార్చి 26 ప్రభాతవార్త :



దేవదాయ దర్మదాయ శాఖ శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానాలు హుడీలను గురువారం ఉదయం పది గంటల ఉంచి దేవస్థాన దర్మదాయశాఖ ఉన్నతాదికారులు, గ్రామ పెద్దలు సమోంలో ఆలయ కార్వనిర్వాహణాధికారి వారి పర్యవేక్షణ లో జరుపుటకు నిర్ణయించమైంది. కాబట్టి ఆసక్తిగల భక్తులు సేవకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కార్యనిర్వాణాధికారి తెలిపారు.

## ఆకట్టుకున్న గుర్రాల పరుగు పోటీలు



వేపాడ, మార్చి 26 ప్రభాతవార్త

వేపాడ మండలం చినగుడిపాల గ్రామ పంచాయతీ బోజంకివానిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గుర్రాల పరుగు పోటీల ప్రదర్శన ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. సోమ, మంగళవారాల్లో సరపంచ్ బి.రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ రావాల్మో తల్లి గ్రామ దేవత దర్శనానికి భక్తులు బారులు తీరి మరి ప్రత్యేక పూఏజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. గుర్రాల పరుగు ప్రదర్శనలో మూడు జిల్లాల నుంచి వచ్చిన 16 గుర్రాల పాల్గొన్నాయి. వాటిలో మొదటి బహుమతి 12 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 10 వేలు, మూడో బహుమతి 8 వేలు, నాలుగో బహుమతిగా ఏడువేలు, ఐదో బహుమతిగా ఆరు వేలు, ఆరో బహుమతిగా ఐదు వేలు, ఏడో బహుమతిగా నాలుగు వేలు, ఎనిమిదో బహుమతిగా మూడు వేలు, తొమ్మిదో బహుమతిగా రెండు వేల రూపాయలు చొప్పున నగదు ంహుమతలను డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, సర్పంచ్ బోజంకి రామునాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి టీ.వి.రమ, వైఎస్సార్ నాయకులు పిటిసి నాయుడు, కె.పెదనాయుడు, గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పలు సమస్యాత్మక గ్రామాలలో కవాత్ నిర్వహించిన పోలీసులు

లక్కవరపుకోట, మార్చి 26 ప్రభాతవార్త



మండలంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కిత్తన్నపేట, గొల్జాం, చందులూరు, గేదెలవానిపాలెం గ్రామాలలో సి.ఐ రవీంద్ర ఎల్.కోట ఎస్.ఐ. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పోలీసు కవాత్ నిర్వహించాయి. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు వివిధ పార్టీల నాయకులూ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఎన్నికలు ముగిసింతవరకు ఎటువంటి ఘర్షణలకు వివాదాలకు లోబడి నడుచుకోవాలని ఎన్నికలు ముగిసింతవరకు ఎటువంటి ఘర్షణలకు వివాదాలకు గొడలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతంగా ఎనినకలు నిర్వహించందేందుకు అందరూ సహకరించాలని శాంతి భద్రతలకే విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటర్ల అందరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## మలుపులు ప్రమాదానికి పిలుపులు

పాచిపెంట, మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని గురునాయుడుపేట నుంచి సాలూరు పట్టణానికి వచ్చే సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో పలు మలుపులు ప్రమాదాలకు పిలుపులనీ పలువురు ప్రయాణీకులు వాపోతున్నారు. నిత్యం రాకపోకలు చేసి ద్విచక్కర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువునాయుడుపేట నుంచి పాంచాలి మధ్యలో ఉన్న పలు మలుపులు వలన ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న డొంకల తుప్పలు వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో నిత్యం రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనాల ఏ ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందని భయాందోళనకు గురవుతున్నారు. సంబందిత అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లను డొంకలను తొలగించాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:17 AM Page 1



# రామ్‌చరణ్ హీరోగా.. సుకుమార్ దర్శకత్వంలో భారీ చిత్రం

రంగస్థలం...కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకులను పలకరించటానికి సిద్ధమైంది.. మెగాసైన్యం, మూవీ లవర్స్ ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న సినిమా ప్రకటన రానేవచ్చింది.. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, సుకుమార్ రైటింగ్స్ అత్యంత భారీసినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రకటించింది.రామ్‌చరణ్ కెరీర్‌లో



గుర్తుండిపోయే సినిమాగా స్క్రిప్టును సుకుమార్ సిద్ధం చేశారు.. ఈసినిమాపై ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకునేలా చిత్రాన్ని సుకుమార్ తెరకెక్కించనున్నారు. ఈ ఏడాదిలోనే షూటింగ్ స్టార్ట్‌కానుంది.. 2025 చివరిలో విడుదల చేయటానికి నిర్ణయించారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# పిల్లల్ని ఎలా పెంచకూడదో చూపించాం...

**నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కలియుగం పట్టణంలో.. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి,కాటం రమేష్‌పలు నిర్మించారు.ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో విశ్వ కార్తికేయ మీడియాతో మాట్లాడారు.**

**కలియుగం పట్టణంలో టైటిల్ ఎందుకు పెట్టారు?**

ప్రతి మనిషిలో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి.. వాటిని చూపించేలా ఈచిత్రం ఉంటుంది. నంద్యాలలో ఈసినిమా కథ జరుగుతుంది.. అందుకే ఈసినిమాకు కలియగం పట్టణంలో.. అని పేరు పెట్టాం.

**ఈచిత్రాన్ని అంగీకరించటానికి కారణం?**

ఎలాంటి పాత్రనైనా చేయగలను..అనే పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంటాను.. ఇందుల ప్రతి పాత్ర చక్కగా ఉంటుంది. అన్ని క్యారెక్టర్లకు రెండు షేడ్స్ ఉంటాయి..అయితే డబుల్‌రోలా? అనేది చెప్పలేం.. నాకు మాత్రం ఈ కథ చాలా నచ్చింది.. అందుకే ఎంతో ఇష్టంతో ఈచిత్రాన్నిచేశాను.

**మీరు చేసిన గతసినిమాలు ఈసినిమాకు ఏమైనా తేడాలున్నాయా?**

నేను ఇంతకు ముందు చేసిన కళాపోషకులు పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది.. అల్లంత దూరానా..మెలో డ్రామాగా ఉంటుంది.. జై సేన జజ అనేది పూర్తి కమర్షియల్ మూవీ.. అయితే ఈచిత్రం చాలా కొత్తగా ఉంటుంది. థ్రిల్లర్, సస్పెన్స్ మాత్రమే కాకుండా మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది.. ప్రతి రెండు మూడు సీన్లకు కొత్త జానర్ అన్పిస్తుంది.. అన్నివర్గాలను ఆకట్టుకునేలా



ఉంటుంది. నా కెరీర్‌లోఎంతో ప్రత్యేకంగా ఉంటుంది.

**ఈసినిమా కాన్సెప్ట్ ఏంటి?**

ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూపిస్తాం.. పిల్లల్ని తల్లిదండ్రుల సరిగ్గా పెంకపోతే ఎలా ఉంటుందో చూపిస్తాం.. క్రైమ్స్‌లోనూ డిఫరెంట్ సీన్లు ఉంటాయి.

**దర్శకుడు రమాకాంత్‌రెడ్డితో పనిచేయటం ఎలా అన్పించింది?**

కథ వినటానికి అంత ఇంట్రెస్ట్‌గా వెళ్లలేదు.. కానీ మా దర్శకుడు రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ, వివరించిన విధానం, స్క్రీన్‌ప్లేచూసి ఆశ్చర్యపోయాను..మా డైరెక్టర్ ఎంతో క్లియర్ విజన్‌తో ఉన్నారు.. ఆయన ఏం చెప్పారో అదే చేశాను.

**తదుపరి చిత్రాల గురించి?**

విశ్వ ఓ సినిమా తీసినా, చేసినా ఓ మంచి సందేశం ఉంటుందని అనుకోవాలి.. నా సినిమా చూసి చెడుబారిన పట్టకూడదని అనుకుంటాను.. ఓ ఇండోనేషియా ప్రాజెక్టు చేస్తున్నాను.. ఆ మూవీలోనూ ఆయుషి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆ మూవీ వరల్డ్‌వైడ్‌గా రిలీజ్‌కానుంది.. మంత్ర తంత్రాలు, చేతబడుల నేపత్యంలో ఆసినిమా ఉండబోతుంది.

# 'ది గోట్ లైఫ్' కొత్త అనుభూతినిస్తుంది: పృథ్వీరాజ్ సుకుమారన్

మలయాళ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ ( ఆడు జీవితం) సినిమా ఈనెల 28న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ ఆధారంగా అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈసినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది..




మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈసినిమాన తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. ఈసినిమాతో 16 ఏళ్ల సుదీర్ఘప్రయాణం చేశారు హీరో పృథ్వీరాజ్ సుకుమారన్... ఈ సినిమా కోసం ఎంతో శ్రమించారాయన.. ఈసినిమాలో పనిచేసిన అనుభవాలను తన కెరీర్ విశేషాలను తాజా ఇంటర్వ్యూలో ఆయన షేర్ చేశారు. ఆయన మాటల్లోనే... వాస్తవ కథతో ది గోట్ లైఫ్ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు బ్లెస్సీ... 90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవిత కథ ఈసినిమాకు ఆధారం... రచయిత నజీబ్ జీవితానికి అక్షర రూపమి చ్చారు.. నజీబ్ ఎడారిలో సాగించిన ప్రయాణంలో ఎదుర్కొన్న కష్టాలను వివరిస్తూ గోట్ డేస్ అనే పుస్తకాన్ని బెన్యామిన్ రాశారు.. కేరళలో అనూహ్య పాఠక ఆదరణ పొందిన ఈ పుస్తకం రైట్స్ కోసం మలయాళం సినీ పరిశ్రమలో ప్రతి స్టార్ హీరో, దర్శక, నిర్మాతలు పోటీపడ్డారు.. ఆ హక్కులను మా డైరెక్టర్ బ్లెస్సీ దక్కించుకున్నారు.. అపుడు ఈ ప్రాజెక్టుతో 2088లో బ్లెస్సీ నన్ను సంప్రదించారు.. అలా ఈ ప్రాజెక్టులో నా జర్నీ మొదలైంది. 2018లో ది గోట్ లైఫ్ సినిమా షూటింగ్ స్టార్ట్ చేశాం... ముందుగా రాజస్థాన్ ఎడారిలో షూటింగ్ చేయాలని అనుకున్నా.. అక్కడ అరబ్ దేశాల ఎడారుల వాతావరణం కన్పించలేదు... దాంతో జోర్డాన్ వెళ్లి చిత్రీకరణ జరిపాం.. నేను బరువు తగ్గేందుకు ఒక షెడ్యూల్ షూటింగ్ తర్వాత 7 నెలల గ్యాప్ తీసుకు న్నాం. షూటింగ్ ప్రాసెస్‌లో ఉండగానే, లాక్‌డౌన్ వచినచంది.. అపుడు జోర్డాన్ షూటింగ్‌లో ఉన్నాం.. ప్రయాణాలు మొత్తం ఆపేశారు.. అక్కడి నుంచి బయటపడే వీలులేదు.. వందేభారత్ ఫ్లైట్‌తో కేరళ చేరుకున్నాం.. ఏడాదిన్నర తర్వాత అల్జీరియా సహారా ఎడారిలో చిత్రీకరణ తిరిగి ప్రారంభించాం... ఇలా ఎన్నో కష్టాలు పడి, అరుదైన లొకేషన్స్‌లో ది గోట్ లైఫ్ సినిమా షూటింగ్ పూర్తిచేశాం.. పోస్ట్‌ప్రొడక్షన్ లోనూ కూడా రాజీ లేకుండా వరల్డ్ క్లాస్ క్వాలిటీతో వర్క్ చేశాం... వాస్తవంగా రెండేళ్లలో పూర్తి చేయాల్సిన సినిమా ఇది.. .కోవిడ్ వల్ల ఆలస్యమైంది. ఈసినిమా ఒప్పుకున్నపుడే షూటింగ్ కోసం కష్టపడాల్సి వస్తుందని తెలుసు. రోజుల పాటు డైట్ చేశాను. .నజీబ్ పాత్రలా మారేందుకు ప్రయత్నించాను.





# 'మిస్టర్ బచ్చన్' లక్నో షెడ్యూల్

మాస్ మహారాజా రవితేజ ,స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ మ్యూజికల్ కాంబినేషన్‌లోరూపొందుతున్నచిత్రం మిస్టర్ బచ్చన్... షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్స్ తో ప్రారంభమైంది... ఈ కీలక షెడ్యూల్‌ల్‌లో యూనిట్ పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించనుంది.. ఈ యాక్షన్ బ్లాక్స్ సినిమాలో హైలెట్‌గా ఉండబోతున్నాయని మేకర్స్ తెలపిఆరు. రవితేజ, హరీష్ శంకర్‌లది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్.. నామ్‌తో సువా హోగా... ట్యాగ్‌లైన్ రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ లో రవితేజ ను మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా హరీష్ శంకర్ ప్రజెంట్ చేస్తున్నారు..



ఈచిత్రంలోరవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని సమర్పిస్తున్నాయి. మిక్కీ జే.మేయర్ సంగీతం అందిస్తున్నారు..

# విజయ్ ఆంటోనీ 'లవ్ గురు'



వైవిధ్యమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు చేరువయ్యారు హీరో విజయ్ అంటో నీ,, ఆయన నటిస్తున్న తాజా చిత్రం లవ్‌గురు... ఆయన తొలిసారిగా రొమాం టిక్ ఎంటర్ టైనర్‌లో నటి స్తున్నచిత్రమిది.. ఇందులో మృణాళిని రవి హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈ సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీ సమర్ప ణలో విజయ్ అంటోనీ నిర్మిస్తు న్నారు.వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తు న్నారు.మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా లవ్‌గురుసినిమాను రంజాన్ సంద ర్భంగా ఏప్రిల్ 11న విడు దల చేస్తున్నారు. కాగా మంగళ వారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లయ్యాక ఎదురైన సమస్యల నుంచి హీరోఎలా బయట పడ్డాడు.. భార్యను ప్రేమించటంతెలుసుకున్నాడా? లేదా? అనే అంశాలతో ట్రైలర్ ఫన్ ఎంటర్‌టైనింగ్‌గా అన్పిం చింది.. యూత్,ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చుతుందన్నారు

# 'గేమ్ ఛేంజర్' నుంచి సందడి చేయనున్న తొలిపాట

ఆర్ఆర్ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ రూపొందుతున్న సంగతి తెలిసిందే.. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీస్టూడియోస్ అసోసియేషన్‌లో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్‌లు ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మెగా అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానోవెయిట్ చేస్తున్నారు.. ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరి



అంచనాలకు తగ్గట్టుగా నిర్మిస్తున్నారు.. రామ్‌చరణ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని గేమ్ ఛేంజర్‌నురూపొందిస్తున్నారు. ఈనేపథ్యంలో మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజుసందర్భంగా తమన్ సంగీత సారథ్యంలో అందిస్తున్న ఈ సినిమా నుంచి బుధవారం ఉదయం 9 గంటలకు జరగండి.. అనే పాటనువిడుదల చేస్తున్నారు. 150కి పైగా థియేటర్లలో ఈ పాటను ప్రదర్శించనున్నారు. ఈచిత్రంలో రామ్‌చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.తమిళ, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్ లెవల్లో విడుదల చేయనున్నారు.

# శర్వానంద్ 'మనమే' ఫస్ట్ సింగిల్

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ 35వ చిత్రం మనమే...దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. కృతి ప్రసాద్,ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఏడిద రాజా ఈచిత్రానికి అసోసియేట్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయటానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రం



ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్‌తో ముందుకు వచ్చారు.. ఇక నా మాటే..పాటను మార్చి 28న విడుదల చేయనున్నారు.. సాంగ్ పోస్టర్‌లోశర్వానంద్ ట్రెండీఅవతార్‌లో కన్పించారు.. యూనిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలోకృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుండా, చైల్డ్ ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య కీలకపాత్రలో కన్పించనున్నాడు.

# మళ్లీ టాలీవుడ్‌కు రావాలనుకుంటున్నా: నటి ప్రశాంతి హారతి

**పెళ్లాం ఊరెళితే. ఇంద్ర వంటి సూపర్‌హిట్ చినరతాల్లో కీలక పాత్రల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ప్రశాంతి హారతి.. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాక కుటుంబంతో అమెరికా లో సెటిల్ అయ్యారు. అక్కడ ఆమె ఓంకార అనే కూచిపూడి డ్యాన్స్ స్కూల్ ప్రారంభించారు. నటిగా తన కెరీర్‌లో సుదీర్ఘ విరామం వచ్చింది.. ఇప్పటికీ తనకు యాక్టింగ్ మీద ప్యాషన్ తగ్గలేదని, ఆ ప్యాషన్‌తోనే మళ్లీ టాలీవుడ్‌కు రావాలని అనుకుంటున్నానని తెలిపారు. తాజాగా ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.**

మా కుటుంబం వైజాగ్‌లో ఉండేవాళ్లం. నాకు చిన్నతనం నుంచి ఆర్ట్స్ అంటే ఇష్టం. కూచిపూడి డ్యాన్ నేర్చుకున్నాను.. మా ఇంట్లో సినిమాలు ఎక్కువ చూసేవారు కాదు.. సినిమాలంటే ఆసక్తిలేదు.. కూచిపూడి నేర్చుకున్నాక ఫొటోషూట్స్ చేశా... అవి చూసి కొన్ని సినిమాల్లో ఆఫర్స్ ఇస్తామన్నారు.. మా ఇంట్లో ఒప్పుకోలేదు..



కొంతకాలం తర్వాత హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యాం.. యాక్టింగ్ పట్ల నా ఆసక్తి గమనించి మా ఇంట్లో వాళ్లు ఎట్టకేలకు ఒప్పుకున్నారు.. అలా శ్రీనివాసరెడ్డి డైరెక్టు చేసిన ఫిబ్రవరి 14 నెక్లెస్‌రోడ్ అనే సినిమాతో హీరోయిన్‌గా అడుగుపెట్టా.. ఆ తర్వాత మణిశర్మ గారు నిర్మించిన రూపాయి అనే చిత్రంలో నటించాను.. ఇంతలో బాలాజీ టెలీ ఫిలింస్ సీరియల్స్‌లో నటించే అవకాశాలు వచ్చాయి. అలా ముంబై వెళ్లాను... ఆ తర్వాత ఇంద్ర సినిమా కోసం అడిగారు.. ఆ చిత్రంలో నటించాను.. అలా నాకెరీర్ కొనసాగింది. పెళ్లయ్యాక మా వారితో యుఎస్ వెళ్లాను. అప్పటి నుంచి వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించాను.. అక్కడ ఓంకార అనేకూచిపూడి డ్యాన్స్ స్కూల్ స్టార్ట్‌చేశా... మన నృత్య రూపకాలు,రేపటి తరానికి కూడ అందాలనేది నాకోరిక... ఈ ఆశయంతోనే క్లాసికల్ డ్యాన్స్‌పై ఆసక్తి ఉన్న పిల్లలకు కూచిపూడి నేర్పిస్తూ వచ్చా...అక్కడి వారికి తెలుగు సరిగా తెలియదు. పాటలోని అర్థాలను ఇంగ్లీషులో వివరించి చెప్పేవాళ్లం . మా పాప తాన్య నా వద్దే కూచిపూడి నేర్చుకుంది.. పాపతో తెలుగింటి సంస్కృతి అనే మ్యూజిక్ వీడియో రూపొందించా.. మా పాప తాన్యకు ఇపుడు 16 ఏళ్లు.. తన ఏజ్‌కు దగ్గ మంచి అవకాశం వస్తే తాన్యను కూడా ఇండస్ట్రీకి పరిచయంచేసేందుకు మా ఫ్యామిలీకి ఎలాంటి అభ్యంతరం లేదు. మనకు చాలా సినిమాల్లో హీరోయిన్‌క్యారెక్టర్లు కంటే కథలో కీలకమైన కొన్నిక్యారెక్టర్లు గుర్తుండిపోతాయి. పెళ్లా ఊరెళితే.. సినిమాలో నేనుచేసిన సునీల్ వైఫ్ క్యారెక్టర్ చూడండి.. ఎంతో అమాయకంగా ఉంటుంది.. ఇప్పటికీ ఒక ఇన్నోసెంట్ వైఫ్ క్యారెక్టర్ అంటే ఆ పాత్ర గుర్తుకొస్తుంది... అలాంటి కథలో కీలకంగా ఉండే ప్రాధాన్యత గల పాత్రల్లోనటించాలని అనుకుంటున్నాను..ఇలాంటి మంచి క్యారెక్టర్లు ఆఫర్స్ వస్తే సినిమాలతోపాటు ఓటిటి వెబ్‌సిరీస్, షార్ట్‌ఫిలింస్‌లో నటించాలని ఉంది.ఇపుడు మూవీస్ కంటెంట్‌లో చాలా కొత్తదనం వచ్చింది.. వెబ్‌సిరీస్‌లు, సినిమాలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటున్నాయి. లేడీ ఓరియెంటెడ్ మూవీస్, వెబ సిరీస్‌లు పెరిగాయి.

## ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా



### స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

ఆముదాలవలస, మార్చి 26 ప్రభాతవార్త

ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని కొత్తవలస గ్రామంలో సువ్వారి టీం సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఓటర్లను కోరారు. దశాబ్ద కాలం నుంచి నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలు చేస్తున్న ఇరువురు నాయకులు యువతకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని యువత ఉద్యోగ ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లడం మన దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ఒక్కగానొక్క చక్కెర కర్మాగారాన్ని మూసి వేయించి నేడు అదే చక్కెర కర్మాగారాన్ని ఎన్నికల హామీగా తెరిపిస్తామని ఇరువు నాయకులు చెప్పడం ఎన్నికల తర్వాత చక్కెర కర్మాగారం సంగతిని పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమో నియోజకవర్గ ప్రజలు విజ్ఞులైన ఓటర్లు ఆలోచించాలని గాంధీ కోరారు. ఇప్పటికైనా ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఇరువురు నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ, పొందూరు మాజీ ఎంపీపీ సువ్వారి దివ్య, బొడ్డేపల్లి మన్మథరావు, రాజేష్, దవల రాజారావు, కూన పైడి నాయుడు, గురుగుబెల్లి శ్రీను, సువ్వారి అనిల్‌కుమార్, పి.వైకుంఠరావు, పి.పూర్ణారావు, నేతాజీ రాజశేఖర్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం గుడికి వెళ్లే దారిలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి

రాజాం, మార్చి 26 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారి కాలనీ దగ్గరలో గల సాయిరాం గుడికి వెళ్లేదారిలో వీధిలైట్లు లేకపోవడంతో అటుగా వెళ్లి కాలనీ వాసులు, గుడికి వెళ్లే భక్తులు రాత్రి సమయంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. వీధిలైట్లు లేకపోవడంతో నిర్వహిత కార్యాలయం చుట్టుప్రక్కల ఖాళీ ప్రదేశంలో రాత్రి సమయంలో మందు బాబులకు అండగా మారింది. ఆ మార్గంలో కొన్ని స్తంభాలకు మాత్రమే లైట్లు ఉండి మిగతా వాటికి లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిమయంగా ఉందని స్థానికులు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో పాములు, కుక్కలు భయంతో అటువైపు వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ఆయా ప్రాంతంలో పూర్తి స్థాయిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## లక్ష్మీపురంలో ఘనంగా ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలు





రేగిడి, మార్చి 26 ప్రభాతవార్త

మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీ విజయదుర్గ, శ్రీలక్ష్మీ గణపతి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిమూర్తుల యంత్ర శిఖ ధ్వజ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన శారదాపీఠం వ్యవస్థాపకులు, సహస్ర చండి మహాయజ్వ బిరుదాంకితులు, శిష్యకోటి సమన్విత బ్రహ్మశ్రీ అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు ఆరవల్లి ప్రసాదశాస్త్రి, రవి శాస్త్రిల నేతృత్వంలో మకర కుండల బిరుదాంకితులు అంపోలు రాంప్రసాద్ శర్మ ఆచార్యత్వంలో సర్వకార్య దురంధర బిరుదాంకితులు వేమకోటి హారీష్‌శర్మ బ్రహ్మతంలో ఆలయ కమిటీ, గ్రామ ప్రజల పర్యవేక్షణలో 15 మంది రుత్వికులతో ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వరశర్మ, ప్రసాదశాస్త్రి, రవిశాస్త్రిలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీ విజయ దుర్గ, లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిమూర్తుల యంత్ర శిఖర, ధ్వజ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభించడం జరిగిందని ఈ వేడుకలు గురువారంతో ముగించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, మండప ఆరాధనలు, అఖండ దీపారాధన తదితర ఘట్టాలతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శ్రీ విజయదుర్గ, లక్ష్మీగణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి మూర్తుల యంత్ర తదితర విగ్రహాలతో 1100 మంది మహిళలు కలశాలతో లక్ష్మీపురం గ్రామంలో గ్రామ ప్రదక్షిణ కార్యక్రమం మేళతాళాలు, వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రదక్షిణ అనంతరం జలాధివాసం, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే బుధవారం ఉదయం వేద పారాయణ అలాగే క్షీరాదివాసం, సూర్యనమస్కారములు అలాగే ఆదివారం సాయంత్రం ధాన్యాధివాసం, సయ్యాధివాసం, తదితర పూజా ఘట్టాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గురువారం మహా పూర్ణాహుతి, శ్రీ విజయదుర్గ లక్ష్మీ గణపతి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిమూర్తుల యంత్ర శిఖర ధ్వజ ప్రతిష్ట మహోత్సవాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, 15 మంది రుత్వికులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం

సంతకవిటి, మార్చి 26 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా సంతకవిటి మండల తమరాం, మేడమిర్తి గ్రామాలలో విజయనగరం పార్లమెంటు అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, నియోజకవర్గం పరిశీలకులు కె.వి.సూర్యనారాయణ రాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ ప్రజా ఆశీర్వాదం కోరారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు చేసిన మంచిని వివరించారు. మళ్లీ సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి విజయనగరం జిల్లా ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిరిపురపు మంజుల, మండల పార్టీ అధ్యక్షులు గురుగుబెల్లి స్వామినాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ రాగోలు రమేష్‌నాయుడు, యూత్ పార్టీ అధ్యక్షులు వావిలపల్లి రమణ, వ్యవసాయ మండలి అధ్యక్షులు రాజు, వైస్ ఎంపీపీ పందు రాజగోపాల్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ గుండ్రెటి కేశరి, ఆయా గ్రామాల నాయకులు, యువకులు, మహిళలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, బూత్‌స్థాయి కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్ట్



పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

పాతపట్నం మండల కేంద్రంలో ఆంధ్ర ఒడిశా చెక్‌పోస్టు బోర్డర్లు తనిఖీల్లో ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తు నలుగురు యువకులను సోమవారం పాతపట్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం మోహన బ్లాక్ పరిధిలో గల అడవ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పాతపట్నం నుంచి హైదారాబాద్ నగరానికి గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టగా నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి లక్షా 20వేల రూపాయలు విలువ గల 24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు నిమిత్తం నిందితులను నరసన్నపేట కోర్టుకు హాజరు పర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహమ్మద్ యాసీన్ తెలిపారు. ఎస్సై యాసీన్‌తో పాటు పాతపట్నం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పర్లాకిమిడి బిజెపి ఎమ్మెల్యే కోడూరు నారాయణరావుతో సిరిపురం భేటి

పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు ఒడిశాలోని పర్లాకిమిడి బిజెపి ఎమ్మెల్యే కోడూరు నారాయణరావుతో భేటి అయ్యారు. ఇటీవల బిజెపిలో చేరిన సిరిపురం కోడూరు నారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసి వివిధ రాజకీయ అంశాలపై చర్చించారు. పాతపట్నం నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి తాను రూపొందించుకున్న ప్రణాళికలు గురించి వివరించారు. పరస్పర సహకారం, సమన్వయం ఎలా చేసుకోవాలనే దానిపై ఇరువురు చర్చించుకున్నారు. పక్కపక్కనే ఉన్న పాతపట్నం, పర్లాకిమిడి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవడంపై చర్చించారు.

## మామిడికి సంపూర్ణ మద్దతు తెలిపిన సలాన మోహనరావు



పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం అసెంబ్లీ టిక్కెట్‌ను ఉమ్మడి అభ్యర్థి, స్నేహశీలి, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావుకు ఇచ్చిన విషయం అందరికీ తెల్సిందే. పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు, అఖిల భారత బీసీ సమైఖ్య నేషనల్ సెక్రటరీ, సలాన మోహనరావు మామిడి వెంకటరావుకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ తన అనుచరులు, అభిమానులు, జనసైనికులు, కార్యకర్తలు గ్రూప్ సభ్యులు మామిడి గోవిందరావు గెలుపు కోసం కృషి చేస్తారని తెలిపారు.

## పలువురు టీడీపీ సీనియర్ నాయకులను కలిసిన ఎంజీఆర్

పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం ఎల్ఎన్‌పేట మండల కేంద్రంలో ఉన్న తెదేపా సీనియర్ నాయకులు వైశ్యరాజు చంద్రశేఖరరాజు, కొల్ల ప్రసాద్, జనపాల వెంకటరావు, రేవల్ల బుజ్జి, సిహెచ్.నాయుడుతో పాటు కోవిలం గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి నడిపల్లి నారాయణ రావు, అలాగే బొమ్మన మోహనరావు, పొందర విసన్న, గణపతిరావు, కొలగాన శ్రీనివాసరావు, డొంకల బడవంజ గ్రామానికి చెందిన తులగాపు రామారావు, బేవర జగన్నాథంతో పాటు పలువురు తెదేపా సీనియర్ నాయకులను సమన్వయంతో మిత్రపక్షాల ఎన్‌డిఎ కూటమిని గెలిపించాలని పాతపట్నం నియోజకవర్గం టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి మిత్రపక్షాల అభ్యర్థి మామిడి గోవిందరావు కోరారు.

## వాలంటీర్లు టెర్రరిస్టులు కాదు... కఠోర సమయాల్లో ప్రజావారథులు

రాజాం, మార్చి 26 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నేత సుధీర్ రెడ్డి వాలంటీర్లుపై అవేక్షణ రహితంగా వ్యాఖ్యలు చేసిన సందర్భంగా సోమవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో రాజాం నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ తీవ్రంగా ఖండించారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజావరదులుగా సేవలు అందించారని తెలిపారు. ఈ విధంగా సేవా అందించిన వాలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకులు వాలంటీర్లపై విషమ చెప్పడం మానుకోవాలని అన్నారు.

## ఘనంగా ముగిసిన హనుమాన్ ఉత్సవాలు

సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న హనుమాన్ ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. చివరిరోజున సువార్చిలా సహిత ఆంజనేయస్వామి వారికి పలువురు భక్తులు సిందూర, తమలపాకార్చన, సహస్ర నామార్చన పూజలు, మహారుద్ర హోమం, బిల్వర్చన పూజ కార్యక్రమాలు సుసరాపు శ్రీకాంత్‌శర్మ (గున్ను బాబు) ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. చివరి రోజు పూజా కార్యక్రమంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వాహకులు మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు సందర్భంగా నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ, జెయింట్ వీల్ యాత్రికులకు బాగా ఆకట్టుకున్నాయి. రాత్రి స్థానిక యువకులు ఆధ్వర్యంలో సాంఘిక నాటకం ప్రదర్శించారు.

## ఓటుహక్కు వినియోగం ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ



సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల కేంద్రంలోని వీధుల్లో మంగళవారం తహశీల్దార్ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగం, ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం గోవిందపురం పంచాయతీ వల్లేవలస 198, 199 పోలింగ్ కేంద్రాల్లో తహశీల్దార్ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి టీం స్పెషలాఫీసర్ వి.వెంకటేశ్వర్లు, వెలుగు ఏపిఎం సూర్యనారాయణ, సీసీ పద్మ, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాం మున్సిపాలిటీలో బ్లీచింగ్ పౌడర్ కొరత!

### అంటు రోగాల బారిన పడుతున్న పట్టణవాసులు

రాజాం, మార్చి 26 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీలో చాలా రోజులుగా బ్లీచింగ్ పౌడర్ లేకపోవడంతో ఈగలు, దోమలతో నరకయాతన పడుతున్న పట్టణవాసులు. మున్సిపాలిటీలో ఇంత వరకు ఏ మురుగువాడలో గాని, కాలువల్లో గాని బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసే దాఖలాలు కనిపించట్లేదు. గత వారంలో జరిగిన పోలిపల్లి పైడి తల్లమ్మ అమ్మవారి జాతరలో కూడా బ్లీచింగ్ పౌడర్ లేకపోవడంతో తెల్ల సున్నంతో మాత్రమే పారిశుధ్య పనులు చేపట్టడం చాలా దారుణం. ఇటీవల కాలంలో అకాల వర్షాలు కురవడంతో మురికి కాలువల్లో చెత్తాచెదారం కూరుకుపోవడంతో ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయకపోవడంతో దోమలు, క్రిమి కీటకాలు, ఈగలు వలన విషజ్వరాలు ప్రబలడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, ఆసుపత్రి పాలవుతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు బ్లీచింగ్ పౌడర్ కొరత లేకుండా చేసి మురికివాడల్లో పిచికారి చేయవల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వాహనదారుడు వద్ద నగదు సీజ్



ఆముదాలవలస, మార్చి 26 ప్రభాతవార్త

పురపాలక సంఘం పరిధి తిమ్మాపురం కూడలి వద్ద శ్రీకాకుళం నుంచి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 1,37,450 రూపాయల నగదును ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా మంగళవారం ఉదయం స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం బొందిలిపురానికి చెందిన టేకుమూడి నాగేంద్రప్రసాద్, ఇలిసిపురానికి చెందిన గుత్తుల శ్రీను, ద్విచక్ర వాహనంపై శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్తున్నారు. వీరి యొక్క వాహనాన్ని ఆపి పరిశీలించగా నాగేంద్రప్రసాద్ వద్ద 82,820 రూపాయలు, శ్రీను వద్ద 54,630 రూపాయలు నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించకపోవడంతో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ నగదుతో పాటు వాహనాన్ని స్వాధీన పర్చుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. వారు ఇచ్చిన వివరాలతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎంపీపీ, జెడ్పీటీసీలకు ఘన సన్మానం

కోటబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త



మండలం పట్టుపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావుకు కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజుకు ఆ పంచాయతీ వార్డు సభ్యులు మంగళవారం పూల గుచ్చాలు అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. మేమంతా అన్ని వేళలా వైసీపీకి అండగా ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టుపురంసర్పంచ్ ప్రతినిధి మెట్ట సింహాచలం, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, ఎఎంసీ ఉపాధ్యక్షులు బొడ్డు వెంకటరమణ తదితరులు ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

## టీడీపీలో సీనియర్లును తొక్కడంలో ఎర్రన్న వారసుడు అచ్చెన్న

ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీలో సీనియర్స్‌ను తొక్కడంలో ఎర్రన్నాయుడు వారసుడుగా అచ్చెన్నాయుడు ముందు వరుసలో ఉంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. స్థానిక రోటరీ హాలులో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీసీ అయిన అచ్చెన్నాయుడుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే జిల్లాలో చాలా మందికి ఎమ్మెల్యే టిక్కెట్లు రాకుండా అడ్డుపడుతున్నారని గతంలో ఎర్రన్నాయుడు కూడా సీనియర్లును ఎదగనీయకుండా తొక్కేసారని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీసి మంత్రిని, ఎస్సీ ఎంపీని పక్కన కూర్చొబెట్టి టిక్కెట్లు ప్రకటించారని అన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి రామ్మోహన్‌నాయుడు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 29 కేంద్ర సంస్థలు వస్తే జిల్లాకు ఒక్క సంస్థ అయినా తీసుకురాని అసమర్థుడు ఎంపీ రామ్మోహన్‌నాయుడు అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మూలపేట పోర్టు, కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, ఇంటింటికి తాగునీటి పథకం, వంశధార రెండో దశ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యవర్గమంతా ఒకే తాటిపైకి వచ్చిందని ఇచ్ఛాపురంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, పార్టీ పరిశీలకులు చింతాడ రవికుమార్, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంఎల్‌సి నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు నర్తు నరే ంద్ర, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, నిమ్మన దాసు, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, కడియాల ప్రకాష్, తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, బలివాడ ప్రకాశరావు పట్నాయక్, ఎఎంసి చైర్మన్ బాబూరావు, కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ బల్లెడ పద్మావతి, మాజీ డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు పథకాలు అమలు



ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు సంక్షేమ పథకాలు అమలు చేస్తారని 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌కుమార్ అన్నారు. వార్డులో బాబు సూపర్‌సిక్స్ పథకంపై ప్రచారం నిర్వహించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఫ్రీ సిలెండర్లు, 50ఏళ్లు నిండిన బిసిలకు పింఛను వంటి ఆరు పథకాలను అమలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, పైల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నృత్య తరంగిణి

ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త



అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా అయ్యప్ప పంచాయతన దేవాలయంలో స్వేచ్ఛా నృత్య తరంగిణి కళాకారులు కూచిపూడి జానపద ప్రదర్శనలు ఇచ్చారు. మంగి దివ్య, కుమార్, శిరీష, వర్షిత, నయని, భార్గవి, కృతజ్ఞుత, తేజశ్రీ, ఉపాసన, భూమిక, కావ్య అనూశ్రీ,లాస్య, శ్రావ్య, సంజన, ఆశ, వర్షిణి నృత్య ప్రదర్శన ఇచ్చారు. దుర్గా గురుస్వామిని స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో గోవిందరావు, దాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, మార్చి 26 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో గల జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు చెప్పారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీలకు 150 రూపాయలు, ఇతరులకు 200 రూపాయలు ఫీజు చెల్లించాలని మే 22 లోగా ధరఖాస్తు చేసుకోవాలని అనంతరం ధృవపత్రాలను కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కాశీబుగ్గ, మార్చి 26 ప్రభాతవార్త

పలాస మండలం కోసంగిపురం జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఇసుక లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సోంపేట మండలం జీడిపుట్టుగ గ్రామానికి చెందిన చెల్లూరి చైతన్య లారీ వెనుక చక్రాల కింద యువకుడు నలిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. కాగా యువకుడు ఇటీవల సీఆర్‌పిఎఫ్ జవాన్‌గా ట్రైనింగ్ పూర్తి చేసుకుని గ్రామానికి చేరుకున్నాడు. ఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ముండ్ల పంచాయతీలో సూపర్‌సిక్స్‌కు అపూర్వ స్పందన

కంచిలి, మార్చి 26 ప్రభాతవార్త



కంచిలి మండలం ముండ్ల పంచాయతీలో మంగళవారం జరిగిన చంద్రన్న సూపర్ సిక్స్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడు లేనటువంటి తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ పెన్షన్ 4వేలు రూపాయలు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఇంటిలో ఎంత మంది మహిళలు ఉంటే వారికి ప్రతి నెల 1500, రైతు భరోసా 15వేలు వంటి పథకాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర మహామంతి, బంగారు కురయ్య, మాదిన రామారావు, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జలంత్రకోట 1 రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

కంచిలి, మార్చి 26 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలతో సోమవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారని ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొనకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ జలంత్రకోట రేషన్ డీలర్ వన్ పాల్గొనడం సరైందని కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఆయనపై చర్యలు తీసుకుని రేషన్ డీలర్‌షిప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, కొ ద్రాయి బుడ్డు, మద్దిల భాస్కరరావు, బుడ్డ హరిబాబు, టి.వి.రమణ, కుప్పిలి రవి, గరిబుడ్డి మన్మథరావు, జి.రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

27-3pg10.qxd:27-3pg10.qxd 1/1/02 6:14 AM Page 1



# గవాస్కర్ ట్రోఫీలో పెరిగిన మరో టెస్టు




## బిసిసిఐ, క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం

### ఈ యేడాది నవంబరు చివరిలో టెస్టు సిరీస్‌కు అవకాశం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** క్రికెట్ హిస్టరీలోనే రెండు దేశాల మధ్య జరిగే టెస్ట్ సిరీస్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటువంటి సిరీస్‌లలో విజయం సాధించడం అంటే ఆయా దేశాల క్రికెట్ జట్లు ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. అటువంటి సిరీస్‌కు చెందిన భారత్-ఆస్ట్రేలియా మధ్య ఈ ఏడాది చివర్లో జరిగే మార్క్యు బోర్డర్ గవస్కర్ ట్రోఫీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకూ భారత్-ఆస్ట్రేలియా మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగేవి. కాని తాజాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), క్రికెట్ ఆస్ట్రేలియా సంయుక్తంగా ఈ సిరీస్‌పై కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక నుండి ఈ సిరీస్ రింద 4 మ్యాచ్‌లు కాకుండా అదనంగా మరో మ్యాచ్‌తో కలిపి మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించాయి. దీంతో 1991-92 సీజన్ తర్వాత మొదటిసారిగా ఈ ఏడాది చివర్లో భారత్, ఆస్ట్రేలియా సిరీస్‌లో భాగంగా ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. 2024-25 సిరీస్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు చేసిన పోస్టులో 1991-92 తర్వాత మొదటిసారిగా, ఆస్ట్రేలియా, భారత్ టెస్టుల సిరీస్‌లో పోటీపడతాయని పేర్కొంది. బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ఎక్స్‌టెండెట్ సిరీస్ 2024-25 హోమ్ సమ్మర్ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని వెల్లడించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జెక్రటరీ జే షా, క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ మైక్ బైర్డ్‌లు సంయుక్తంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో 'మేము అత్యంత గౌరవంగా భావించే భారత్ క్రికెట్ జట్టు, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు మధ్య జరిగే టెస్ట్ క్రికెట్ గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడంలో అకింత భావంలో స్థిరంగా ఉందన్నారు. టెస్ట్ క్రికెట్ అభివృద్ధికి, మరింత ప్రాధాన్యం కల్పించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా, బిసిసిఐ కలిసి కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగానే బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పెంచాం. టెస్టు క్రికెట్ లెగసీని విస్తరించడానికి, దాని వారసత్వాన్ని నిలబెట్టడానికి కృషి చేస్తున్నాం, మా రెండు గొప్ప క్రికెట్ దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ ఉత్సాహం కారణంగా బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పొడిగించినందుకు సంతోషంగా ఉన్నాం' అని స్పష్టం చేశాయి. కాగా 2018-19, 2020-21లో ఆడిన చివరి నాలుగు సిరీస్‌లలో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఇందులోరెండు సార్లు ఆస్ట్రేలియా గడ్డపైనే కంగారూలను ఓడించడం విశేషం. అయితే గత ఏడాది లండన్‌లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆసిస్ భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రారంభ టెస్టుకు పెర్త్ ఆతిథ్యం ఇవ్వనుంది. క్రికెట్ ఆస్ట్రేలియా పూర్తి షెడ్యూల్ ఇంకా ప్రకటించ లేదు. కానీ ఈ సంవత్సరం నవంబరు నెల చివరిలో సిరీస్ ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## తొలి టీమిండియా ప్లేయర్‌గా కోహ్లీ

### అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న రికార్డ్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17లో దూకుడుగా ఆడిన కోహ్లీ మరో రెండు రికార్డులను సాధించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచుతోనే అత్యధిక క్యాచ్‌లు అందుకున్న టీమ్ ఇండియా ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ దంచేశాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. బెయిర్ స్టో బాదిన క్యాచ్‌ను అందుకోవడంతో ఈ మార్క్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న టీమిండియా ప్లేయర్‌గా అవతరించాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్ మరో క్యాచ్‌ను కూడా పట్టుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డ్ టీమ్ ఇండియా మాజీ ప్లేయర్ సురేశ్ రైనా పేరిట ఉండేది. టీ 20 క్రికెట్‌లో అతడు 172 క్యాచ్‌లు పట్టుకున్నాడు. అయితే ఇప్పుడు తాజా మ్యాచ్‌తో సురేశ్ రైనా ఆట్ టైమ్ రికార్డును విరాట్ బ్రేక్ చేసినట్లయింది. ఇక రైనా తర్వాత హిట్ మ్యాన్ రోహిత్ శర్మ 167 క్యాచ్‌లు పట్టుకున్న మూడో వ్యక్తిగా ఉన్నాడు. కాగా టీ 20లో అత్యధికంగా 100 సార్లు 50 ప్లస్ రన్స్ చేసిన తొలి టీమ్ ఇండియా క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన జాబితాలో కోహ్లీ మూడో స్థానంలో నిలిచాడు. తొలి స్థానంలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (110) ఉండగా, ఆ తర్వాతి స్థానంలో డేవిడ్ వార్నర్ (109) కొనసాగుతున్నాడు.

# ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లు ఇవే




## పాయింట్ల పట్టికలో తొలి ఐదు జట్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17కు సంబంధించి ఆరు మ్యాచ్‌లు ముగిశాయి. అన్ని జట్లూ ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఒక రకంగా చెప్పాలంటే మంగళవారం నుండి రెండో రౌండ్ ఆరంభమవుతున్నట్లే. ఈ పరిస్థితుల మధ్య ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌పై అంచనాలను వేస్తున్నారు. ఒక్కో జట్టు ఒక్కో మ్యాచ్ అడిన నేపథ్యంలో అవి ఆడిన తీరు, గెలిచిన విధానం, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాల్లోనూ ఆయా జట్ల ప్లేయర్లు చూపిన ప్రతిభ ఆధారంగా ప్లే ఆఫ్స్ చేరే జట్ల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయని అంచనాలు కడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ పూర్తయిన మ్యాచ్‌ల్లో లీగ్స్ దశ ముగిసే సరికి పాయింట్ల పట్టికల్లో జట్లు పరిస్థితి ఎలా ఉందనేది వెల్లడవుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌పై రాజస్థాన్ రాయల్స్, మ ఉంబై ఇండియన్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించాయి. వీటిని ఆధారంగా చేసుకుని పాంట్ల పట్టిక ఎలా ఉందనే విషయానికి వస్తే రాజస్థాన్, చెన్నై, పంజాబ్, గుజరాత్, కోల్‌కతా జట్లు ఒక్కో మ్యాచ్ గెలిచినప్పటికీ మెరుగైన రన్ రేటు కారణంగా రాజస్థాన్ రాయల్స్ జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుతానికి +1 నెట్ రన్ రేటు ఒక్క రాజస్థాన్‌కు మాత్రమే ఉంది. +0.77 రన్ రేటు ఉన్న చెన్నై రెండో స్థానంలో, +0.45 రన్ రేటు ఉన్న పంజాబ్ మూడో స్థానంలో, +0.30 రన్ రేటు ఉన్న గుజరాత్ నాలుగో స్థానంలో, +0.20 రన్‌రేటు ఉన్న కోల్‌కత్తా ఐదో స్థానంలో ఉన్నాయి. ఈ ఐదు జట్ల ఖాతాలో రెండేసి పాయింట్ల చొప్పున ఉన్నాయి. ఇక ఆ తర్వాత ఆరో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఏడో స్థానంలో ముంబై ఇండియన్స్, 8వ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్, 9వ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, చివరిదైన 10వ స్థానంలో లక్నో సూపర్ జెయింట్స్ ఉన్నాయి. ఈ ఐదు జట్లు తమ తొలి మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాయి. కాగా రానున్న మ్యాచ్‌ల ఫలితాలను బట్టి పాయింట్ల పట్టికలో మార్పులు జరగనున్నాయి.



## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో దీప్తికి పసిడి పతకం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** భారత ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు అథ్లెట్ జి వాంజీ దీప్తి పసిడి పతకంతో మెరిసింది. బెంగుళూరు వేదికగా జరుగుతున్న 6వ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణలోని ఖమ్మంకు చెందిన యువ అథ్లెటిక్ దీప్తి 400 మీటర్ల పరుగును 1 నిముషం 2 సెకన్లలో పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచింది. దీప్తికి ఇది వ్యక్తగత అత్యుత్తమ ప్రదర్శన. ఇదే రేసులో పోటీపడ్డ ఒడిశాకు చెందిన జయంతి బెహెర్ రజతం, హరియాణా అథ్లెటిక్ భువీ అగర్వాల్ కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా పురుషుల డిస్కస్‌త్రో ఎఫ్ 37 విభాగంలో రవికిరణ్ కాంస్య పతకం దక్కించుకున్నాడు.

# వాణిజ్యం

## 'వృద్ధి'లో పొరబాట్లు చేస్తున్న భారత్: రఘురామ్ రాజన్

**ముంబై, మార్చి 26:** భారత్ తన ఆర్థిక వ్యవస్థకు సంబంధించి అతిగా ప్రచారం చేస్తూ, దాని హైప్‌ను నమ్మి చాలా పొరపాటు చేస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బలమైన ఆర్థిక వ్యవస్థగా మారడానికి ముందు భారత్ గణనీయమైన నిర్మాణసమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఎదుర్కోవాల్సిన అతిపెద్ద సవాలు, శ్రామికశక్తి, నైపుణ్యాలను మెరుగుపరచడం అని రాజన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. 1.4 బిలియన్ జనాభాలో సగానికి పైగా 30 యేళ్లలోపు ఉన్న దేశంలో యువత ఉపాధి కోసం ఎక్కువగా కష్టపడుతున్నారు. భారత్ చేసే పెద్ద తప్పు ఏమిటంటే హైప్‌ను నమ్మడం. చాలా సంవత్సరలు కష్టపడితేనే భారత్ బలమైన అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా మారుతుందని ఆయన అన్నారు. అలాగే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని కొట్టిపారేశారు. దేశంలో యువ జనాభా పెరుగుతుంది. ముందుగా వారు ఉపాధి పొందడానికి కావాల్సిన సదుపాయాలు అందించాలి. ఆ తర్వాత శ్రామికశక్తికి ఉద్యోగాలు కల్పించాలని ఆయన అన్నారు. కరోనా కారణంగా భారతీయ పాఠశాల పిల్లలచదువు సామర్థ్యం 2012 కంటే ముందు స్థాయికి పడిపోయింది. మూడో తరగతి విద్యార్థులలో 20.5 శాతం మంది మాత్రమే రెండో తరగతి పాఠాన్ని చదవగలరని ఆయన అన్నారు. భారత దేశంలో అక్షరాస్యత రేట్లు వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాల కంటే తక్కువగా ఉన్నాయి. దీనిని పెంచడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే భారత్ స్థిరమైన ప్రాతిపదికన 8శాతం వృద్ధిని సాధించడానికి చాలా ఎక్కువ కష్టపడాల్సి ఉందని రాజన్ అన్నారు. బడ్జెట్‌లో ఉన్నత విద్య కోసం కంటే చిప్‌ల తయారీకి రాయితీలపై ఎక్కువ ఖర్చు చేయాలని మోడీ ప్రభుత్వం చేసిన విధానాలు తప్పు అని రాజన్ అన్నారు. భారత్‌ను సెమీ-కండక్టర్‌ను గమ్యస్థానంగా మార్చడానికి వ్యాపారాలకు 760 బిలియన్ రూపాయలు రాయితీలు ఇవ్వగా, అదే ఉన్నత విద్య కోసం మాత్రం 476 బిలియన్ రూపాయలను కేటాయించారు. విద్యా వ్యవస్థను చక్కదిద్దే పని చేయకుండా చిప్‌ల తయారీ వంటి ఉన్నతమైన ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఉన్నత విద్య ద్వారా ఆ పరిశ్రమలకు అవసరమైన మంచి ఇంజినీర్లను తయారు చేయవచ్చని ఆయన అన్నారు. విద్యను మెరుగుపరచడంతో పాటు, అసమానతను తగ్గించడం, శ్రమతో కూడిన ఉత్పత్తిని పెంచడం వంటి అనేక విధాన ప్రాధాన్యతల ద్వారా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా రాజన్ అన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, మార్చి 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 361పాయింట్లు నష్టపోయి 72,470 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 92 పాయింట్లు కోల్పోయి 22,004 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5శాతం తగ్గగా, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్ 0.5-1శాతం పెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం పెరిగి స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ బోర్డు నిర్మాణాత్మక మంత్లీ మేనేజ్‌మెంట్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌నుసంస్థాగతీకరించింది. 3ఎం ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం ఎండి అండ్ సిఇఒ ప్రతిపాదించిన 20శాతం ఎబిటా మార్జిన్‌తో సహా కీలక పనితీరు కొలమానాలను సాధించడానికి నిర్వహణ బృందానికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిసింది. యూకే డాలరుతో రికవరీ, ముడి చమురు ధరల పెరుగుదల అంచనాలతో రూపాయి ప్రతికూల వాతావరణం నెలకొంది.

## అదానీ చేతికి గోపాల్‌పూర్ పోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 26:** గోపాల్‌పూర్ పోర్టును అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్‌కు విక్రయించినట్లు షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మంగళవారం ప్రకటించింది. తమ ఆస్తుల నగదీకరణ ప్రణాళికలో భాగంగా రూ.3,350 కోట్ల విలువ వద్ద దీన్ని అమ్మినట్లు చెప్పింది. ఒడిశాలో నిర్మాణ దశలో ఉన్న ఈ నౌకాశ్రయాన్ని ఎస్‌పి గ్రూప్ 2017లో కొనుగోలు చేసింది. గోపాల్‌పూర్ పోర్టు వార్షిక సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులు. గ్రీన్‌ఫీల్డ్ ఎల్‌ఎన్‌జి రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ ఏర్పాటుకు ఇటీవలే పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జితో ఈ రేవు ఒప్పందం కుదుర్చుకుంది. దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో నగదు ప్రవాహాన్ని సమకూరుస్తుందనే అంచనాలున్నాయి. గత కొన్ని నెలల్లో నౌకాశ్రయాల నుంచి ఎస్‌పి గ్రూప్ పెట్టు బడులను ఉపసంహరించుకోవడం ఇది రెండోసారి. గతంలో మహారాష్ట్రలోని ధరమ్‌తర పోర్టును రూ.710 కోట్లకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కు విక్రయించింది. దీన్ని 2015లో కొనుగోలు చేసి వార్షిక సామర్థ్యాన్ని ఒక మిలియన్ టన్నుల నుంచి 5 మిలియన్ టన్నులకు పెంచింది. రుణాలను తగ్గించుకొని కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడంలో ఈ పెట్టుబడుల ఉపసంహరణలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నామని ఎస్‌పి గ్రూప్ అధికార ప్రతినిధి తెలిపారు. తద్వారా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా తమ కీలక వ్యాపారాలపై దృష్టిసారించే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ గ్రూప్‌పై దాదాపు 20వేల కోట్ల రూపాయల రుణభారం ఉందని అంచనా.



## గెయిల్ తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ షురూ!

**ముంబై, మార్చి 26:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని సహజ వాయువు కంపెనీ గెయిల్ ఇండియా లిమిటెడ్ తన మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. సంబంధిత వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, ఇది ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విజయపూర్ కాంప్లెక్స్‌లోని గ్రీన్-హైడ్రోజన్ ఉత్పత్తి యూనిట్ కోసం 10 మెగావాట్ల ప్రోటాన్ ఎక్చేంజ్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్‌ను కెనడా నుంచి దిగుమతి చేసుకున్నట్లు వారు తెలిపారు. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్న తరుణంలో వాటిని కూడా పూర్తి చేసిన తర్వాత వచ్చే నెలలో ఉత్పత్తి ప్రారంభిస్తామని వారు అన్నారు. ఈ ప్లాంట్ నుంచి రోజుకు సుమారు 4.3 మిట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇది విలువలో 99.999 శాతం స్వచ్ఛత, పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తుంది. భారత్ 2030 నాటికి వార్షిక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 మిలియన్ టన్నులకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.




## వేసవిలో దేశీయంగా వారానికి 24,257 విమాన సర్వీసులు

**ముంబై, మార్చి 26:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విమానయాన సంస్థలు భారీ స్థాయిలో సర్వీసులు అందించడానికి సిద్ధమయ్యాయి. మార్చి 31 నుంచి అక్టోబరు 26 వరకు 2024 యేడాదికిగాను సమ్మర్ షెడ్యూల్‌ను ప్రకటించాయి. దేశీయంగా ఈ నెల 31 నుంచి వారానికి 24,275 చొప్పున విమాన సర్వీసులు నడపనున్నట్లు ప్రకటించాయి. గతంతో పోలిస్తే ఇది 6శాతం అధికమని ఏవియేషన్ రెగ్యులేటర్ డిజిసిఎ వెల్లడించింది. ఇండిగో, ఎయిరిండియా, విస్తారాలు అత్యధికంగా విమానసర్వీసులు నడవనుండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసుల సంఖ్యను తగ్గించుకుంటుంది. ఈ సమ్మర్ సీజన్‌లో దేశీయ విమానయాన సంస్థలు అమెరికాతోపాటు బ్రిటన్, ఉబ్బెకిస్తాన్, మాల్దీవ్స్, జార్జియా వంటి ఇతర దేశాలకు విమాన సర్వీసులు నడపనున్నట్లు తెలిపాయి. దేశంలోని 27 విమానాశ్రయాల నుంచి అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు అందుబాటులో ఉంటాయి. వారానికి 1,922 అంతర్జాతీయ సర్వీసులు ప్రయాణికులకు సేవలందిస్తాయి. అందులో భాగంగా ఈ నెల 28 నుంచే ఆకాశ ఎయిర్ అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు ప్రారంభించనుంది. ఇండిగో ఈ సీజన్‌లో 13,050 విమాన సర్వీసులను నడపబోతున్నట్లు తెలిపింది. ఎయిరిండియా 2,278, విస్తారా 2,324, ఆకాశ ఎయిర్ 903 సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. అంతర్జాతీయ రూట్‌లో ఎయిరిండియా 455 విమానాలు నడపనుండగా, ఇండిగో 731, విస్తారా 184కి పెంచుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసులను 1,657కి కుదించింది. ఈ సీజన్ నుంచి కొత్తగా అజామ్‌గఢ్, అలిగఢ్, చిత్రకూట్, గోండియా, జలగాన్, మోరదాబాద్, పిథోర్‌గర్ విమానాశ్రయాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిసింది.



## భారతీ హెగ్జాకామ్ రూ.4,275 కోట్ల సమీకరణ

**న్యూఢిల్లీ, మార్చి 26:** భారతీఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ 'భారతీ హెగ్జాకామ్' ఐపిఒ ధరల శ్రేణిని రూ.542-570గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.4,275 కోట్లు సమీకరించనుంది. ఈ పబ్లిక్ ఆఫర్ ఏప్రిల్ 3న ప్రారంభమై 5న ముగియనున్న విషయం విదితమే. యాంకర్ ఇన్వెస్టర్లు ఏప్రిల్ 2న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీ హెగ్జాకామ్ ఐపిఒనే మొదటిది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద జరగనుంది. దీంతో ఐపిఒ ద్వారా సమీకరించే నిధులేమీ కంపెనీకి చెందబోవు. ఒఎఫ్‌ఎస్‌లో భాగంగా 7.5 కోట్ల షేర్లను వాటాదారు 'టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా' (టిసిఐఎల్) విక్రయించనుంది. ఈ సంస్థలో 70 శాతం వాటా భారతీ ఎయిర్‌టెల్‌కు, 30శాతం టిసిఐఎల్‌కు ఉన్నాయి. ఐపిఒలో 75శాతం షేర్లను అర్హతగలసంస్థాగత కొనుగోలుదారులకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820తో 26 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోకంపెనీ ఆదాయం రూ.6,719.20 కోట్లుగా, పన్నేతర లాభం రూ.549 కోట్లుగా నమోదైంది. రాజస్థాన్, ఈశాన్యరాష్ట్రాల టెలికం సర్కిళ్లలో భారతీ హెగ్జాకామ్ మొబైల్, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్, బ్రాడ్ బ్యాండ్ సేవలు అందిస్తోంది. ఐపిఒ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్‌కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ వ్యవహరిస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.